
ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
ఖమ్మం
16
మంగళవారం 2 జనవరి 2018
సోమవారం గరిష్ఠ ఉష్ణోగ్రత 32 । కనిష్ఠం 17



విద్యుత్ విజయం



- వ్యవసాయానికి కొత్త వెలుగు
- నిరంతర సరఫరాతో రైతులు ఖుషీ
- రబీ సాగు పెరిగే అవకాశం

అన్నదాతల విద్యుత్ కష్టాలు ఇక తీరినట్టే. విద్యుత్ లేక పంటలు ఎండే పరిస్థితి ఉండదు. ఎండిన పంటలను తగలబెట్టుకునే దుస్థితి ఇక ఉండదు. కరెంటు వచ్చిందని అర్ధరాత్రి పొలానికి పరుగులు తీయాల్సిన అవసరం లేదు. అర్ధరాత్రి పొలంలోనే విద్యుత్ షాకులు, పాముకాట్లతో రైతులు మరణించే పరిస్థితులు ఇక ఉండవు. మొత్తంగా విద్యుత్ కోసం అన్నదాతలకు ఎదురు చూపులు ఇక ఉండవు. నిరంతర విద్యుత్ సరఫరాతో వ్యవసాయ రంగంలో కొత్త వెలుగు ప్రారంభమైంది. ఇందుకోసం ఉమ్మడి జిల్లాలో రూ.24 కోట్లతో ఎనిమిది సబ్‌స్టేషన్లను నిర్మించారు. ఖమ్మం జిల్లాలో 89,018, భద్రాద్రి కొత్తగూడెంలో 34,522 విద్యుత్ కనెక్షన్లున్నాయి.

ఖమ్మం కమాన్‌బజార్/ కొత్తగూడెం

సెంటర్‌స్ప్రెడ్‌లో

అభివృద్ధిలో
వివక్షకు తావులేదు

- ప్రజలు మెచ్చే రీతిలోనే పాలన
- సంక్షేమ రాష్ట్రంగా తెలంగాణ ముందుకు
- ప్రతీఒక్కరూ తలెత్తుకునేలా ప్రగతి
- ఆర్‌అండ్‌బీ మంత్రి తుమ్మల
- ఖమ్మంలో టీఆర్‌ఎస్ భవన్ ప్రారంభం
- రాష్ట్రంలో హైదరాబాదు తర్వాత ఇక్కడే సొంత భవనం



టీఆర్‌ఎస్ కార్యాలయ భవనాన్ని ప్రారంభిస్తున్న మంత్రి తుమ్మల

ప్రజా సంక్షేమమే లక్ష్యంగా రాష్ట్రంలో అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేస్తున్నామని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. పథకాల అమలులో తన, పర అనే వివక్షకు తావులేదని, ఏ పార్టీ వారైనా లబ్ధి కల్పించే విషయంలో అంతా ఒక్కటేనన్నారు. ఖమ్మంనగరంలో నిర్మించిన జిల్లా 'టీఆర్‌ఎస్ భవన్'ను నూతన సంవత్సరం సందర్భంగా సోమవారం మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ అభివృద్ధికోసం కొత్తపాత నాయకులంతా కలిసికట్టుగా పనిచేయాలన్నారు. ఉద్యమ సమయంలో పనిచేసిన వారికి తగిన గుర్తింపు ఇస్తామని ప్రకటించారు. - ఆంధ్రజ్యోతిప్రతినిధి, ఖమ్మం

7

ఎవరిది ఆ పని..?

- వైరా ఏఎంసీ వేబ్రిడ్జి తూకాల్లో అక్రమాలు
- పక్కదారి పట్టిన రేషన్ బియ్యం
- గతనెల 28న తనిఖీల్లో మోసం బహిర్గతం
- కాంటాను సీజ్ చేసిన తూనికల అధికారి
- దోషి ఎవరనేదానిపై సర్వత్రా చర్చ..

14

₹15 కోట్లు





- ఇదీ జిల్లాలో న్యూఇయర్ వేడుకల ఖర్చు
- కేకుల కోసం రూ.కోటిన్నర
- రికార్డు స్థాయిలో మద్యం అమ్మకాలు
- 44 డ్రంకెన్ డ్రైవ్ కేసుల నమోదు
- ఫలించిన పోలీసులు వ్యూహం

హుషారెత్తించిన మ్యూజిక్, మత్తులో ముంచెత్తిన లిక్కర్, ఆప్యాయతను పంచిన కేకులు, అనుబంధాలను పంచిన గ్రీటింగ్స్, ఆకాశమే హద్దుగా ఎగిరిన బాణసంచా.. ఇలా న్యూఇయర్ జోష్ అదిరింది. పల్లె, పట్టణం అన్న తేడా లేకుండా జిల్లా ప్రజలందరూ ఎవరిస్థాయిలో వారు వేడుకలు నిర్వహించుకున్నారు. ఈ వేడుకల కోసం జిల్లావాసులు పెట్టిన మొత్తం ఖర్చు రూ.15కోట్లు పైమాటే..

- ఆంధ్రజ్యోతి, ఖమ్మం

14





(Dwaraka) https://t.me/telugudailynews

(Dwaraka) https://t.me/telugudailynews

55 ఏళ్ల తర్వాత ప్రీమియం పెంచరు..

బోనకల్, జనవరి 1: జీవో 36, తేదీ. 5-3-2016ప్రకారం రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల కు 55సంవత్సరాల తరువాత ఏపీజీఎల్ఐ ప్రీమియం పెంచడం కుదరదు. బాండ్ కూడా ఇవ్వడానికి నిబంధనలు అంగీకరించవు. అర్ధజీతపు సెలవు కాలానికి హెచ్ఆర్ఎ ఆరునెలల వరకు పూర్తిగా చెల్లించాలి. విద్యాశాఖ ఉత్తర్వులు మెమో 7679, తేదీ. 14-9-2010 ప్రకారం తల్లి పేరు కూడా అడ్మిషన్ రిజిస్టర్‌లో తప్పక రాయాలి. 24సంవత్సరాల స్కేల్ పొందిన తరువాత ఉద్యోగోన్నత తీసుకున్న పక్షంలో ఎఫ్ఆర్-22బీ ప్రకారం వేతనాన్ని అధికారులు నిర్ణయిస్తారు. ఒక ఉద్యోగి తాను పొందుతున్న వేతన స్కేలు గరిష్ఠానికి చేరిన తరువాత ఇంకా సర్వీసులో ఉంచి ఇంక్రిమెంట్లు మంజూరు చేయవలసి ఉన్నపుడు స్టాగ్నేషన్ ఇంక్రిమెంట్లు మంజూరు



చేస్తారు. 2015 పే రివిజన్ కమిటీ(పీఆర్సీ) లో ఐదు స్టాగ్నేషన్ ఇంక్రిమెంట్లకు అవకాశం కల్పించారు.

గుంటుమల్లన్న వెండి వాకిలి ప్రారంభం

ఖమ్మం సాంస్కృతికం, జనవరి 1: ఖమ్మం నగరంలోని ట్రంక్‌రోడ్డులో గల శ్రీ భ్రమరాంబ సమేత గుంటు మల్లేశ్వర స్వామి ఆలయంలో భక్తుల సహకారంతో రూ.12 లక్షలతో ఏర్పాటుచేసిన వెండి వాకిలిని సోమవారం ఖమ్మం ఎమ్మెల్యే పువ్వాడ అజయ్‌కుమార్ ఆవిష్కరించారు. అనంతరం సుమారు రూ. ఎనిమిది లక్షలతో నిర్మించిన అన్నదానం(భోజనశాల)ను ఎమ్మెల్యే ప్రారంభించి బీదలకు అన్నదానం ప్రారంభించారు. ప్రతీ సోమవారం బీదలు 100 మందికి అన్నదానం ఇక నుంచి జరుగుతుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు దాములూరి వీరభద్ర శర్మ, కృష్ణ శర్మ ఆశీర్వచనం పలికారు. ఆలయ చైర్మన్ ఆకుల సతీష్, ధర్మకర్తలు రామారావు, సదాశివరావు, సభ్యులు ఈవో జగన్మోహన్‌రావు, సిబ్బంది తోటకూర వెంకటేశ్వర్లు, వివిధ ఆలయాల చైర్మన్‌లు, భక్తులు, దాతలు పాల్గొన్నారు.



వెండి వాకిలిని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే అజయ్

గుండెలనిండా దేశభక్తి

కలగడ్డ ప్రసాదరావు, డీజీఎం యూజీ మైన్స్(కార్పొరేట్)

● కొత్తగూడెం



'నాన్న ఆర్మీలో పనిచేయడంతో మా కుటుంబంలో జాతీయ భావాలెక్కువగా ఉండేవి. ప్రతీ జాతీయ పండుగను జెండా ఎగురవేసి ఘనంగా జరిపేవాళ్లం. జెండా ఎగురుతుంటే ఎంతో గర్వంగా అనిపిస్తుంది. నాన్న నేర్పిన క్రమశిక్షణతో పద్ధతిగా పెరిగా..' అని వివరించారు కొత్తగూడెం సింగరేణి కార్పొరేట్ డీజీఎం యూజీమైన్స్ కలగడ్డ ప్రసాదరావు. 'ఆంధ్రజ్యోతి' పలుకరింపుతో ఎంతో ఆత్మీయంగా మాట్లాడారు. ఆ ముచ్చట ఆయన మాటల్లోనే..

సాగర్ మాకు దగ్గరే..

మా సొంతూరు నల్లగొండ జిల్లాలోని నాగార్జునసాగర్ హిల్‌కాలనీ. అక్కడే ఇంటర్ వరకు చదివా. 1983-87 విద్యా సంవత్సరంలో హైదరాబాద్ జేఎన్‌టీయూలో బీటెక్ ఈసీఈ బ్రాంచ్‌లో చేరాను. స్నేహితులతో కలిసి హాలిడేస్‌లో సాగర్ డ్యాంపై తిరిగిన రోజులు ఇంకా గుర్తున్నాయి.

చదువైన వెంటనే ఉద్యోగం...

ఇంజనీరింగ్ పూర్తి చేసిన రెండు సంవత్సరాల వ్యవధిలోనే నాకు ఉద్యోగం వచ్చింది. 1989 జూన్ నెలలో సింగరేణి సంస్థలో అసిస్టెంట్ ఇంజనీర్‌గా ఉద్యోగంలో చేరా. మొదట మణుగూరు ఓపెన్‌కాస్టు-1లో విధులు నిర్వహించా. కొంతకాలం తర్వాత కొత్తగూడెం మైన్స్ ఏరియాలోని పద్మావతి ఖని పీవీ-5, వీకే 7షాప్ట్ గనుల్లో ఇంజనీరుగా పని చేశాను. అనంతరం ఎగ్జిక్యూటివ్ ఇంజనీరుగా డిప్యూటి సూపరింటెండెంట్ ఇంజనీరుగా ప్రమోషన్లు పొందుతూ సింగరేణి హెడ్డాఫీస్‌లో (ఈఅండ్ఎం విభాగంలో) పని చేశా. సూపరింటెండెంట్ ఇంజనీరుగా ప్రమోషన్ పొందాక మందమర్రి, శ్రీరాంపూర్, బెల్లంపల్లి ఏరియాల్లో పని చేశా.

కుటుంబ నేపథ్యం

నాన్నగారు కే. ఎనిమయ్య ఆర్మీజవానుగా పనిచేశారు. అమ్మ పుల్లమ్మ గృహిణి. నాసతీమణి నయోమీ. మాకు ఇద్దరు ఆడ పిల్లలు. పెద్దమ్మాయి శ్రేయ, బీటెక్ ఫైనల్ ఇయర్, చిన్న అమ్మాయి బీటెక్ ఫస్ట్ ఇయర్.

కార్మికులకు సందేశం..

సింగరేణిలో ఉద్యోగం దొరకడం అదృష్టంగా భావించాలి. సంస్థను కాపాడుకోవడానికి శ్రమించాలి. విద్యుత్‌ను ఆదా చేయడం ద్వారా సింగరేణి అభివృద్ధికి చేయూతనివ్వాలి.

విద్యుత్ పొదుపు ఎంతో ప్రధానం

అవసరం లేనప్పుడు ఫ్యాన్లు, లైట్లు బంద్ చేయడం చాలా ముఖ్యం. ఈ పద్ధతి పాటిస్తే సింగరేణి కార్మికులు, ఇతరులు ఎంతో ప్రయోజనం పొందుతారు.

నిరుద్యోగులకు బాసట

- పోటీ పరీక్షల్లో విజయం సాధించేలా శిక్షణ
- నైపుణ్యాన్ని పెంపొందిస్తున్న బీసీ స్టడీ సర్కిల్
- మధ్యాహ్న భోజనం, బయోమెట్రిక్ హాజరు

ఖమ్మం ఎడ్యుకేషన్, జనవరి 1: నిరుద్యోగులకు ఉచిత శిక్షణ ఇస్తూ వారికి బాసటగా నిలుస్తోంది బీసీ స్టడీ సర్కిల్. ప్రైవేటుశిక్షణ సంస్థల్లో డబ్బులు పెట్టి శిక్షణ తీసుకోలేని ఆర్థికంగా వెనుకబడిన వారికి ఆయా అంశాల్లో శిక్షణ ఇస్తూ వారిలో నైపుణ్యాన్ని పెంపొందిస్తోంది. సాయంత్రం టీ, స్నాక్స్, మధ్యాహ్నం భోజనం అందిస్తూ నిష్ణాతులైన అధ్యాపకులతో శిక్షణ ఇస్తుంది. రాష్ట్రప్రభుత్వం తెలంగాణ టీచర్స్ రిక్రూట్‌మెంట్‌కు నోటిఫికేసన్ జారీ చేసింది. ఇందుకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు ప్రస్తుతం శిక్షణ పొందుతున్నారు.

బీసీ స్టడీ సర్కిల్ గురించి కాసింత

బీసీ స్టడీ సర్కిల్ 2016లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ వెనుకబడిన తరగతుల సంక్షేమశాఖ ఆధ్వర్యంలో 'ఏపీ స్టడీ సర్కిల్ ఫర్ బీసీస్' పేరిట రాష్ట్రవ్యాప్తంగా 10 అధ్యయన కేంద్రాలు ఏర్పాటుచేశారు. అందులో ఒకటి ఖమ్మం నగరంలో ఉంది. అప్పటి నుంచి రాష్ట్ర, జాతీయ స్థాయిలో నిర్వహించే వివిధ పోటీ ప్రవేశ, ఉద్యోగ పరీక్షలకు ఇక్కడ ఉచిత శిక్షణ ఇస్తున్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక తెలంగాణ రాష్ట్రప్రభుత్వం ఈ స్టడీసర్కిల్ పేరును తెలంగాణ రాష్ట్ర వెనుకబడిన తరగతుల ఉద్యోగ, నైపుణ్య అభివృద్ధి శిక్షణ కేంద్రం తెలంగాణ బీసీ స్టడీ సర్కిల్‌గా పేరు మార్చింది. ప్రస్తుతం ఖమ్మంలోని బైపాస్‌రోడ్డు, ఎన్‌టీఆర్ మార్గ్‌లో ఉంది.

బయోమెట్రిక్ హాజరు

అపోహలకు, అనుమానాలకు తావు లేకుండా బీసీ స్టడీసర్కిల్‌లో రాష్ట్రప్రభుత్వం బయోమెట్రిక్ విధానాన్ని ప్రవేశపెట్టింది. అభ్యర్థి ఉదయం 9.30 గంటలలోపు సాయంత్రం ఐదు గంటలకు బయోమెట్రిక్‌కు వేలిముద్రలు హాజరుకు ఇవ్వాల్సి ఉంటుంది. అభ్యర్థుల హాజరు నేరుగా ఉన్నతాధికారులకే వెళ్లడంతో ఎలాంటి అపోహలకు తావు లేకుండా ఉంటుంది. కానిస్టేబుల్, ఫారెస్ట్, బ్యాంకు, వీఆర్వో, వీఆర్ఏ, గ్రూపు-డీలో శిక్షణ ఇచ్చింది. తాజాగా తెలంగాణ రాష్ట్ర టీచర్స్ రిక్రూట్‌మెంట్‌కు, ఎస్జీటీ ఉచిత శిక్షణను రెండు నెలలపాటు అందిస్తున్నారు. శిక్షణ పొందుతున్న నిరుద్యోగ అభ్యర్థుల్ని 'ఆంధ్రజ్యోతి' పలకరించింది..

నాణ్యమైన శిక్షణ ఇవ్వడమే లక్ష్యం

- జి. శ్రీలత, డైరెక్టర్, బీసీ స్టడీసర్కిల్ ఖమ్మం



పోటీ పరీక్షలకు అందించే ఉచిత శిక్షణ నిరంతరం కొనసాగుతుంది. నిరుద్యోగ బీసీ యువతకు మెరుగైన శిక్షణ ఇవ్వడం కోసం స్టడీ సర్కిల్ కృషిచేస్తుంది. ప్రస్తుతం తెలంగాణ టీచర్స్ రిక్రూట్‌మెంట్‌కు శిక్షణ సాగుతుంది. డిసెంబరు 1న ప్రారంభించారు. నిపుణులైన అధ్యాపకులతో ఫిబ్రవరి 24 వరకు ఈ శిక్షణ ఉంటుంది.



తరగతి గదిలో అభ్యర్థులు

శిక్షణ చాలా బాగుంది



బీసీ స్టడీసర్కిల్‌లో ఉచిత శిక్షణ బాగుంది. 2012లో డీఎస్సీ రాశాను. ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేయడంతో ఎంపికై శిక్షణకు వచ్చాను. వేల రూపాయలు ఖర్చు లేకుండా ఉచిత శిక్షణ ఇవ్వడం వరంగా భావిస్తున్నాను.

- కృష్ణవేణి, చెన్నూరు

వారాంతపు పరీక్షలు పెడుతున్నారు



కేవలం శిక్షణ ఇచ్చి వదిలేయడం లేదు. వారం వారం జబ్లింగ్ విధానంలో పరీక్షలు పెడుతున్నారు. దీనివల్ల మా నాలెడ్జ్, సబ్జెక్టు ఎంతవరకు వచ్చిందో తెలుస్తుంది. ఈ విధానం ప్రైవేటు సెంటర్స్ కన్నా బాగుంది.

- ఎస్‌కే. జానీ, జింకలగూడెం :

మా అభిప్రాయాలు తీసుకుంటున్నారు



మాకు శిక్షణ ఇచ్చే అధ్యాపకులు ఎలా బోధిస్తున్నారో డైరెక్టర్ మా అభిప్రాయాలు తీసుకుంటున్నారు. ఫ్యాకల్టీ బాగా లేకుంటే, అర్థం కాకున్నా మారుస్తున్నారు. అందరూ బోధన బాగుందని చెబితేనే శిక్షణ అధ్యాపకులచే ఇప్పిస్తున్నారు.

- సాధన, మాధాపురం

మా పిన్న క్వాలిఫై అయింది



మా పిన్ని గ్రూప్స్‌లో శిక్షణ పొంది ప్రిలిమినరీలో క్వాలిఫై అయింది. ఉచిత శిక్షణ బాగుందని, ఖర్చు లేకుండా ఉపాధ్యాయ శిక్షణ పొందవచ్చని చేశాను. మధ్యాహ్న భోజనం అందించడం వల్ల ఉదయాన్నే దూరమైన రాగలుగుతున్నాను.

- ఎస్‌కే. ఖాజా మొయినుద్దీన్ (మధిర)

సులువైన పద్ధతిలో బోధన



బీసీ స్టడీ సర్కిల్‌లో సులువైన పద్ధతిలో బోధిస్తున్నారు. శిక్షణ కోసం ఇక్కడే ఉంటున్నాను. కోచింగ్ సెంటర్‌లో బోధన కన్నా చాలా బాగుంది. సులువైన పద్ధతిలో బోధించడం వల్ల చెప్పిన విషయాలను గుర్తుంచుకోగలుగుతున్నాం.

- పవన్, మణుగూరు

సమయం సద్వినియోగం



గతంలో అవనిగడ్డలో శిక్షణ పొందాను. స్నేహితురాలితో వచ్చి శిక్షణలో చేరాను. చిన్న పిల్లలకు ఎంత అర్థమయ్యేలా బోధిస్తారో అలాగే బోధిస్తున్నారు. ఉచిత శిక్షణ అంటే పట్టించుకోరు అనుకున్నాను. అభ్యర్థులపై ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారు.

- బి. చైతన్య, ఖమ్మం

మెటీరియల్ అందిస్తున్నారు



శిక్షణలో మెటీరియల్‌ను కూడా ఉచితంగా అందిస్తున్నారు. దీనివల్ల ఏమైనా అంశాలు తిరిగి చదువుకునే అవకాశం ఉంటుంది. ఫ్యాకల్టీ ఎంపికలో ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారు. ఈ శిక్షణతో ఈ సారి ఉద్యోగం సాధిస్తాననే నమ్మకం ఏర్పడింది.

- సామ్రాజ్యం, మణుగూరు

ఇంగ్లీష్‌మీడియం చదివా



ఇంగ్లీష్‌మీడియం చదివాను. కానీ శిక్షణ తెలుగు మీడియంలో ఉన్నా అర్థమయ్యేలా బోధన ఉంది. దీనివల్ల మీడియం సమస్య పోయింది. మొదట్లో భయం అన్పించినా అధ్యాపకుల బోధన, కేంద్రం నిర్వాహకుల కేర్ వల్ల శిక్షణ హ్యాపీగా ఉంది.

- సామ్రాజ్యం, మణుగూరు

ఉచిత శిక్షణకు ఎదురుచూశా



మాది ఆర్థికంగా వెనుకబడిన కుటుంబం. టీచర్ కావాలన్న ఆలోచన, ఉచిత శిక్షణ ఇస్తే బాగుండునని ఎదురుచూస్తుండగా పేపర్‌లో బీసీ స్టడీ సర్కిల్ ఉచిత శిక్షణ ప్రకటన వచ్చింది. లేని నాలాంటివారికి ఇది ఒక వరంగా భావిస్తున్నాను.

- సీహెచ్ కోటయ్య, సుద్దేపల్లి

(Dwaraka) https://t.me/telugudailynews

డీఆర్‌డీఏలో తక్కువ ధరలకే పప్పులు

ఖమ్మం సంక్షేమవిభాగం, జనవరి 1: అనతికాలంలోనే ప్రజాదరణపొంది వినియోగదారులకు తక్కువధరలకే అందుబాటులోకివచ్చిన నాణ్యమైనపప్పులు.. ఇక నేరుగా డీఆర్‌డీఏ(జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ కార్యాలయంలోనే విక్రయించనున్నారు. వినియోగదారుల కోరికమేరకు డీఆర్‌డీఏ అధికారులు కార్యాలయంలో స్టాల్స్‌ను ఏర్పాటుచేయనున్నారు. మంగళవారం వీటిని ప్రారంభించనున్నారు.

తక్కువ ధరలకే నాణ్యమైన పప్పులు..

ముదిగొండ మండలం యడవల్లి గ్రామానికిచెందిన శ్రీకృష్ణ స్వయం సహాయక సంఘం(ఎస్‌హెచ్‌జీ) రైతులవద్ద నుంచి నేరుగా కందులు, పెసలు, మినుములు, బొబ్బర్లు



డీఆర్డీఏలో ప్రారంభానికి ఏర్పాటుచేసిన స్టాల్

8 నేడు 'ఎస్‌హెచ్‌జీ' స్టాల్స్ ప్రారంభం

కొనుగోలుచేసి, వాటిని పప్పులుగా మార్చి.. కచ్చితమైన తూకాల్లో అమ్మకాలు ప్రారంభించారు. నాటుపప్పులు తక్కువ ధరలకే అందుబాటులోకిరావటంతో వినియోగదారులనుంచి గిరాకీ పెరిగింది. 50 కేజీలతో ప్రారంభమైన పప్పులవ్యాపారానికి డిమాండ్ పెరిగింది. ప్రస్తుతం అయిదు క్వింటాళ్లకుపైగా కొనుగోలుచేసి విక్రయిస్తున్నారు. ఒక్కో పప్పుప్యాకెట్‌పై బహిరంగమార్కెట్‌కంటే రూ.20నుంచి రూ.30వరకు తక్కువధరకు అమ్మకాలు జరుపుతున్నారు. దీంతో డీఆర్‌డీఏనుంచి అధికారులు శ్రీకృష్ణ స్వయం సహాయక సంఘానికి ప్యాకింగ్, తూకం పరికరాలను అందజేశారు.

● జిల్లా పర్యటనకు వచ్చిన డీఆర్‌డీఏ కమిషనర్ కూడా టీటీడీసీలో పప్పులను కొనుగోలుచేసి, హైదరాబాద్‌కు తీసుకెళ్లారు. ఈ పప్పులను రెండురకాలుగా అమ్మకాలుచేస్తున్నారు. పైపొట్టుఉంచి ఒక రకం, పొట్టులేకుండా మరో రకం పప్పులను అమ్మకాలు చేస్తున్నారు.

నేడు స్టాల్స్ ఏర్పాటు..

శ్రీకృష్ణ స్వయంసహాయకసంఘం సభ్యులు.. ప్రధానకేంద్రాలు, ప్రభుత్వ కార్యాలయాలవద్ద అమ్మకాలు జరుపుతున్నారు. డిమాండ్ ఎక్కువగా ఉండటంతో వినియోగదారులు ఎప్పుడైనా కొనుగోలుచేసేందుకు డీఆర్‌డీఏలో స్టాల్స్‌ను అధికారులు మంగళవారం ప్రారంభించనున్నారు.

ఆడపిల్లకు విద్య, భద్రతే లక్ష్యం

8 ఆడపిల్లలు భివృద్ధిలోకిరావాలన్నదే కేసీఆర్ లక్ష్యం 8 మెనూ తప్పకుండా పాటించాలి 8 మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

ఖమ్మంరూరల్, జనవరి 1: రాష్ట్రంలో ఆడపిల్లలు అభివృద్ధిలోకి రావాలనే ముఖ్యమంత్రి కేసీఆర్ లక్ష్యమని రోడ్లు, భవనాలు, స్త్రీ,శిశు సంక్షేమశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు. ఖమ్మం రూరల్ మండలం, పెద్ద తండా పరిధిలోని కస్తూర్బాపాఠశాల బాలికలకు ఆరోగ్య పరిశుభ్రత కిట్లను మంత్రి తుమ్మల సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పాఠశాలలో ముందుగా ఉపాధ్యాయులకు శిక్షణ ఇవ్వాలని సూచించారు. ఉపాధ్యాయుల సామర్థ్యం ఎలా ఉందో పరిశీలించాక పిల్లలకు పాఠాలు బోధించేందుకు అనుమతివ్వాల్సిన అవసరం ఉందన్నారు. అన్ని కస్తూర్బాపాఠశాలల్లో మెనూ తప్పకుండా పాటించాలని మంత్రి అధికారులను ఆదేశించారు. పిల్లలు ఆరోగ్యంగా ఉండాలంటే పరిశుభ్రతతోపాటు మెనూ కూడా సక్రమంగా ఉండాలన్నారు. ఆడపిల్లలకు విద్య, భద్రత కల్పించాలన్నదే ఈ ప్రభుత్వ లక్ష్యమని వివరించారు. విద్యార్థులు కుటుంబసభ్యులకు కూడా పరిశుభ్రతపై అవగాహన కలిగించాలన్నారు. కస్తూర్బాపాఠశాలలో ఉన్న గుట్టను తొలగించాలని, ప్రహరీ ఎత్తుపెంచి గేట్లు పటిష్ఠంగా పెట్టాలని మంత్రి కలెక్టర్‌కు సూచించారు. అనంతరం కలెక్టర్ లోకేష్‌కుమార్ మాట్లాడుతూ.. ఈ ఏడాది పదో తరగతిలో జిల్లాలో 93నుంచి 95శాతం వరకు ఉత్తీర్ణత సాధించే విధంగా కృషి చేస్తున్నామన్నారు. ఈ సమావేశంలో జడ్పీ చైర్‌పర్సన్ కవిత, రాష్ట్ర విత్తనాభివృద్ధి చైర్మన్ కొండబాల కోటేశ్వరరావు, డీసీసీబీ చైర్మన్ మువ్వా విజయ్‌బాబు, డీఈవో వాసంతి, ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ పిడమర్తి రవి, సర్పంచ్ లక్ష్మి, ఎంపీపీ లలిత, 'ఆత్మ' చైర్మన్ మల్లారెడ్డి, కార్పొరేటర్ రామ్మూర్తి నాయక్, మండల అధ్యక్షుడు బెల్లం వేణుగోపాల్, మట్టా వెంకటేశ్వర్లు, ఆంజనేయులు, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థినులకు ఆరోగ్య పరిశుభ్రత కిట్లు అందజేస్తున్న మంత్రి తుమ్మల, కలెక్టర్ లోకేష్

నేటినుంచి ఎన్డీ రైతు సంఘం ఆందోళనలు

ఖమ్మం అర్బన్, జనవరి 1: సమస్యల్లో చిక్కిన రైతులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని డిమాండ్‌చేస్తూ.. సీపీఐ ఎంఎల్(ఎన్డీ) రైతు సంఘం ఏఐకేఎంఎస్ ఆధ్వర్యంలో ఈ నెల రెండోతేదీనుంచి తొమ్మిదోతేదీవరకు ఆందోళనలు నిర్వహించనుంది. జిల్లాలో పత్తిపంటకు గులాబీరంగు పురుగు సోకటంతో రైతులకు జరిగిన పంటనష్టాన్ని సర్వే చేయాలని, మిర్చి, పత్తి నకిలీవిత్తనాల కారణంగా నష్టపోయినరైతులకు పరిహారం చెల్లించాలని, ఖమ్మం వ్యవసాయమార్కెట్‌లో దళారుల దోపిడీని అరికట్టాలని, రైతులకు గిట్టుబాటు ధరల కల్పనకు చర్యలు చేపట్టాలని డిమాండ్‌చేస్తూ.. జిల్లా వ్యాప్తంగా అన్ని మండల కేంద్రాల్లో ఆందోళనలు నిర్వహించనున్నారు. రైతుల సమస్యల పరిష్కారం కోసం నిర్వహించే ఆందోళనల్లో అధికసంఖ్యలో అన్నదాతలు పాల్గొనాలని రైతు సంఘం నేతలు గుర్రం అచ్చయ్య, ఆవుల వెంకటేశ్వర్లు తదితరులు సోమవారం ఒక ప్రకటనలో కోరారు. ఇందులోభాగంగా రఘునాథపాలెం మండలకేంద్రంలో మంగళవారం ఆందోళన నిర్వహిస్తామని ఆ ప్రకటనలో వారు పేర్కొన్నారు.

స్వాతంత్ర్యసమరయోధుడి మృతి

రఘునాథపాలెం, జనవరి 1: మండలంలోని మంచుకొండగ్రామానికి చెందిన స్వాతంత్ర్య సమరయోధుడు భూక్యా వస్రాంనాయక్(94) అనారోగ్యంతో బాధపడుతూ.. సోమవారం మృతిచెందాడు. వారి కుటుంబసభ్యులు ఆయన కళ్లను నేత్రనిధికి దానం చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకుడు మందడపు సూర్యనారాయణ, ఏఎంసీ వైస్ చైర్మన్ మందడపు నర్సింహారావు, టీఆర్‌ఎస్ జిల్లా నాయకుడు మందడపు సుధాకర్, జడ్పీటీసీ సభ్యుడు వీరూనాయక్, పీఏసీఎస్ చైర్మన్ తుమ్మలపల్లి మోహన్‌రావు ఆయన మృతికి సంతాపం తెలిపారు.



వస్రాంనాయక్

నేటినుంచి 'టీ మాస్' ఆందోళన

ఖమ్మం అర్బన్, జనవరి 1: ముఖ్యమంత్రి కేసీఆర్ ఎన్నికల మేనిఫెస్టో అమలుతీరును పరిశీలించేందుకు 'టీ మాస్' ఆధ్వర్యంలో ఈ నెల రెండునుంచి 10వ తేదీవరకు జిల్లా వ్యాప్త ఆందోళన నిర్వహించనున్నారు. ప్రభుత్వ సంక్షేమపథకాల అమలుతీరు, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించేందుకు 'టీ మాస్' శ్రేణులు ఇంటింటిసర్వే జరుపనున్నారు. గతఎన్నికల్లో లబ్ది పొందేందుకు ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చటంలో తీవ్ర నిర్లక్ష్యం చూపుతున్నారని 'టీ మాస్' ఆరోపిస్తోంది. ముఖ్యమంత్రి కేసీఆర్ మాటలతో మభ్యపెట్టటం తప్ప.. ప్రజల సమస్యలు పరిష్కరించటంలో ఎంతమాత్రం శ్రద్ధ చూపటంలేదని ఆరోపిస్తున్న నేతలు ఇంటింటి సర్వే ద్వారా ప్రజల సమస్యలను గురించనున్నారు. పేదలకు 'డబుల్‌బెడ్' ఇళ్లు, దళితులకు మూడెకరాల భూపంపిణీ తదితర ప్రధాన సంక్షేమపథకాల అమలు తీరును సర్వేద్వారా గుర్తించనున్నారు.

ఇందుకోసం సీపీఎం ఆధ్వర్యంలో ఏర్పడిన 'టీ మాస్' ఇప్పటికే సర్వే బృందాలను ఏర్పాటుచేసింది. తద్వారా పదిరోజులపాటు ఇంటింటిసర్వే చేయటం, అనంతరం 11, 12 తేదీల్లో ప్రజల సమస్యల పరిష్కారానికి స్థానిక ప్రజా ప్రతినిధులకు వినతిపత్రాలు ఇచ్చే కార్యక్రమాలు నిర్వహించనున్నారు. వివరాలివీ.

● 16వ తేదీనుంచి 19వ తేదీవరకు మండల కేంద్రాల్లో దీక్షలు

● 20న 'చలో కలెక్టరేట్' నిర్వహించనున్నారు.

8 ప్రజా సమస్యలపై ఇంటింటి సర్వే

'టీ మాస్' ఆందోళనలు జయప్రదం చేయాలి..

ప్రజాసమస్యల పరిష్కారంకోసం చేపట్టిన 'టీ మాస్' ఆందోళనలను జయప్రదంచేయాలని సీపీఎం వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు బి.వెంకట్ పిలుపునిచ్చారు. సోమవారం సీపీఎం కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. దళితులు, వ్యవసాయ కార్మికులు, ఎస్సీ, ఎస్టీలకు ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలుతీరును సర్వేలో పరిశీలిస్తామన్నారు. ఎన్నికల హామీల అమలుకు పోరాటాలను ఉధృతం చేస్తామన్నారు. సమావేశంలో నాయకులు బత్తుల లెనిన్, మచ్చా వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి DAILY క్లాసిఫైడ్స్

DISTANCE EDUCATION

V Acharya Nagarjuna University Center for Distance Education B.A, B.Com, B.Sc, M.A, M.Com., M.Sc, MCA, MBA, JMC, IT, BLISc, M.LISc, M.S.W. Cell: 9848460142, 9490519191

KAK- 17-18/16

WANTED

5 ప్రముఖ ఫైనాన్స్ కంపెనీలలో మరియు బ్యాంకు అనుబంధ సంస్థలలో పని చేయుటకు అకౌంటెంట్స్, ఆఫీస్‌వర్కర్స్, కంప్యూటర్ ఆపరేటర్స్ అర్జంటుగా కావలెను. రూం + భోజనం ఫ్రీ. వెహికల్ అలవెన్స్ కలదు. సం॥ సెల్: 81791 47174, 88869 84931

AJY_438657

WANTED

V S.S.C/Inter/I.T.I/ డిప్లొమా (పాస్/ఫెయిల్) ఐన 26మంది స్త్రీ/పులకు మా కంపెనీలో ఉద్యోగాలు జీ: 9500+బోనస్+కమిషన్+4500+ఫ్రీరూమ్ (నో ఫీజు) 32 సం॥ లోపువారు సింధూ ప్రమోషన్స్ M.R.O ఆఫీస్ రోడ్ D.E.O. ఆఫీస్ ఎదురు సందులో - ఖమ్మం. 9966151479

AJM: 1347

LOANS

5 అపరిమిత రుణాలు!!! ఆస్తి పై విద్యార్థులకు, రైతులకు, కొత్త వ్యాపారులకు, ప్రైవేట్ మరియు ప్రభుత్వ ఉద్యోగులకు 1 లక్ష నుండి 10 కోట్ల వరకు రుణం ఇవ్వబడును. ఏజెంట్లు అవసరం. గమనిక: CIBIL బ్యాంకు తిరస్కరించబడిన దరఖాస్తుదారులు దరఖాస్తు చేసుకోవచ్చు. Unlimited Finance. ఫోన్: 8054949494, 8054959595 AJH-510

GOLD FINANCE

సంప్ర॥ సెల్ : 99515 29962 బంగారం బ్యాంకులలో, ఇతర ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. స్పాట్ క్యాష్

AJB-442404

GOLD FINANCE

Govt. Regd. 100% Genuine బంగారం బ్యాంకులలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. స్పాట్ క్యాష్ సెల్ : 96520 89999

AJB-442093

GOLD FINANCE

బంగారం బ్యాంకులలో, ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం అధిక ధరకు కొనబడును. సెల్ : 98852 29347

AJB-442098

GOLD FINANCE

బంగారం బ్యాంకులలో, ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం అధిక ధరకు కొనబడును. సెల్ : 95739 44799

AJB-442471

ప్రకటనల కొరకు సంప్రదించవలసిన నెంబర్లు

BHADRACHALAM 9985411347

KOTHAGUDEM 9985401698 9985400885

KHAMMAM 9985406151 9985411337

పాఠకులకు సూచన:

క్లాసిఫైడ్ ప్రకటనలకు స్పందించే ముందు పూర్తిగా విచారించి తగిన నిర్ణయం తీసుకోగలరు. ప్రకటనదారు ప్రకటిస్తున్న లేదా చేసుకుంటున్న క్లయిమ్‌లతో మా పత్రికకు ఎటువంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

- మేనేజర్

మీసేవా నిర్వాహకుడికి అవార్డు

తల్లాడ, జనవరి 1: మండలకేంద్రమైన తల్లాడలోని మీ సేవా కేంద్రం నిర్వాహకుడు ఎండీ బహదూర్‌కు అవార్డు దక్కింది. ఈమేరకు హైదరాబాద్‌లోని జేఎన్‌టీయూలో జరిగిన అవార్డుల ప్రధానోత్సవంలో బహదూర్‌కు మీసేవ ఐఎస్‌డీ జి.వెంకటేశ్వర్లు, ఈగవర్నెన్ వైస్‌చైర్మన్ రాజ్‌కిషోర్ అవార్డు ప్రధానం చేశారు.



ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

- అర్ధరాత్రి వరకు ప్రత్యేక కార్యక్రమాలు
- ఉత్సాహంగా పాల్గొన్న చిన్నాపెద్ద
- కేక్‌లు కట్‌చేసి.. మిఠాయిల పంచి..



బెటాలియన్‌లో కేక్ కట్‌చేస్తున్న అసిస్టెంట్ కమాండెంట్

సత్తుపల్లి, జనవరి 01: నూతన సంవత్సర వేడుకలను సత్తుపల్లి పట్టణంతో పాటు మండలంలో ఆదివారం రాత్రి ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా స్థానిక రింగ్ సెంటర్ లోని బోసుబొమ్మ విగ్రహం వద్ద కల్లూరు ఏసీపీ బల్లా రాజేష్, పట్టణ సీఐ వెంకటనర్సయ్య, ఎస్సై వసంత్‌కుమార్ నూతనసంవత్సర కేక్‌ను కట్‌చేసి మిఠాయిలు పంపిణీచేసి పట్టణ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. నగర పంచాయతీ చైర్‌పర్సన్ దొడ్డాకుల స్వాతి గోపాలరావు అర్ధరాత్రి 12 గంటల సమయంలో నూతన సంవత్సర కేక్‌ను కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. బి.గంగారం 15వ బెటాలియన్‌లో సోమవారం బెటాలియన్ సహాయ దళాధిపతి అనిల్‌కుమార్‌నాయక్ కేక్‌కట్ చేసి సిబ్బందికి మిఠాయిలు పంచి నూతనసంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. రేజర్లలోని పలు చర్చిల్లో టీఆర్‌ఎస్ నాయకుడు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్‌కుమార్, పేదలకు దుస్తులు పంపిణీ చేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. రేజర్లలోని పలు చర్చిల్లో నూతన సంవత్సరం సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం నియోజకవర్గ అధ్యక్షుడు నారాయణవరపు శ్రీనివాసరావు కేక్ కట్‌చేసి మిఠాయిలు పంచి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.



రింగ్ సెంటర్‌లో కేక్ కట్ చేస్తున్న ఏసీపీ రాజేష్

కల్లూరులో: కల్లూరు మండలంలోని పలు గ్రామాల్లో సోమవారం నూతన సంవత్సర సంబరాలను ఘనంగా జరుపుకున్నారు. దేవాలయాల్లో ప్రత్యేక పూజలు జరిగాయి. ఈప్రాంతంలోని ఆర్సీఎం, సీఎస్ఐ, టీజీఎం, పలు క్రైస్తవ ప్రార్ధన మందిరాల్లో మతగురువులు రాజేంద్రప్రసాద్, ఎన్ ఏసుబాబు, పి.ఎనోష్‌కుమార్, ఎండీ సుదర్శనం, థామస్ ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు.

- టీఆర్‌ఎస్ ఆధ్వర్యంలో జరిగిన నూతనసంవత్సర వేడుకల్లో సత్తుపల్లి డివిజన్ ఆత్మా చైర్మన్ కట్టా అజయ్‌కుమార్, మండల టీఆర్‌ఎస్ పార్టీ అధ్యక్షుడు పాలెపురామారావు, లక్కినేని కృష్ణ, అత్తునూని రంగారెడ్డి, నర్వనేని అంజయ్య
- కల్లూరులో టీడీపీ మండలకమిటీ అధ్యక్షుడు కాటంనేని వెంకటేశ్వరరావు పోలోజు సుధాకరాచారి ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలు జరిగాయి.

వేంసూరులో: నూతన సంవత్సరం సందర్భంగా పలు ఆలయాల్లో భక్తులు పూజలు నిర్వహించారు. మర్లపాడు షిర్డీ సాయిబాబా ఆలయంలో బూర్గుల పవన్ శాస్త్రి ప్రత్యేక పూజలు చేశారు. కందుకూరు, రాయుడుపాలెం వెంకటేశ్వరస్వామి ఆలయాల్లో భక్తులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

నూతన సంవత్సర వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే

తల్లాడ: తల్లాడ మండలంలోని పినపాక, కుర్నవల్లి గ్రామాల్లో జరిగిన నూతన సంవత్సర వేడుకల్లో సోమవారం సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య పాల్గొన్నారు. పినపాక సెవెన్త్‌డే చర్చి, క్రీస్తూసంఘం చర్చిల్లో జరిగిన వేడుకల్లో పాల్గొని అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా యువ ఐఆర్‌ఎస్ అధికారి హరిబాబును సన్మానించారు. కుర్నవల్లి పడమట ఎస్సీకాలనీ చర్చిలో జరిగిన నూతన సంవత్సర వేడుకల్లో ఎమ్మెల్యే పాల్గొని కేక్ కట్‌చేశారు. చర్చి ఆవరణంలో తనకోటా నిధులతో నిర్మించిన చేతి పంపును ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కుర్నవల్లి సర్పంచ్ గంటల రమాదేవి, మాజీ ఎంపీటీసీ సభ్యుడు తాళ్లూరి నర్సింహారావు, అన్నెం కోటిరెడ్డి, టీడీపీ మండలకమిటీ అధ్యక్షుడు దూపాటి భద్రరాజు, నాయకులు ఉప్పెర్ల రామారావు, కాంపాటి జమలయ్య, మండల కాంగ్రెస్ నాయకుడు అయిలూరి వెంకటకోటారెడ్డి(బాబు), దుద్దుకూరి సుమంత్, కేతినేని హరీష్‌చంద్ర పాల్గొన్నారు.



వేడుకల్లో పాల్గొన్న చైర్‌పర్సన్ స్వాతి



హరిబాబుకు మిఠాయి తినిపిస్తున్న ఎమ్మెల్యే సండ్ర

రోడ్డుప్రమాదంలో ఇద్దరికి గాయాలు

సత్తుపల్లి రూరల్ జనవరి 1: రోడ్డుప్రమాదంలో ఇద్దరికి గాయాలైన సంఘటన మండలపరిధిలోని కృష్టారంలో సోమవారం రాత్రి చోటుచేసుకుంది. ఇందుకు సంబంధించిన వివరాలు.. కిష్టారం గ్రామానికి చెందిన పానెం వెంకటేశ్వర్లు రిక్షా నడుపుతూ జీవనం సాగిస్తున్నాడు. ఈనేపధ్యంలో పనులు ముగించుకుని మరొక వ్యక్తిని రిక్షాలో ఎక్కించుకొని కిష్టారం ఇంటికి వెళుతుండగా అశ్వారావుపేట వైపునుంచి ఖమ్మం వైపు వెళుతున్న కారు ఢీకొనడంతో ఇద్దరికీ గాయాలయ్యాయి. గాయపడ్డవారిని సత్తుపల్లి ఆసుపత్రికి తరలించి చికిత్స చేయిస్తున్నారు.

పీఆర్టీయూ డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ



డైరీ ఆవిష్కరిస్తున్న దృశ్యం

కల్లూరు, జనవరి 01: కల్లూరులో పీఆర్టీయూ ఆధ్వర్యంలో నూతన సంవత్సరం సందర్భంగా సోమవారం డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. జిల్లా పీఆర్టీయూ అధ్యక్షుడు చలపతిరావు, కార్యదర్శి రంగారావు, మాజీ అధ్యక్షుడు ఎం.కృష్ణ మోహన్ చేత డైరీ క్యాలండర్‌లను ఆవిష్కరించారు. ఖమ్మంకు చెందిన జాబిశెట్టి ఆసుపత్రి అధినేత జాబిశెట్టి శ్రీనివాసరావు, ఆయన కుమారుడైన డాక్టర్ గౌతమ్‌లు మండలంలో పని చేస్తున్న ఉపాధ్యాయులందరికీ బ్యాగులు, క్యాలెండర్లను అందజేశారు. ఉపాధ్యాయులకు ప్రత్యేకంగా పాకెట్ క్యాలండర్‌ను సహచర సీనియర్ ఉపాధ్యాయ సంఘ నాయకులైన ఊటుకూరి జగన్నాథరావు వితరణ చేసారు. ఈకార్యక్రమం లో మండల విద్యాశాఖ అధికారి కాకర్ల రంగారావు, కల్లూరు, తల్లాడ మండలాల పీఆర్టీయూ అధ్యక్ష, కార్యదర్శులు పాకాల రమేష్, ఎస్‌కె.చాంద్, సిలివేరు కృష్ణారావు, బోబోలు శ్రీనివాసరావు, రిటైర్డ్ హెచ్‌ఎం మద్దినేని రాధాకృష్ణ, ఎండి.మౌలాలి, గోకర శ్రీనివాసరావు, వరకా రామారావులు పాల్గొన్నారు.

కుర్నవల్లిలో పూరిల్లు దగ్ధం

- రూ.50వేల ఆస్తినష్టం

తల్లాడ, జనవరి 1: తల్లాడ మండలం కుర్నవల్లి గ్రామంలో ఆదివారం రాత్రి ప్రమాదవశాత్తూ నిప్పంటుకొని పూరిల్లు దగ్ధమైంది. వృద్ధురాలైన శీలం అక్కమ్మ ఒంటరిగా పూరింట్లో జీవిస్తోంది. ప్రమాదవశాత్తూ నిప్పంటుకొని పూరిల్లు దగ్ధమైంది.

వాసవీ క్లబ్ సత్తుపల్లి క్లబ్ నూతన కార్యవర్గం ఎన్నిక

సత్తుపల్లి రూరల్, జనవరి 01: వాసవీక్లబ్ సత్తుపల్లి గ్రేటర్ 2018 నూతన కార్యవర్గాన్ని సోమవారం ఎన్నుకున్నారు. అధ్యక్ష, కార్యదర్శులుగా సోమిశెట్టి శ్రీధర్, పోకూరి కృష్ణప్రసాద్, కోశాధికారిగా మల్లూరు మోహన్‌ను ఎన్నుకున్నారు. ఈసందర్భంగా నూతన కార్యవర్గ సభ్యులకు వాసవీక్లబ్ బాధ్యులు కొత్తూరు రాజేశ్వరరావు, మామిడి శ్రీనివాసరావు, కొత్తూరు ఉమామహేశ్వరరావు, గంగిశెట్టి జగదీష్, కొత్తూరు కోటేశ్వరరావు, నడిపల్లి లక్ష్మీనారాయణ, గుండు ఉమామహేశ్వరరావు, జి .శ్రీనివాసరావు, చిట్లూరి గుప్తా, సన్నీ, వరప్రసాద్, యుంగధర్ నూతనకార్యవర్గ సభ్యులకు స్వాగతం పలికి అభినందనలు తెలిపారు. ఈసందర్భంగా వాసవీక్లబ్ సత్తుపల్లి గ్రేటర్ ఆధ్వర్యంలో నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.



వాసవీ క్లబ్ గ్రేటర్ నూతన కార్యవర్గం

వృద్ధులకు దుప్పట్ల పంపిణీ



దుప్పట్లు పంపిణీచేస్తున్న లక్ష్మీరెడ్డి

సత్తుపల్లి, జనవరి 01: మండల పరిధిలోని చింతగూడెం గ్రామంలో క్రీస్తు సంఘం సియోనా ప్రార్ధనా మందిరాల్లో యంగ్‌స్టార్ యూత్ ఆధ్వర్యంలో వృద్ధులు, అనాథలు, నిరుపేదలు 45 మందికి యంగ్‌స్టార్ యూత్ అధ్యక్షుడు వేమిరెడ్డి లక్ష్మీరెడ్డి దుప్పట్లను అందజేశారు. ఈకార్యక్రమం సందర్భంగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాస్టర్ కె.ప్రేమదాస్, ఎం.ప్రసాద్, కె.నోవా, బి.సియోనా, యంగ్‌స్టార్ యూత్ సభ్యులు టి.ప్రభాకర్ రెడ్డి, ఎ.కాళి, జీవరత్నం పాల్గొన్నారు.

అంతరాలు లేని సమాజం రావాలి: తమ్మారెడ్డి

తల్లాడ, జనవరి 1: కల్మషంలేని మనుషులు, స్వార్ధంలేని స్నేహితులు, అంతరాలు లేని సమాజాన్ని నూతన సంవత్సరంలో తీసుకురావాలని ప్రముఖ దర్శకనిర్మాత తమ్మారెడ్డి భరద్వాజ అన్నారు. తల్లాడ మండలం అన్నారుగూడెం గ్రామానికి చెందిన దాసరి పద్మ స్మారక యువజన సాంస్కృతిక సమాఖ్య, నీడ దాసరి చారిటబుల్‌ట్రస్టు రూపొందించిన 2018 క్యాలెండర్‌ను తమ్మారెడ్డి స్టూడియోలో ప్రముఖ దర్శకుడు రేలంగి నర్సింహారావుతో కలిసి ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ దాసరి కుటుంబంపై ఉన్న అభిమానంతో దాసరి పద్మ స్మారక యువజన సాంస్కృతిక సమాఖ్యను స్థాపించి బహుముఖ సేవా కార్యక్రమాలు నిర్వహించటం అభినందనీయమన్నారు. ప్రముఖ దర్శకుడు రేలంగి నర్సింహారావు మాట్లాడుతూ సమాజంలో సేవాభావం తగ్గిపోతున్న రోజుల్లో దాసరి పద్మ స్మారకార్థం సేవా కార్యక్రమాలు నిర్వహించటం ప్రశంసనీయమన్నారు. ఈ కార్యక్రమంలో సినీ దర్శకుడు వీఎన్ ఆదిత్య, సినీరంగ విశ్లేషకుడు కత్తి మహేష్, సమాఖ్య అధ్యక్షుడు గుమ్మా నరేష్, ఉపాధ్యక్షుడు కె.లక్ష్మీనారాయణ, కార్యదర్శి చిగుళ్ల నర్సింహారావు, ఐఫోకస్ కోఆర్డినేటర్ తోట కృష్ణారావు, స్వర్ణ మహేష్ తదితరులు పాల్గొన్నారు.



క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న సినీదర్శకులు

మీ సేవలో 'ఆంధ్రజ్యోతి'

పాఠకులకు 'ఆంధ్రజ్యోతి'ని మరింత చేరువ చేయడానికి స్థానిక విలేకరుల ఫోన్ నంబర్లను ఇస్తున్నాం.. అవినీతి, అక్రమాల సమాచారాన్ని అందించండి. మీ వివరాలు గోప్యంగా ఉంచుతాం

సత్తుపల్లి	9985411343
సత్తుపల్లి రూరల్	8501943215
వేంసూరు	9966944799
పెనుబల్లి	9949931415
కల్లూరు	9491541765
తల్లాడ	9866673481

సినిమాలు

సత్తుపల్లి

• శ్రీనివాస	ఒక్కక్షణం
• శ్రీబాలాజీ	హలో
• సాయి బాలాజీ	ఎంసీఏ
• శ్రీకృష్ణ	దెయ్యం ఉందా లేదా

(Dwaraka) https://t.me/telugudailynews

(Dwaraka) https://t.me/telugudailynews

బాలిక కుటుంబాన్ని పరామర్శించిన సంబాని



రాజేశ్వరి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న సంబాని, కార్యకర్తలనుద్దేశించి మాట్లాడుతున్న దృశ్యం

కల్లూరు, జనవరి 01: కల్లూరు పంచాయతీ పరిధిలోని గనియాతాండాలో ఇటీవల జ్వరం బారినపడి మృతిచెందిన బానోతు రాజేశ్వరి కుంటుంబాన్ని మాజీ మంత్రి సంబాని చంద్రశేఖర్ సోమవారం పరామర్శించారు. ఈసందర్భంగా రాజేశ్వరి చిత్రపటానికి పూలమాలేసి ఘనంగా నివాళి అర్పించి కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు. బాలిక తండ్రి రాజును పరామర్శించి సానుభూతి, సంతాపం తెలిపారు. ఈకార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు పెద్దబోయిన దుర్గాప్రసాద్, సత్తుపల్లి నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు భూక్యా శివ కుమార్ నాయక్, తల్లాడ మండల కాంగ్రెస్ నాయకుడు రఘుపతి రెడ్డి, కాపా సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

వేంసూరులో: వేంసూరులో మండల కాంగ్రెస్ పార్టీ నూతన కార్యాలయాన్ని రాష్ట్ర కాంగ్రెస్ నాయకుడు, మాజీ మంత్రి సంబాని చంద్రశేఖర్ సోమవారం ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ 2019 సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం తథ్యమన్నారు. సామాన్యులకు మేలుచేసేది కాంగ్రెస్ ప్రభుత్వమే అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో మూడువిడతల్లో లబ్ధిదారులందరికీ ఇళ్లు మంజూరు చేసిందన్నారు. రాహుల్‌గాంధీ సారధ్యంలో కాంగ్రెస్ పార్టీ పటిష్టమవుతుందన్నారు. అనంతరం నూత నసంవత్సరం సందర్భంగా కేక్‌కట్ చేశారు. కేజీ మల్లేల, కల్లూరుగూడెం గ్రామాల్లో వైఎస్ఆర్, టీఆర్ఎస్ పార్టీల నుంచి పలువురు నాయకులు కాంగ్రెస్‌లోకి చేరాయి. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఉడతనేని అప్పారావు, పరెడ్ల సత్యనారాయణరెడ్డి, వేంసూరు మండల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు షేక్ నాగుల్‌మీరా, ఎర్రసాని తాతారెడ్డి, మాధవరెడ్డి, బాబురెడ్డి పాల్గొన్నారు.

పెద్దమ్మతల్లి ఆలయంలో క్యాలెండర్ ఆవిష్కరణ



టీడీపీ క్యాలెండర్‌ను అవిష్కరిస్తున్న కార్యకర్తలు

కారేపల్లి, జనవరి 1: స్థానిక పెద్దమ్మ తల్లి ఆలయంలో సోమవారం టీడీపీ నూత నసంవత్సరం క్యాలెండర్‌ను మండల టీడీపీ అధ్యక్షుడు మండెపుడి శ్రీనివాస్‌రావు ఆవిష్కరించారు. మండల పరిధిలోని పేరుపల్లి గ్రామశాఖ అధ్వర్యంలో ఏర్పాటుచేసిన క్యాలెండర్‌ను ఆయన అవిష్కరించారు. ఈసందర్భంగా మండెపుడి శ్రీనివాస్‌రావు మాట్లాడుతూ కొందరు స్వార్థపరులు పదవు లకోసం ఆశించి పార్టీనుంచి వెళ్లిపోయినా కార్యకర్తలుమాత్రం పార్టీని వీడలేదన్నారు. ఈకార్యక్రమంలో పేరుపల్లి గ్రామశాఖ అధ్యక్షుడు వేములూరి కోటచారీ, ఏటుకురి శ్రీనివాస్, కంచి రమేష్‌నాయుడు, ఎలగందుల మ .ధు, భాస్కర్‌రావు, శ్రీనివాస్‌రావు, బుడిగి రాజయ్య, సూక్యనాయక్, యాకుబ్ పాల్గొన్నారు.

కస్తూర్బా పాఠశాలలో కొత్త మెనూ అమలు



భోజనం వడ్డిస్తున్న దృశ్యం

ఏన్కూరు, జనవరి 1: సర్వశిక్షా అభియాన్, జిల్లా విద్యాశాఖ అధికారి ఆదేశాల మేరకు స్థానిక కస్తూర్బా బాలికల పాఠశాలలో సోమవారం నుంచి కొత్త మెనూ ప్రారంభమైంది. దీనిప్రకారం నెలలో నాలుగుసార్లు చికెన్‌తో, రెండుసార్లు మటన్‌తోనూ పిల్లలకు భోజనం వడ్డిస్తారు. వారానికి నాలుగురోజులు గుడ్లు, ప్రతిరోజూ మధ్యాహ్నం నెయ్యి, వారానికి రెండురోజులు ఇడ్లీతోపాటు చపాతి, పూరీ తదితర వంటలు పిల్లలకు పెట్టనున్నారు. దీనిలో భాగంగా కస్తూర్బా పాఠశాలలో బాలికలకు వీటిని వడ్డించారు. కార్యక్రమంలో పాఠశాల స్పెషల్ ఆఫీసర్ వింధ్యా, కమిటీ చైర్మన్ జయరామ్, వైస్‌చైర్‌పర్సన్ శ్రీదేవి, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

పాలేరు జలవిద్యుత్‌కేంద్రంలో
రెండు యూనిట్ల ద్వారా విద్యుత్ ఉత్పత్తి ప్రారంభం

కూసుమంచి, జనవరి 1: పాలేరు జలవిద్యుత్‌కేంద్రంలో అధికారులు సోమవారం రాత్రి రెండో యూనిట్ ద్వారా విద్యుత్ ఉత్పత్తి ప్రారంభించారు. పాలేరు జలాశయం నుంచి మొదట ఎడమకాల్వకు 2200 క్యూసెక్కుల నీరు విడుదల చేయడంతో ఆదివారం ఒక యూనిట్ ద్వారా విద్యుత్ ఉత్పత్తి ప్రారంభిన అధికారులు సోమవారం నీటి విడుదలను 3500 క్యూసెక్కులకు పెంచడంతో మరో యూనిట్‌ను కూడా ప్రారంభించారు. రెండు యూనిట్లనుంచి ప్రస్తుతం 1.650 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి జరుగుతుందని అధికారులు తెలిపారు.

పటేల్ స్టేడియం నెట్స్‌లో టర్ఫ్ వికెట్

8 పిచ్ నిర్మాణం పనులు ప్రారంభం



పిచ్ తయారుచేస్తున్న దృశ్యం

ఖమ్మం స్పోర్ట్స్, జనవరి1: నగరంలోని సర్ధార్ పటేల్ స్టేడియంలోని క్రికెట్ నెట్స్ శిక్షణ కేంద్రంలో టర్ఫ్ వికెట్ పిచ్‌ను తయారు చేస్తున్నారు. గతంలో ఇక్కడ సాధారణ, సిమెంటు, మ్యాచ్‌ల పిచ్‌లపై క్రీడాకారులు సాధన చేసేవారు. టర్ఫ్ వికెట్‌పై సాధనా సౌలభ్యం క్రీడాకారులకు కల్పిస్తున్నట్లు నెట్స్ ఇన్‌చార్జ్ మతిన్ పేర్కొన్నారు. పిచ్ తయారీకి సాధు రమేష్‌రెడ్డి ఆర్థికసాయం చేస్తున్నాడని తెలిపారు. జాతీయస్థాయి క్రికెట్ పిచ్‌లు మొత్తం టర్ఫ్ వికెట్‌పై ఆడతారు కనుక పిచ్ తయారీకి నాలుగు అడుగుల గుంత తీసి ఎనిమిది లేయర్లులో ప్రతి వరుసలోనూ ప్రత్యేకంగా జల్లెడ తయారుపట్టిన మట్టి, ఇసుక, చిప్స్‌తో నింపి తయారు చేస్తున్నట్లు తెలిపారు. టర్ఫ్ వికెట్‌పై క్రీడాకారులు మంచి ప్రతిభ చూపే అవకాశం ఉందని తెలిపారు.

నాల్గోతరగతి ఉద్యోగులకు ప్రమోషన్లు కల్పించాలి



డీడీని కలిసిన సంఘం నాయకులు

మధిర, జనవరి 1: జిల్లాలో సంక్షేమ హాస్టళ్లలో పని చేస్తున్న నాల్గోతరగతి ఉద్యోగులకు నూతన సంవత్సరంలో ప్రమోషన్లు కల్పించాలని తెలంగాణ ఎస్సీ, బీసీ సంక్షేమశాఖల నాల్గోతరగతి ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు పార్శపు సుగుణరావు డిమాండ్ చేశారు. ఈమేరకు సోమవారం ఆశాఖ ఖమ్మంజిల్లా డీడీని కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు మాతంగి శ్యామలరావు తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలకు డిజిటల్ టీవీ అందజేత



పాఠశాలకు టీవీ అందజేస్తున్న దృశ్యం

బోనకల్, జనవరి 1: మండలంలోని జానకీపురం ఎస్సీ కాలనీ ప్రాథమిక పాఠశాలకు సోమవారం ఎన్ఆర్ఐ బొల్లెపోగు నరేష్, ఎంపీటీసీ సభ్యుడు కర్లకుంట ముత్తయ్య డిజిటల్ టీవీని అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ పేదవిద్యార్థులకు తమవంతుగా సహాయం చేయాలన్న ఆలోచనతో టీవీని అందించామన్నారు. డిజిటల్ బోధనలో భాగంగా ఉపాధ్యాయులు, విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈకార్యక్రమంలో హెచ్ఎం జ్యోతి, చిలకా నాగరాజు, పాషా, స్వామి తదితరులు పాల్గొన్నారు.

మోటమర్రి పాఠశాల అటెండర్ మృతి



నగదు అందజేస్తున్న హెచ్ఎం

బోనకల్, జనవరి 1: మండలంలోని మోటమర్రి ప్రాథమిక పాఠశాలలో అటెండర్‌గా పనిచేస్తున్న అంకె శంకర్(55) అనారోగ్యంతో బాధపడుతూ సోమవారం మృతి చెందారు. శంకర్‌కు భార్య, ఇద్దరు కుమార్తెలున్నారు. మృతదేహాన్ని ఎంపీపీ చిట్టుమోదు నాగేశ్వరావు, హెచ్ఎం వాసుదేవరావు, ఉపాధ్యాయులు బందం కొండలు, నందా, సంపత్, మహమద్ సందర్శించి నివాళులర్పించారు.ప్రభుత్వ నిబందనల మేరకు అంత్యక్రియలకు గాను రూ.20వేల నగదును కుటుంబ సభ్యులకు హెచ్ఎం అందజేశారు.

శిథిలావస్థలో వాటర్‌ట్యాంకు
పొంచివున్న ప్రమాదం

తల్లాడ, డిసెంబరు 29: మండలపరిధిలోని మల్లవరం ప్రధాన వాటర్‌ట్యాంకు శిథిలావస్థకు చేరింది. ఎప్పుడు ఏప్రమాదం ముంచుకొస్తుందోనని స్థానికులు ఆందోళన చెందుతున్నారు. 1993వ సంవత్సరంలో లక్ష లీటర్ల సామర్థ్యం కలిగిన వాటర్‌ట్యాంకు నిర్మించారు. నిర్మాణంలో జరిగిన నాణ్యతాలోపంతో అనతికాలంలోనే వాటర్ ట్యాంకు శిథిలావస్థకు చేరింది. వాటర్ ట్యాంకు మెట్ల రక్షణ గోడలు ధ్వంసమయ్యాయి. పిల్లర్లు పగుళ్లు వచ్చాయి. శ్లాబ్ తరచూ పెచ్చులూడిపడుతోంది. ఇప్పటికైనా సంబంధిత ఉన్నతాధికారులు స్పందించి వాటర్‌ట్యాంకుకు శాశ్విత మరమ్మతులు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.



పగుళ్ల ఇచ్చిన వాటర్‌ట్యాంకు పిల్లర్



పూర్తిగా ధ్వంసమైన వాటర్‌ట్యాంకు మెట్ల రక్షణ గోడ



శ్లాబ్ పెచ్చులూడుతున్న వాటర్‌ట్యాంకు

విహార యాత్రలో విషాదం

- విద్యుదాఘాతంతో విద్యార్థి మృతి
- మరొకరి పరిస్థితి విషమం
- మృతుడిది కామారెడ్డి జిల్లా




మృతదేహం వద్ద రోదిస్తున్న మిత్రులు, తీవ్రంగా గాయపడిన గుండా సతీష్

అశ్వారావుపేట రూరల్/టౌన్, జనవరి 01: విహారయాత్ర ఆ కుటుంబంలో విషాదయాత్రగా మారింది. నూతన సంవత్సరాన ఆనందంగా గడిపేందుకు వచ్చిన కళాశాల విద్యార్థుల్లో ఒకరు మృతి చెందారు. మరొకరి పరిస్థితి విషమంగా ఉంది. అప్పటివరకు తమతో ఆడుతూ పాడుతూ గడిపిన స్నేహితుడు చనిపోవటంతో తోటి విద్యార్థులు తీవ్రంగా రోదించారు. కామారెడ్డి జిల్లా బాన్సువాడకు చెందిన శ్రీ రేణుకా వృత్తివిద్యా కళాశాలకు చెందిన దాదాపు 72మంది గతేడాది డిసెంబరు 29న విహార యాత్రకు బయలు దేరారు. ఒక ట్రావెల్ బస్, మరో తుఫాన్ వాహనంలో వివిధ ప్రాంతాలు తిరుగుతూ వస్తున్నారు. ఈక్రమంలో సోమవారం భద్రాచలం శ్రీసీతారామచంద్ర స్వామిని దర్శించుకున్నారు. తిరిగి బాన్సువాడ వెళుతున్నారు. అశ్వారావుపేట మండలంలోని ఊట్లపల్లి సమీపంలో గల ముత్యాలమ్మ ఆలయం వద్ద ఆగి స్నానాలు చేద్దామని భావించారు. రహదారిపై బస్సు ఉండగా వాహనం గుడిముందుకు వెళ్లింది. వాహనంలో 11మంది ఉండగా అందరూ దిగగా వాహనంపై ఉన్న బ్యాగ్‌లను తీద్దామని మొడే సందీప్(17), గుండా సతీష్ వాహనం ఎక్కారు. అక్కడే వినాయకపురం నుంచి ఊట్లపల్లికి విద్యుత్తు సరఫరా చేసే 11కె.వీ వైర్లు ఉన్నాయి. తీగలు తక్కువ ఎత్తులో ఉండటం, విద్యార్థులు గమనించకపోవటంతో సందీప్‌కు తీగలు తాకాయి.వాహనానికి విద్యుత్తు సరఫరా కావటంతో, వాహనంపైన ఉన్న మరో విద్యార్థి గుండా సతీశ్ విద్యుదాఘాతానికి గురయ్యాడు. వీరిద్దరని అశ్వారావుపేటలోని ప్రైవేటు వైద్యశాలకు తరలించారు. చికిత్స అందిస్తుండగా మొడే సందీప్ మృతి చెందాడు. మరో సతీశ్ పరిస్థితి విషమంగా ఉండటంతోచికిత్స కోసం ఖమ్మం తరలించారు. అక్కడ నుంచి హైదరాబాద్ తీసుకెళ్లారు. వీరిద్దరిదీ కామారెడ్డి జిల్లా బిచ్‌కుండా మండలం వాజీద్‌నగర్. ఇద్దరు ఒకేఊరి కావటం, ఒకటో తరగతి నుంచి లిసే చదువుకుంటున్నారు. సందీప్ తండ్రి వ్యవసాయం చేసుకుంటూ జీవిస్తున్నారు.

విద్యార్థుల కన్నీరుమున్నీరు

ఈ ఘటనతో విద్యార్థులంతా ఒక్కసారిగా దిగ్భ్రాంతికి గురయ్యారు. మృతదేహం వద్ద రోదించారు.ఆందోళనకు గురైన కొందరు విద్యార్థులు బస్‌నుంచి బయటకు రావటానికి భయపడ్డారు. సాయి అనే విద్యార్థి రోధిస్తున్న తీరు అందరినీ కంటతడి పెట్టించింది. ఒకటో తరగతి నుంచి కలిసి చదువుకుంటున్నామనీ, ఎక్కడో పుట్టి ఇక్కడ చనిపోయాడని, సందీప్ తల్లిదండ్రులకు తానేమి చెప్పాలంటూ విలపించాడు. సంఘటన అనంతరం మిగిలిన విద్యార్థులు తిరుగు ప్రయాణమయ్యారు. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు.



ఆలయంవద్ద కిందకు వేలాడుతున్న విద్యుత్తు తీగలు(వృత్తంలో)

విద్యుత్‌శాఖ నిర్లక్ష్యమే కారణమా...?

ప్రమాదానికి కారణం విద్యుత్తుశాఖ నిర్లక్ష్యం కూడా కనిపిస్తోంది. అశ్వారావుపేటతో మామిళ్లవారిగూడెం, వినాయకపురం, తిరుమలకుంట, ఊట్లపల్లి ప్రాంతాల్లో పలుచోట్ల విద్యుత్తు తీగలు కిందకు వేలాడుతూ ఉన్నాయి. తీగల వలన ప్రమాదం జరిగే అవకాశాలు ఉన్నా సిబ్బంది కొరత అంటూ అధికారులు తీగలను సరిచేయటం లేదు. ఫలితంగా ప్రమాదాలు జరుగుతున్నాయి. ఊట్లపల్లిలో సోమవారం జరిగిన ప్రమాదం కూడా ఇదే తరహాలో జరిగిందనే వాదన వినిపిస్తుంది. ఆలయం వద్దకు నిత్యం భక్తులు వస్తూనే ఉంటారు. అలాంటపుడు తక్కువ ఎత్తులో ఉన్న తీగలను సరిచేయాల్సిన అధికారులు ఆదిశగా చర్యలు చేపట్టటంలేదని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

44 డ్రంకెన్‌డ్రైవ్ కేసులు నమోదు

- నిబంధనలు పట్టించుకోని ఖమ్మం యువత



డ్రంకెన్ డ్రైవ్ పరీక్షలు చేస్తున్న పోలీసులు

ఖమ్మంక్రైం, జనవరి 1: పోలీస్ ఆంక్షలు కఠినంగా జారీ చేసినప్పటికీ నూతన సంవత్సర వేడుకల్లో యూత్ జోష్ ఏమాత్రం తగ్గలేదు... ఆదివారం రాత్రి ట్రాఫిక్ పోలీసులు నిర్వహించిన డ్రంకెన్‌డ్రైవ్ తనిఖీల్లో 44 మంది పట్టుబడటం ఇందుకు ఉదాహరణ.. ఖమ్మంలో పదిప్రత్యేక డ్రంకెన్‌డ్రైవ్ కేంద్రాలతో పాటు ప్రత్యేక మొబైల్ పార్టీలను ఏర్పాటు చేసి తనిఖీలు నిర్వహించారు. 33మంది ద్విచక్ర వాహనదారులు, తొమ్మిదికార్లు, నాలుగు ఆటోలు, లారీడ్రైవర్ మద్యం తాగి వాహనం నడుపుతున్నట్లు గుర్తించారు. వాహనాలను స్వాధీనం చేసుకొని ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. పోలీస్ కమిషనర్ ముందుగానే స్పష్టమైన ఆదేశాలు జారీచేసినా, న్యూఇయర్ వేడుకల్లో ఎప్పటిలానే యువత ఉత్సాహం వెల్లి విరిసింది. పోలీస్‌తనిఖీల్లో పట్టుబడిన మందుబాబులను మంగళవారం కోర్టులో హాజరు పరచనున్నారు.

గాంధీ విగ్రహం ధ్వంసం

- కూసుమంచిలో గుర్తుతెలియని వ్యక్తుల దుశ్చర్య



ధ్వంసమైన విగ్రహం

కూసుమంచి, జనవరి 1: ఖమ్మం జిల్లా కూసుమంచి ఉన్నత పాఠశాలలో గాంధీ విగ్రహాన్ని గుర్తు తెలియని దుండగులు ఆదివారం రాత్రి ధ్వంసం చేశారు. వాసవీక్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఈ విగ్రహం ముఖభాగాన్ని, కాళ్లను, కర్రను ధ్వంసం చేశారు. సోమవారం ఆర్యవైశ్యసంఘం, వాసవీక్లబ్ బాధ్యులు విగ్రహాన్ని సందర్శించారు. జాతిపిత విగ్రహాన్ని ధ్వంసం చేయటాన్ని తీవ్రంగా ఖండించారు. రెండేళ్లక్రితం పాఠశాల యాజమాన్యం అభ్యర్థనమేరకు, పిల్లలకు స్ఫూర్తిని కలిగించేందుకు విగ్రహాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఆరు నెలల క్రితం జీళ్లచెరువు ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన విగ్రహాన్నిసైతం ధ్వంసం చేశారని, ఇప్పుడు కూసుమంచిలో దుశ్చర్యలకు పాల్పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. కావాలనే ధ్వంసానికి పాల్పడుతున్నారని అనుమానాలు వ్యక్తం చేశారు. ఈ ఘటనపై కూసుమంచి ఎస్ఐ రఘును కలిసి ఫిర్యాదు చేశారు. నిందితులను శిక్షించాలని కోరారు. ఫిర్యాదు చసినవారిలో ఆర్యవైశ్యసంఘం అధ్యక్షులు సీహెచ్.కృష్ణారావు, వాసవీక్లబ్ అధ్యక్షుడు అర్వపల్లి సత్యనారాయణ, రీజియన్ ఛైర్మన్ కొత్తూరు కిషోర్, జిల్లా నాయకులు బోనగిరి రాజేంద్రప్రసాద్, సిరంగి వెంకటేశ్వర్లు, రేపాల శ్యాంసుందర్, కోటేశ్వరరావు తదితరులు ఉన్నారు.

నేడు ఖమ్మంలో వైద్యసేవల బంద్: ఐఎంఏ

ఖమ్మంటౌన్, జనవరి1: జాతీయ మెడికల్ కౌన్సిల్ ఏర్పాటుకు వ్యతిరేకంగా మంగళవారం ఉదయం 6 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు వైద్యసేవలు నిలిపివేస్తున్నట్టు ఐఎంఏ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు డా. బి. శ్రీనివాసరావు, పి. సంధ్యారాణి, ఖమ్మం అధ్యక్ష, కార్యదర్శులు డా. శ్రీకళ, రెహానాబేగం ఒక ప్రకటనలో తెలిపారు. ఎన్ఎంసీలో వైద్యులకు స్థానం కల్పించలేదని, దీనివల్ల పేద ప్రజలకు వైద్యం అందదని వారు పేర్కొన్నారు. వైద్యం ఖరీదైనదిగా మారుతుందని, బిల్లులు ఉపసంహరించుకోవాలని కోరుతూ మంగళవారం బ్లాక్‌డేగా పరిగణిస్తున్నట్లు చెప్పారు. అత్యవసర సేవలను మాత్రమే వైద్యులు చూస్తారని ఐఎంఎ నేతలు పేర్కొన్నారు.

రైలుకింద పడి వ్యక్తి దుర్మరణం

ఎర్రుపాలెం, జనవరి 1: ప్రమాదవశాత్తూ రైలు కింద పడి ఓ వ్యక్తి మృతిచెందాడు. ఈ సంఘటన సోమవారం ఖమ్మజిల్లా రేమిడిచర్ల సమీపంలోని రైల్వేట్రాక్‌పై జరిగింది. కృష్ణాజిల్లా వీరులపాడు మండలం పెద్దపురం గ్రామానికి చెందిన యల్లాపి వెంకట్రావ్(52) రైలుపట్టాలు దాటుతున్నాడు. ఈక్రమంలో విజయవాడ నుంచి సికింద్రాబాద్ వెళ్లే రైలు ఢీకొట్టంతో మృతి చెందాడు. రైల్వే పోలీసులు కేసు నమోదు చేశారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

సత్తుపల్లి రూరల్, జనవరి1: ఆగిఉన్న లారీని ఢీకొట్టి, ద్విచక్ర వాహనదారుడు మృతి చెందాడు. ఈ ఘటన ఖమ్మం జిల్లా సత్తుపల్లి శివారులో ఆదివారం అర్థరాత్రి జరిగింది. పెనుబల్లి వైపు నుంచి సత్తుపల్లి ద్విచక్రవాహనంపై వస్తున్న ఉల్లిబోయిన సత్యనారాయణ(27) కిష్టారం సమీపంలోని వై.జంక్షన్ వద్ద లారీని ఢీ కొట్టాడు. తలకు తీవ్ర గాయాలు కావడంతో సత్తుపల్లి ప్రభుత్వాసుపత్రికి తరలించారు.అనంతరం ఖమ్మం తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి చెందాడు. మృతుడికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. మృతుడు పెనుబల్లి మండలం గొల్లగూడేనికి చెందిన వాడిగా గుర్తించారు. నూతనసంవత్సర సందర్భంగా సత్తుపల్లి వైపు వస్తున్నట్లు తెలుస్తోంది.

ఇరువర్గాల పరస్పర దాడులు

ఖమ్మం క్రైం, జనవరి 1: ఫ్యాక్షనిస్టులను తలపించేలా ఖమ్మంలోని రోటరీ నగర్ ప్రాంతంలో రెండు వర్గాలు ఘర్షణకు దిగాయి. కర్రలు, రాళ్లతో పరస్పర దాడులకు పాల్పడ్డారు. ఈ హఠాత్పరిమాణానికి స్థానికులు తీవ్ర భయాందోళనలకు గురయ్యారు. నగరంలో 144 సెక్షన్ అమలులో ఉన్నప్పటికీ, రెండు గ్రూపులు ఇలా బహిరంగంగా పరస్పర దాడులకు దిగటం గమనార్హం. ఈ ఘర్షణలకు దారి తీసిన కారణం తెలియాల్సి ఉంది. ఈ గొడవపై పోలీస్ స్టేషన్‌లో ఎటువంటి కేసు నమోదు కాక పోవటం గమనార్హం.

గుర్తు తెలియని వ్యక్తి మృతి



గుర్తుతెలియని మృతదేహం

ఇల్లెందుటౌన్, జనవరి1: ఇల్లెందు కొత్తబస్టాండ్ వద్ద గుర్తుతెలియని వ్యక్తి సోమవారం మృతిచెందాడు. బస్టాండ్‌లోని గుండాల వెళ్లే ప్లాట్‌ఫాంవద్ద మృతి చెందినట్లు ఎస్ఐ కొమిరెల్లి తెలిపారు. మృతుడు యాచకుడని, ఆచూకీ తెలిసినవారు ఇల్లెందు పోలీస్‌స్టేషన్‌లో సంప్రదించాలని పేర్కొన్నారు. ఆయన గడలలుంగీ, గీతలచొక్క ధరించి ఉన్నాడని తెలిపారు.

చికిత్స పొందుతూ మహిళ మృతి

అశ్వారావుపేట టౌన్, జనవరి 1: చికిత్స పొందుతూమహిళ సోమవారం మృతి చెందింది. అశ్వారావుపటే దొంతికుంట గ్రామానికి చెందిన ముళ్ళగిరి సుభద్ర (20) గతనెల 23న ఇంటి వద్ద చలి మంట వేస్తుండగా, నిప్పంటుకుని తీవ్రంగా గాయపడింది స్పందించిన కుటుంబ సభ్యులు చికిత్స కోసం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అనంతరం పరిస్థితి విషమంగా ఉండటంతో వరంగల్ ఏరియా ఆసుపత్రికి తీసుకెళ్లారు. అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందింది. సమాచారం తెలుసుకున్న ఏఎస్సై శంకర్ వరంగల్ వెళ్లి పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని అశ్వారావుపేటకు తీసుకొచ్చారు.

నా భర్తను ఎస్ఐ చితకబాదారు

- ఐదు నెలల పసిపాప కిందపడినా జాలి చూపలేదు
- భద్రాచలం ఎస్ఐ కరుణాకర్‌పై ఎస్పీకి ఫిర్యాదు చేసినమహిళ



బాధితుడు రామకృష్ణ

భద్రాచలం,జనవరి1: తన భర్తను భద్రాచలం పట్టణ ఎస్ఐ కరుణాకర్ కర్రలతో చితకబాదారని భద్రాచలానికి చెందిన వల్లభనేని భవాని ఎస్పీ అంబర్‌కిషోర్‌ఝాకు సోమవారం ఫిర్యాదు చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఈ వివరాలు వెల్లడించారు. ఆదివారం అర్ధరాత్రి సాయిబాబా గుడి వెనుక రోడ్డులో మా ఇంటి వద్ద నూతన సంవత్సర వేడుకలు జరుపుకుంటున్నామని చెప్పారు. ఈ సమయంలో పోలీసు వాహనంలోని కానిస్టేబుల్ మా ఇంటికి వచ్చి వచ్చారని, నా భర్త రామకృష్ణను స్టేషన్‌కు రావాలని కోరారని చెప్పారు. రేపు వచ్చి కలుస్తానని ఆయన బదులిచ్చాని పేర్కొన్నారన్నారు. విషయం తెలుసుకున్న ఎస్ఐ కరుణాకర్ ఇంటికి వచ్చి నా భర్త కాలర్ పట్టుకొని కొట్టారన్నారు. కానిస్టేబుల్ నెట్టివేయడంతో తన చేతిలో ఉన్న ఐదునెలల పసికందు సైతం కింద పడిపోయిందని కన్నీటిపర్యంతమైంది. తరువాత తన భర్త తన్నుకుంటూ జీపు ఎక్కించి స్టేషన్‌కు తీసుకెళ్లారని పేర్కొన్నారు. అనంతరం భర్తను చూసేందుకు పోలీసు స్టేషన్‌కు వెళ్లగా నీ భర్తను రేపు కోర్టుకు పంపిస్తామని పోలీసులు తెలిపినట్లు ఆమె పేర్కొంది. దీనిపై ఎస్పీ అంబర్ కిషోర్‌ఝాకు ఫిర్యాదు చేసినట్లు పేర్కొన్నారు.

దురుసుగా ప్రవర్తించారు భద్రాచలం ఎస్ఐ కరుణకర్

కానిస్టేబుల్ విధి నిర్వహణలో ఉండగా ఆటంకం కల్పించారు. అసభ్యంగా దూషిస్తూ, దురుసుగా ప్రవర్తించి దాడిచేశారు.రామకృష్ణను స్టేషన్‌కు తరలించి, అరెస్టు చేశాం.

(Dwaraka) https://t.me/telugudailynews

(Dwaraka) https://t.me/telugudailynews

దినఫలాలు

అదృష్టసంఖ్యలు : 2, 4, 9


మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): రియల్ ఎస్టేట్, గృహనిర్మాణ రంగాల వారు పెద్దల సహకారంతో సత్ఫలితాలు సాధిస్తారు. కుటుంబ పెద్దల విషయంలో శుభపరిణామాలు సంభవం. బదిలీలు, మార్పులకు ప్రోత్సాహకరం.


వృషభరాశి: (ఏప్రిల్21-మే20): విద్యార్థులు పట్టుదలతో వ్యవహరించి లక్ష్యాలు సాధిస్తారు. కాంట్రాక్టులు, అగ్రిమెంట్లు, ఏజెన్సీలు, రవాణా రంగాల వారికి శుభప్రదం. కొత్త ఆలోచనలు స్ఫురిస్తాయి. చర్యలు, మెయిల్స్ ఉల్లాసం కలిగిస్తాయి.


మిథునరాశి: (మే21-జూన్21): వడ్డీలు, అడ్వాన్సులు, పారితోషికాలు అందుకుంటారు. ఆర్థిక పరిస్థితి ప్రోత్సాహకరంగా ఉంటుంది. అవసరానికి డబ్బు సర్దుబాటవుతుంది. పెట్టుబడులు లాభిస్తాయి. విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు.


కర్కాటకరాశి: (జూన్22-జూలై23): కొత్త పరిచయాలు ఏర్పడతాయి. జనసంబంధాలు విస్తరించుకునేందుకు ప్రయత్నిస్తారు. సంకల్పం నెరవేరుతుంది. భాగస్వామ్యాలపై కీలక నిర్ణయాలు తీసుకుంటారు. శ్రీవారు, శ్రీమతి గురించి ఆలోచిస్తారు.



సింహరాశి: (జూలై24-ఆగస్టు23): ఆరోగ్యంపై దృష్టి సారిస్తారు. ఆస్పత్రులు సందర్శిస్తారు. విందు వినోదాల్లో పాల్గొంటారు. రాజకీయ, సినీ, ఆధ్యాత్మిక, సేవా రంగాల వారు కొత్త ప్రాజెక్టులు చేపడతారు. గతం నెమరు వేసుకుంటారు.


కన్యారాశి: (ఆగస్టు24-సెప్టెంబర్23): షాపింగ్, సమావేశాలు, బృందకార్యక్రమాలు ఉల్లాసం కలిగిస్తాయి. ఆర్థిక పరిస్థితి ప్రోత్సాహకరం. పెట్టుబడులు లాభిస్తాయి. ప్రేమానుబంధాలు బలపతాయి. మ్యూచువల్ ఫండ్స్, బ్యాంకు లావాదేవీలకు అనుకూలం.


తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): వృత్తి, వ్యాపారాల్లో మార్పులు ఉల్లాసం కలిగిస్తాయి. లక్ష్య సాధనలో పైఅధికారులు, ప్రముఖులు సహకరిస్తారు. గౌరవ పదవులు అందుకుంటారు. కుటుంబ వ్యవహారాలు ఉల్లాసం కలిగిస్తాయి.


వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): టీచర్లు, రిప్రజెంటేటివ్‌లు, రవాణా రంగాలకు చెందిన వారికి ప్రోత్సాహకరం. దూరంలో ఉన్న వ్యక్తుల నుంచి కీలక సమాచారం లభిస్తుంది. సోదరీ సోదరుల విషయాల్లో శుభపరిణామాలు సంభవం.


ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): పెట్టుబడులు లాభిస్తాయి. రుణాలు, అడ్వాన్సుల కోసం చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. వాయిదాలపై విలువైన వస్తువులు సమకూర్చుకుంటారు. ఆర్థిక విషయాల్లో గత అనుభవం తోడ్పడుతుంది. దాన ధర్మాలకు వెచ్చిస్తారు.


మకరరాశి(డిసెంబర్22-జనవరి21): శ్రీవారు, శ్రీమతి విషయాల్లో శుభపరిణామాలు సంభవం. ప్రత్యర్థులపై విజయం సాధిస్తారు. స్పెక్యులేషన్లు లాభిస్తాయి. బంధుమిత్రులతో ఉల్లాసంగా గడుపుతారు. సంకల్పం నెరవేరుతుంది.


కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): వైద్యం, పరిశ్రమలు, వ్యవసాయం, హోటల్ రంగాల వారు గత అనుభవంతో లక్ష్యాలు సాధిస్తారు. విందు వినోదాలు, పర్యటనలు సాంత్వన కలిగిస్తాయి. యోగ ధ్యానాలపై దృష్టి సారిస్తారు.


మీనరాశి: (ఫిబ్రవరి19మార్చి20): చిన్నారులు, ప్రియతముల కోసం విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు. ఆర్థిక పరిస్థితి ప్రోత్సాహకరంగా ఉంటుంది. విద్యా సంస్థలతో పనులు పూర్తవుతాయి. ప్రేమానుబంధాలు బలపడతాయి.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

ఆలయ సమాచారం..



● భద్రాచలం రామయ్య

తెల్లవారుజామున 4.30 నుంచి 5.30 వరకు, ఉదయం 7 గంటల నుంచి 1గంట వరకు, మధ్యాహ్నం 3 నుంచి 8.30 వరకు సర్వదర్శనం.

కాటేజీ/సదనం	మొత్తం	ఖాళీలు
కాటేజీలు	26	08
వందగదుల సదనం	62	23
శ్రీరామ సదనం	18	06
టీటీడీ సదనం	26	11
సౌమిత్రి సదనం	30	08

సంప్రదించండి..
దేవస్థానం కేంద్రీయ విచారణ కార్యాలయం : 08743-232467, 7660007671

నిత్య సేవలు ఇలా..

- తెల్లవారుజామున 4.30కి సుప్రభాతసేవ.
- 5.30 నుంచి 7గంటల వరకు బాలభోగం, నివేదన సేవాకాలం.
- ఉదయం 8.30 గంటల నుంచి 9.30 గంటల వరకు సహస్రనామార్చన.
- 8.30 నుంచి 11.30 వరకు, 12.30 నుంచి 1గంట వరకు, 3 నుంచి 8 గంటల వరకు మూల వరుల వద్ద అర్చన.
- 9.30 నుంచి మధ్యాహ్నం 11.30 వరకు నిత్య కల్యాణం.
- 11.30 నుంచి 12గంటల వరకు రాజభోగం.
- మధ్యాహ్నం 1 గంట నుంచి 3 గంటల వరకు ఆలయ తలుపులు మూస్తారు.
- రాత్రి 7గంటల నుంచి 8 వరకు దర్బారు సేవ.
- 8.30 నుంచి 9 గంటల వరకు నివేద బోగం అనంతరం పవళింపు సేవ. ఆ తర్వాత ఆలయం తలుపులు మూస్తారు.

ప్రత్యేక దర్శనం టిక్కెట్టు ధర ఒకటికి : రూ.20



● జమలాపురం వెంకన్న

కాటేజీ/సదనం	మొత్తం	ఖాళీలు
టీటీడీ సత్రం	12	00
సీహెచ్‌ఎన్‌ఎన్	10	06

నిత్య పూజలు

- తెల్లవారుజామున 4.30గంటలకు ఆలయాన్ని తెరుస్తారు.
- 5గంటలకు తీర్థబిందెలు తెచ్చే కార్యక్రమం.
- 6.30కి మంగళహారతి, మంత్రపుష్పం సమర్పణ.
- ఉదయం 7.00గంటలకు బాలభోగ నివేదన.
- 7.10 నుంచి 12గంటల వరకు సర్వదర్శనం, ఆర్జిత సేవలు.
- 10.30 గంటలకు స్వామివారి నిత్య కల్యాణం.
- సాయంత్రం 3గంటల నుంచి తిరిగి ఆర్జిత సేవలు.

సంప్రదించాల్సిన నెం: 08749-279855 ● ఈవో రమణమూర్తి: 9491000705 ● ప్రధానార్చకుడు ఉప్పల శ్రీనివాసశర్మ : 9989507300

అభివృద్ధిలో వివక్షకు తావులేదు

- ప్రజలు మెచ్చే రీతిలోనే పాలన
- సంక్షేమ రాష్ట్రంగా తెలంగాణ ముందుకు
- ప్రతీఒక్కరు తలెత్తుకునేలా ప్రగతి
- ఆర్‌అండ్‌బీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు
- ఖమ్మం టీఆర్‌ఎస్ భవన్ ప్రారంభం
- రాష్ట్రంలో హైదరాబాదు తర్వాత ఇక్కడే సొంత భవనం




కార్యాలయ ప్రారంభానికి హాజరైన పార్టీ కార్యకర్తలు, నాయకులు



మాట్లాడుతున్న మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

(ఆంధ్రజ్యోతిప్రతినిధి - ఖమ్మం)
ప్రజాసంక్షేమమే లక్ష్యంగా తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి సాగుతోందని, ఇందులో ఎక్కడ వివక్షకు తావులేదని రోడ్లు భవనాల శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు. అభివృద్ధిలో వివక్ష చూపే ప్రసక్తే లేదని, లబ్ధిదారుల ఎంపిక అధికార యంత్రాంగమే చూసుకుంటుందని స్పష్టం చేశారు. అభివృద్ధితో ప్రజా మన్ననలు పొంది పార్టీని మరింత ముందుకు తీసుకెళ్లాలని నాయకులు, కార్యకర్తలకు సూచించారు. ఖమ్మం జిల్లా కేంద్రంలోని ఎన్‌ఎస్‌పీ రోడ్డులో నూతనంగా నిర్మించిన పార్టీ నూతన కార్యాలయ శాశ్వత భవనాన్ని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ఉమ్మడి ఖమ్మం జిల్లాకు చెందిన ప్రజాపతినిధులు, పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. పార్టీ కార్యాలయం ప్రారంభించిన అనంతరం టీఆర్‌ఎస్ జిల్లా కో-ఆర్డినేటర్ ఐడీసీ చైర్మన్ బుడాన్‌బేగ్ అధ్యక్షతన జరిగిన సభలో మంత్రి తుమ్మల మాట్లాడుతూ అబివృద్ధి ప్రజాసంక్షేమమే లక్ష్యంగా ముఖ్యమంత్రి కేసీఆర్ సారథ్యలో రాష్ట్రం అభివృద్ధిలో పరుగులు తీస్తోందని పేర్కొన్నారు. పార్టీలకు అతీతంగా ప్రజాసంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నామని, ఏ పార్టీవారైనా తెలంగాణ బిడ్డగా గౌరవించి వారి సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. అభివృద్ధిలో వివక్ష చూపే ప్రసక్తే లేదన్నారు. మూడనరేళ్లలో ముఖ్యమంత్రి కేసీఆర్ నామినేటెడ్ పదవులన్నీ ఉద్యమ నాయకులకు అందించారని తెలిపారు. పార్టీ ప్రారంభం నుంచి పనిచేసిన వారికి తగిన గుర్తింపు ఉంటుందని, కొత్తగా చేరిన వారికి, ఇకపై వచ్చే వారికి పార్టీలో సముచిత స్థానం కల్పిస్తామని మంత్రి హామీ ఇచ్చారు. మిషన్ భగీరథ, డబుల్‌బెడ్‌రూం ఇళ్లు, సాగునీటి ప్రాజెక్టులతో ఇతర రాష్ట్రాలకు దీటుగా పేదరిక నిర్మూలనే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. లబ్ధిదారుల ఎంపికలో నాయకులు, ప్రజాప్రతినిధులు సిఫార్స్ చేస్తే మిగిలిన వారు ప్రభుత్వానికి, పార్టీకి వ్యతిరేకంగా ఉంటారని, ఆ ప్రభావం పార్టీ, ప్రభుత్వంపైనా పడుతుందన్నారు. ఇక పార్టీని బలోపేతం చేసేందుకు విస్తృత కార్యక్రమాలు చేపడుతున్నామని, ఖమ్మంలో నిర్మించినట్లే అన్ని జిల్లాల్లోనూ పార్టీకి శాశ్వత కార్యాలయాల నిర్మాణం చేపడతామన్నారు. ఏ ఎన్నికలు వచ్చినా రెండు జిల్లాల్లో గులాబీ జెండా రెపరెపలాడుతోందని, కార్యకర్తలు, నాయకులు మరింత పట్టుదలతో పనిచేయాలని సూచించారు. ఉద్యమంలో పనిచేసిన వారికి తగిన గుర్తింపు ఉంటుందని, శాసనసభ్యులు వారి జాబితా ఇవ్వాలని కోరారు. అభివృద్ధితో పాటు పార్టీ పురోభివృద్ధిలోనూ ఉమ్మడి ఖమ్మం జిల్లా నెంబర్-1గా నిలవాలని కోరారు.

పార్టీని క్షేత్రస్థాయినుంచి పటిష్ఠం చేయాలి

ఎమ్మెల్యేలు

ఖమ్మం ఎమ్మెల్యే పువ్వాడ అజయ్‌కుమార్ మాట్లాడుతూ పార్టీని క్షేత్రస్థాయి నుంచి పటిష్టం చేయాల్సిన అవసరం ఉందని, మంత్రి తుమ్మల సారథ్యంలో జిల్లాను టీఆర్‌ఎస్‌కు కంచుకోటగా తీర్చిదిద్దుతామన్నారు. మంత్రి పర్యవేక్షణలో నూతన జిల్లా కార్యాలయ భవన నిర్మాణం చేసుకోవడం గర్వించదగ్గ విషయమన్నారు. కొత్త కార్యాలయం ఏర్పాటు ద్వారా రాష్ట్రానికి ఖమ్మం జిల్లా ఆదర్శంగా నిలించిదన్నారు. ఎమ్మెల్యే జలగం వెంకట్రావు మాట్లాడుతూ భద్రాద్రి-కొత్తగూడెం జిల్లాలో కూడా పార్టీ నూతన కార్యాలయం ఆరు నెలల్లో నిర్మిస్తామని తెలిపారు. వైరా ఎమ్మెల్యే మదన్‌లాల్ మాట్లాడుతూ అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా పార్టీ విస్తరణకు మంత్రి తుమ్మల జిల్లాను ముందుకు తీసుకెళుతున్నారని పేర్కొన్నారు. అశ్వారావుపేట ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వరర్లు, పార్టీ జిల్లా కో-ఆర్డినేటర్ బేగ్‌తో పాటు పార్టీ రాష్ట్ర నాయకులు నూకల నరేశ్‌రెడ్డి, తక్కిలపల్లి రవీందర్‌రావు, తెల్లం వెంకట్రావు, ఎమ్మెల్సీలు పల్లా రాజేశ్వర్‌రెడ్డి, బాలసాని లక్ష్మీనారాయణ, జడ్పీ చైర్‌పర్సన్ గడిపల్లి కవిత, కార్పొరేషన్ చైర్మన్‌లు కొండబాల కోటేశ్వరరావు, ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ పిడమర్తి రవి, డీడీసీబీ చైర్మన్ మువ్వా విజయ్‌బాబు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గ్రంథాలయ చైర్మన్ దిండిగల రాజేందర్, మేయర్ డాక్టర్ పాపాలాల్, టీఆర్‌ఎస్ నాయకులు తళ్లూరి వెంకటేశ్వరరావు మాట్లాడారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యేలు అజయ్‌కుమార్, వెంకట్రావ్, తాటి వెంకటేశ్వర్లు, మదన్‌లాల్   డీసీసీబీ చైర్మన్

Jitu Rai is associated with which sports?

General Awareness



A.Ravi Prakash Reddy
Senior Faculty

1. **The 105th Indian Science Congress (18-22 March 2018) will be held in…**
   1) Jammu 2) Mumbai 3) Mysore 4) Tirupati 5) Imphal
2. **The 78th session of Indian History Congress (28-30 December 2017) was held in…**
   1) S.V.University, Tirupati
   2) Osmania University, Hyderabad
   3) Jadavpur University, Kolkata
   4) Anna University, Chennai
   5) None of the above
3. **Who has won the World Rapid Chess Championship-2017 by defeating Russia's Vladimir Fedoseev in Riyadh, Saudi Arabia on December 28, 2017?**
   1) Magnus Carlsen
   2) Vladimir Kramnik
   3) Fabiano Caruana
   4) Viswanathan Anand
   5) None of the above
4. **Who is the new President of Liberia?**
   1) Ellen Johnson Sirleaf
   2) George Weah
   3) Emmerson Mnangagwa
   4) Muhammadu Buhari
   5) Jacob Zuma
5. **Who is the Deputy Chief Minister of Gujarat?**
   1) Manish Sisodia
   2) Nirmal Kumar Singh
   3) Sushil Kumar Modi
   4) Keshav Prasad Maurya
   5) Nitinbhai Patel
6. **Name the founder and executive chairman of the world Economic Forum (WEF)?**
   1) Antonio Guterres
   2) Jim Yong Kim
   3) Christine Lagarde
   4) Roberto Azevedo
   5) Klaus Schwab
7. **Which of the following state got the maximum compensation to make up for revenue loss on account of Goods and Service Tax (GST) implementation?**
   1) Andhra Pradesh 2) Telangana 3) Karnataka 4) Tamil Nadu 5) Kerala
8. **Real Madrid player Cristiano Ronaldo has bagged the Globe Soccer's Best Player for the second year in a row. He hails from which country?**
   1) Switzerland 2) Argentina 3) Brazil 4) Portugal 5) Germany
9. **Who has been named PETA's Person of the Year by animal rights organization People for Ethical Treatment of Animals?**
   1) Priyanka Chopra
   2) Deepika Padukone
   3) Anushka Sharma
   4) Parineeti Chopra
   5) None of the above
10. **25th National Children's Science Congress (27-31 December 2017) was held in…**
    1) Ahmedabad, Gujarat
    2) Mumbai, Maharashtra
    3) Jaipur, Rajasthan
    4) Bhopal, Madhya Pradesh
    5) None of the above
11. **Who is the next Secretary General of Amnesty International and will succeed Salil Shetty, who currently serves as Secretary General since 2010?**
    1) Kumi Naidoo (South Africa)
    2) Takehiko Nakao (Japan)
    3) Jin Liqun (china)
    4) K.V.Kamath (India)
    5) None of the above
12. **Who is the new President of the Indian Council of Cultural Relations (ICCR)?**
    1) Vinay Sahasrabuddhe
    2) Banwarilal Purohit 3) Vajubhai Vala
    4) P. Sathasivam 5) C.Vidyasagar Rao
13. **Jitu Rai is associated with which sports?**
    1) Badminton 2) Hockey 3) Cricket
    4) Tennis 5) None of the above
14. **Which of the following countries is NOT a member countries of BIMSTEC?**
    1) India 2) Nepal 3) China
    4) Myanmar 5) Bhutan
15. **Who was appointed as Joint Secretary in Prime Minister's Economic Advisory Council (PMEAC)?**
    1) Bibek Debroy 2) Rajiv Kumar
    3) N.K.Singh 4) Sumita Misra
    5) None of these

FOR ALL COMPETITIVE EXAMS



16. **Which of the following country is the biggest producer, as well as the largest consumer and importer of pulses?**
    1) China 2) India 3) Brazil
    4) Russia 5) None of the above
17. **Who is Jai Ram Thakur?**
    1) The Chief Minister of Gujarat
    2) The Chief Minister of Jharkhand
    3) The Chief Minister of Haryana
    4) The Chief Minister of Assam
    5) The Chief Minister of Himachal Pradesh
18. **Who is the author book "Age of Anger: A History of the Present"?**
    1) Salman Rushdie 2) Arundhati Roy
    3) Vikram Seth 4) Pankaj Mishra
    5) None of the above
19. **Which of the following is NOT one of the official languages of United Nations?**
    1) English 2) Chinese 3) Hindi
    4) French 5) Russian
20. **In OPEC, E stands for…**
    1) Economic 2) Energy 3) Exporting
    4) Essential 5) None of the above
21. **Which country uses "Baht" as its currency?**
    1) Japan 2) Thailand 3) South Korea
    4) Malaysia 5) None of the above
22. **Which of the following is related to Chess?**
    1) ATP Rankings 2) FIFA Rankings
    3) ICC Rankings 4) FIDE Rankings
    5) None of the above
23. **Who is Thomas Bach?**
    1) The President of ICC
    2) The President of FIFA
    3) The President of IOC
    4) The President of FIH
    5) The President of FIDE
24. **Find the incorrect pair?**
    (International Organization and Head Quarters)
    1) UNICEF : New York
    2) UNESCO : Paris
    3) UNCTAD : Geneva
    4) UNEP : Nairobi
    5) UNIDO : Brussels
25. **The World Inequality Report 2018 published by**
    1) World Economic Forum
    2) International Monetary Fund
    3) World Bank Group
    4) World Inequality Lab
    5) None of the above
26. **Who is the new Director General of Police of Andhra Pradesh?**
    1) J.V.Ramudu
    2) N.Sambasiva Rao
    3) Dr M.Malakondaiah
    4) R.P.Thakur 5) None of the above
27. **Keoladeo National Park is located in which state?**
    1) Gujarat 2) Rajasthan
    3) Madhya Pradesh 4) Karnataka
    5) None of these
28. **Find the incorrect one?**
    1) National Doctors Day : July 1
    2) National Teachers Day : September 5
    3) National Engineers Day : September 15
    4) National Farmers Day : December 23
    5) National Voters Day : January 26
29. **National Democratic Alliance (NDA) was founded in**
    1) 1998 2) 1999 3) 2000
    4) 2001 5) None of these
30. **Audrey Azoulay (France) is the Director General of …**
    1) United Nations Development Programme (UNDP)
    2) United Nations Environment Programme (UNEP)
    3) United Nations Childrens' Fund (UNICEF)
    4) United Nations Industrial Development Organization (UNIDO)
    5) United Nations Educational, Scientific and Cultural Organization (UNESCO)
31. **National Dairy Research Institute (NDRI) is located in which state?**
    1) Uttar Pradesh 2) Gujarat
    3) Haryana 4) Madhya Pradesh
    5) None of these
32. **Which of the following is not a capital city of a country?**
    1) Buenos Aires 2) Rio de Janeiro
    3) Santiago 4) Caracas 5) Havana
33. **The world's tallest and longest glass bridge has opened in which country?**
    1) Russia 2) China 3) Japan
    4) Brazil 5) None of the above
34. **The National Association of Software and Services Companies (NASSCOM) is a trade association of Indian Information Technology(IT) and Business Process Outsourcing (BPO) industry. The Headquarters of NASSCOM is in…**
    1) New Delhi 2) Mumbai 3) Kolkata
    4) Chennai 5) Bengaluru
35. **Which of the following is NOT an Indian Private Sector Bank?**
    1) Yes Bank 2) Bandhan Bank
    3) IDFC Bank
    4) DBS Bank
    5) DCB Bank
36. **Which state became the first state in the country to offer free power to farmers 24 hours a day?**
    1) Andhra Pradesh
    2) Tamil Nadu
    3) Kerala
    4) Karnataka 5) Telangana
37. **Which of the following organization published the 'Crime in India 2016' report?**
    1) Central Bureau of Investigation (CBI)
    2) Central Industrial Security Force (CISF)
    3) National Crime Records Bureau (NCRB)
    4) National Investigation Agency (NIA)
    5) None of the above
38. **Jayant Rikhye is the CEO of…**
    1) HSBC India
    2) Citigroup India
    3) Standard Chartered India
    4) BNP Paribas India
    5) None of the above
39. **The current member countries of World Trade Organization (WTO)?**
    1) 193 2) 189 3) 168 4) 164
    5) None of these
40. **Winter Olympic Games 2018 will be held in**
    1) Vancouver, Canada
    2) Sochi, Russia
    3) Pyeongchang, South Koprea
    4) Tokyo, Japan
    5) None of the above

Answers

1) 5	9) 3	17) 5	25) 4	33) 2
2) 3	10) 1	18) 4	26) 3	34) 1
3) 4	11) 1	19) 3	27) 2	35) 4
4) 2	12) 1	20) 3	28) 5	36) 5
5) 5	13) 5	21) 2	29) 1	37) 3
6) 5	14) 3	22) 4	30) 5	38) 1
7) 3	15) 4	23) 3	31) 3	39) 4
8) 4	16) 2	24) 5	32) 2	40) 3

స్కాలర్‌షిప్స్

న్యూఢిల్లీలోని సెంటర్ ఫర్ కల్చరల్ రీసోర్సెస్ & ట్రైనింగ్ స్కాలర్‌షిప్స్ కోసం దరఖాస్తులు కోరుతోంది.

కల్చరల్ టాలెంట్ సెర్చ్ స్కాలర్‌షిప్ స్కీమ్-2018

స్కాలర్‌షిప్స్ సంఖ్య: 650

జనరల్ స్కాలర్‌షిప్స్: 375, ట్రెడిషనల్ ఆర్టిస్ట్ ఫ్యామిలీస్: 125, ట్రైబల్ కల్చర్/ ఎస్టీ స్టూడెంట్స్: 100, డిఫరెంట్లీ ఏబుల్డ్: 20, క్రియేటివ్ రైటింగ్/లిటరసీ ఆర్ట్స్: 30

స్కాలర్‌షిప్: సంవత్సరానికి రూ.3,600. ప్రత్యేక శిక్షణ ట్యూషన్ ఫీజుల కింద సంవత్సరానికి రూ.9,000 రీయింబర్స్ చేసుకోవచ్చు.

విభాగాలు: మ్యూజిక్, డాన్స్, డ్రామా, పెయింటింగ్, స్కల్ప్చర్, క్రాఫ్ట్స్, లిటరరీ ఆర్ట్స్ ....

దరఖాస్తు విధానం: ఆఫ్‌లైన్

చివరి తేదీ: 2018 జనవరి 31

ఉచిత దరఖాస్తు ఫారం, ఇతర వివరాలకు: CCRT Regional Centre, Opp CII, New Google Office, Madhapur to Kondapur Main Road, Madhapur, Hyderabad - 500084

చిరునామా: Centre For Cultural Resources And Training, Plot No. 15 A, Sector - 7, Dwarka, New Delhi - 110075

వెబ్‌సైట్: www.ccrtindia.gov.in

(Dwaraka) https://t.me/telugudailynews

(Dwaraka) https://t.me/telugudailynews

జనాభా సిద్ధాంతాలు - భారతదేశ జనాభా

పోటీ పరీక్షల ప్రత్యేకం - ఇండియన్ ఎకానమి



సందీప్ కంభంపాటి
డైరెక్టర్,
డైమెన్షన్స్ కోచింగ్
సెంటర్, గుంటూరు.

జనాభాకు సంబంధించిన సిద్ధాంతాలపై చర్చ అతి పురాతనమైనది. ప్రాచీన తత్వవేత్తలైన కన్‌ఫ్యూషియస్, కౌటిల్యుడు, ప్లేటో, నవీన ఆర్థికవేత్తలైన ఆడమ్ స్మిత్, డేవిడ్ రికార్డో కూడా తమ రచనల్లో జనాభా గురించి ప్రత్యక్షంగానో, పరోక్షంగానో ప్రస్తావించారు. కౌటిల్యుడు తన అర్ధశాస్త్రంలో 'అధిక జనాభా రాజకీయ, ఆర్థిక, సైనిక శక్తికి నాంది' అని పేర్కొన్నారు. కన్‌ఫ్యూషియస్ మాత్రం జనాభా, పర్యావరణానికి మధ్య సమతౌల్యం ఉండాలని సూచించారు. అతడే మొట్టమొదటిసారి Optimum Population ప్రస్తావన తెచ్చారు. ప్లేటో కూడా జనాభా పెరుగుదలపై నియంత్రణ ఉండాలని తెలిపారు. జనాభా సిద్ధాంతానికి ఒక పరిపూర్ణత తెచ్చింది మాత్రం థామస్ రాబర్ట్ మాల్థస్. ఆయన 1798లో Principle of Population అనే వ్యాసంలో జనాభా ప్రతి 25 సంవత్సరాలకు ఒకసారి రెట్టింపు అవుతుందని, తద్వారా ఆహార భద్రత విషయంలో సమస్యలు తలెత్తుతాయని పేర్కొన్నారు. మాల్థస్ ప్రకారం జనాభా గుణశ్రేణిలో పెరుగుతుంటే, ఆహార సరఫరా మాత్రం అంకశ్రేణిలో పెరుగుతుందని తద్వారా తీవ్రమైన కరువుకాటకాలు సంభవించడం ద్వారా జనాభా తగ్గి తిరిగి జనాభాకి, పర్యావరణానికి మధ్య సమతౌల్యం ఏర్పడుతుంది. ఆయన తన వ్యాసంలో జనాభా నియంత్రణకు బ్రహ్మచర్యం, ఆలస్యంగా వివాహం చేసుకోవడం వంటి పద్ధతులను సూచించాడు. తరవాతికాలంలో ఆర్థికవేత్తలు మాల్థస్ సిద్ధాంతాలను తీవ్రంగా వ్యతిరేకించారు. వారిలో కార్ల్‌మార్క్స్ ఒకరు. మార్క్స్ ప్రకారం ఆర్థిక సమ పంపిణీ జరగకపోవడం వల్ల కరువుకాటకాలు ఉద్భవిస్తాయని, ఆధిక జనాభా వల్ల కాదని పేర్కొన్నారు. అయితే జె.ఎస్.మిల్, కీన్స్‌లు మాత్రం మాల్థస్‌ను సమర్థించారు.

Demographic Transition Theory

ఈ పదాన్ని మొదటిసారిగా వారిన్ థామ్సన్, ఫ్రాంక్ నోట్‌స్టిన్ ప్రయోగించారు. ఈ సిద్ధాంతం ప్రకారం ఒక దేశంలో జనాభా మొదటి దశలో జనన, మరణ రేటు అధికంగా ఉండి జనాభా పెరుగుదల శాతం తక్కువగా ఉంటుంది. రెండో దశలో జననరేటు పెరుగుతున్నప్పటికీ వైద్య రంగంలో వస్తున్న మార్పుల వల్ల మరణాల రేటు తగ్గుతుంది. దీంతో జనాభా విస్ఫోటనం జరుగుతుంది. మూడో దశలో అక్షరాస్యులైన జనాభా పెరుగుదల వల్ల



జనన రేటు కూడా తగ్గుతుంది. దీంతో జనాభా వృద్ధిరేటు ఒక సమతౌల్యం పొందుతుంది.

భారతదేశ జనాభా

జనాభపరంగా భారతదేశం ప్రపంచంలో రెండో స్థానంలో ఉంది 2016-17 అంచనాల ప్రకారం భారతదేశ జనాభా సుమారు 132 కోట్లు. 2016 అంచనాల ప్రకారం భారతదేశంలో జననరేటు 19.3 కాగా, మరణరేటు 7.3, 2009 అంచనాల ప్రకారం ఆయుర్దాయం 68.89 సంవత్సరాలు, ఇందులో పురుషుల ఆయుర్దాయం సగటున 67.46 సంవత్సరాలు, మహిళల్లో 72.61 సంవత్సరాలు. 2016 అంచనాల ప్రకారం శిశు మరణరేటు ప్రతి వెయ్యి జననాల్లో 41 మరణాలుగా నమోదయ్యాయి. 2009 అంచనాల ప్రకారం 63.6% జనాభా 15-64 సంవత్సరాల మధ్య వయసున్నవారు. 1998లో భారత జనాభా 100 కోట్లకు చేరుకుంది. కొన్ని అంచనాల ప్రకారం 2022 నాటికి భారత్ జనాభాలో చైనాను మించవచ్చు. 2050 నాటికి భారతదేశ జనాభా 170 కోట్లకు చేరవచ్చు. 2020 నాటికి సగటు భారతీయుడి వయసు 29 సంవత్సరాలని అంచనా. అదే చైనాలో 37, జపాన్‌లో 48 సంవత్సరాలు.

భారతదేశ జన గణన

1871 నుంచి ప్రారంభించి 2011 మధ్య 15 సార్లు భారతదేశంలో జన గణన నిర్వహించారు. దీన్ని కేంద్ర హోం మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో Registrar General and Census Commissioner నిర్వహిస్తుంది. ఇందుకోసం Census of India చట్టం చేశారు. 1921 సంవత్సరాన్ని భారతదేశ జనాభా లెక్కల్లో 'The year of great divide' అంటారు. ఆ సంవత్సరంలోనే మొదటిగా మరణాల రేటు తగ్గి జనాభా పెరుగుదల రేటు విస్ఫోటన స్థాయికి చేరుకుంది. 1961-81 మధ్య భారతదేశ జనాభా వృద్ధి రేటు అత్యధికంగా సంవత్సరానికి 2.2%గా నమోదయింది. 2011 జన గణనలో మొదటిసారి బయోమెట్రిక్ విధానాన్ని ప్రవేశపెట్టారు. ఈ జన గణనకు సుమారుగా రూ.2200 కోట్లు ఖర్చు అయింది. 1931 తరవాత మొదటిసారి 2011 జనగణనలో కుల ప్రస్తావన చోటు చేసుకుంది. 2011 గణనలో మొదటిసారి హిజ్రాలను కూడా గణించారు. భారత్‌లో 68.84% ప్రజలు గ్రామీణ ప్రాంతాల్లో, మిగిలినవారు పట్టణాల్లో నివసిస్తున్నారు. మతపరమైన గణాంకాన్ని పరిశీలిస్తే హిందువులు 79.80%, ముస్లింలు 14.23%, క్రైస్తవులు 2.30% ఉన్నారు. 2011లోనే మొదటిసారి ఏ మతం కాదు అనే ఒకకొత్త అంశాన్ని చేర్చారు.

- భారతదేశ అక్షరాస్యత - 74.04%
- పురుషుల అక్షరాస్యత శాతం - 82.14%
- మహిళల అక్షరాస్యత శాతం - 65.46%
- అక్షరాస్యతలో మొదటి స్థానంలో నిలిచిన రాష్ట్రం - కేరళ
- అక్షరాస్యతలో చివరి స్థానంలో నిలిచిన రాష్ట్రం - బీహార్
- అత్యధిక జనాభా కలిగిన రాష్ట్రం - ఉత్తరప్రదేశ్
- అత్యల్ప జనాభా కలిగిన రాష్ట్రం - సిక్కిం
- భారతదేశ జనసాంద్రత ప్రతి చదరపు కిలోమీటర్‌కు - 382 మంది.
- జనసాంద్రతలో మొదటి స్థానంలో నిలిచిన రాష్ట్రం - బీహార్(చదరపు కిలోమీటర్‌కు 1102 మంది)
- జనసాంద్రతలో చివరి స్థానంలో నిలిచిన రాష్ట్రం - అరుణాచల్ ప్రదేశ్ (చదరపు కి.మీటర్‌కు 17 మంది)
- లింగ నిష్పత్తి - ప్రతి 1000 మంది పురుషులకు 943 మంది స్త్రీలు
- లింగ నిష్పత్తిలో మొదటి స్థానంలో నిలిచిన రాష్ట్రం - కేరళ(ప్రతి 1000 మంది పురుషులకు 1084 మంది స్త్రీలు), చివరి స్థానంలో నిలిచిన రాష్ట్రం - హర్యాన(ప్రతి 1000 మంది పురుషులకు 879 మంది స్త్రీలు)

స్వాతంత్ర్యానంతరం విద్యా కమిషన్లు

టిఆర్‌టి - 2017

పర్‌స్పెక్టివ్స్ ఇన్ ఎడ్యుకేషన్

ఈశ్వరీభాయి పటేల్ కమిటీ

1977లో జనతా ప్రభుత్వం గుజరాత్ విశ్వవిద్యాలయ వైస్ చాన్సలర్ అయిన ఈశ్వర్‌భాయ్ పటేల్ కమిటీని నియమించింది. ఈ కమిటీ అధ్యక్షతన సెకండరీ స్థాయి విద్యాకోర్సులు, సిలబస్, పాఠ్యపుస్తకాలు సమీక్షించారు.

కమిటీ ముఖ్య సిఫారసులు

- విద్యను నియత, అనియత విధానాల ద్వారా అందించాలి
- విద్యార్థుల వ్యక్తిగత అవసరాలు తీరే విధంగా పాఠ్యప్రణాళికను రూపొందించాలి.
- పాఠ్యప్రణాళిక స్థానిక పరిస్థితుల ప్రకారం తయారు చేయాలి
- మౌళిక పాఠ్యప్రణాళిక కనిష్ఠంగా ఉండాలి
- పని విద్యకు ముఖ్యస్థానం ఉండేలా కొఠారి కమిషన్ సహితం ఆమోదించిన గాంధీజీ రూపొందించిన విద్యా సూత్రాలకు విద్యా విధానంలో ముఖ్య స్థానం కల్పించాలి.
- పిల్లలకు తరగతి గది ఒక్కటే అభ్యసనాధారం కాకూడదు. విద్యా కార్యక్రమాలను పిల్లలు అనేక మార్గాల ద్వారా విషయాలను నేర్చుకునేలా రూపొందించాలి
- సమాజోపయోగ ఉత్పాదక కార్యక్రమాన్ని అమలు చేయాలి
- మాధ్యమిక దశలో SUPW కార్యక్రమాన్ని పటిష్ఠంగా అమలు చేయడానికి ఎన్‌సిఇఆర్‌టి ఫ్రేమ్ వర్క్ సిఫారసు చేసినట్లు వారానికి 3 గంటలు కాకుండా 6 గంటలు కేటాయించాలి.
- విద్యా స్వరూపం ఇలా ఉండాలి
  1) ప్రాథమిక తరగతులు 1 నుంచి 4/5 వరకు
  2) ప్రాథమికోన్నత తరగతులు 4/5 నుంచి 7/8 వరకు
  3) మాధ్యమిక తరగతులు 8/9 నుంచి 10 వరకు
- 1 నుంచి 4/5 తరగతి వరకు టైంటేబుల్ ధృడంగా ఉండనక్కరలేదు
- ఉపాధ్యాయులకు మార్గదర్శక పుస్తకాలను, బోధనోపకరణాలను ఇవ్వాలి
- 1 నుంచి 4/5 తరగతి వరకు హోం వర్క్‌ను నిషేధించాలి.
- విద్యార్థుల్లో స్వీయ అధ్యయన అలవాటును అభివృద్ధి చేయాలి
- స్థానిక అవసరాలకనుగుణంగా పాఠశాల సమయాలను నిర్ణయించాలి
- ఉపాధ్యాయుల లభ్యత, పిల్లల అవసరాలను, ప్రయోగశాల సౌకర్యాలు, ఇతర పరికరాల లభ్యతను బట్టి లెక్కలు, సైన్స్ కోర్సులను రూపొందించాలి
- అలా కానప్పుడు ఈ సబ్జెక్టులకు ప్రత్యామ్నాయ కోర్సులను రూపొందించాలి.
- అనేక సబ్జెక్టులు కలిసి ఉండటం వల్ల 'సోషల్ స్టడీస్' అధ్యయనం భారంగా తయారైంది. అందుకని దీన్ని చరిత్ర, పౌర శాస్త్రం, భౌగోళిక శాస్త్రం, సబ్జెక్టు అంశాలతోనే తయారు చేయాలి. వాణిజ్యశాస్త్రం మనోవిజ్ఞాన శాస్త్రం సబ్జెక్టు అంశాలను ఇందులో చేర్చకూడదు.
- బోధన పరికరాలను తయారు చేయడంపై ఎన్‌సిఇఆర్‌టి దృష్టి సారించాలి. రాష్ట్ర ప్రభుత్వాలకు పరీక్ష బోర్డులకు, పాఠశాలలకు, ఇతర విద్యాసంస్థలకు ఈ పరికరాలను స్వీకరించి వాటిని తమ అవసరాలకు అనుగుణంగా మార్పు చేసుకునే స్వేచ్ఛను ఇవ్వాలి.
- బడిమానివేసిన పిల్లలు మళ్లీ బడిలో చేరేందుకు ఉపయోగపడే బహుళ ప్రవేశ విధానాన్ని అమలు చేయాలి.
- ప్రాంతాల వారీ అవసరాలు గుర్తించి అదనంగా ఉపాధ్యాయులను నియమించాలి.

మాల్కం ఆదిశేషయ్య కమిటీ

ఈ కమిటీని 1977లో నియమించారు. అధ్యక్షుడిగా మాల్కం ఆదిశేషయ్య వ్యవహరించారు. 1978లో నివేదికను సమర్పించారు. దాని పేరు లెర్నింగ్-టు-డు.

కమిటీ ముఖ్య సిఫారసులు

ఉన్నత మాధ్యమిక విద్యా స్థాయి(+2స్టేజి)లో రెండు విధాల విద్యా ప్రణాళికలుండాలి. అవి..

1. సాధారణ విద్యా ప్రణాళిక(General education spetrum)
2. ఔద్యోగిక విద్యా ప్రణాళిక(Vocationalised spetrum)

సాధారణ విద్యా ప్రణాళికలో 15 శాతం సమయాన్ని ఒక భాషాధ్యయనానికి, 15 శాతం సమయాన్ని ప్రతి ఒక్కరు తప్పని సరిగా పాల్గొనే SUPW(Socially Useful Productive Work) ప్రణాళికలో కార్యక్రమానికి కేటాయించాలి.

8 70 శాతం సమయాన్ని సాధారణ విద్యా ప్రణాళికలో ఎలక్టివ్స్‌కు కేటాయించాలి. మొత్తం 16 ఎలక్టివ్స్ ఉంటాయి.

8 ఔద్యోగిక లేదా వృత్తి విద్యా ప్రణాళికలో కోర్సు నిర్వహణ ఈ కింది విధంగా ఉంటుంది.

1. ఒక భాషను/అధ్యయనం చేసేలా 15 శాతం సమయాన్ని భాషాధ్యాయనానికి కేటాయించాలి.
2. 15 శాతం సమయాన్ని ప్రతి విద్యార్థి జనరల్ ఫౌండేషన్ కోర్సుకు వెచ్చించాలి
3. 70 శాతం సమయాన్ని వొకేషనల్ ఎలక్టివ్స్‌కు కేటాయించాలి. వొకేషనల్ ఎలక్టివ్స్‌లో రెండు రకాల కోర్సులుంటాయి. అవి
   1) వ్యవసాయ సంబంధిత వొకేషనల్ ఎలక్టివ్స్
   2) వ్యవసాయేతర సంబంధిత వొకేషనల్ ఎలక్టివ్స్

8 ఉన్నత మాధ్యమిక పాఠశాల అధికారులు అప్పుడప్పుడు ఈ కార్యక్రమాలను సమీక్షిస్తుండాలి.

8 ఈ దశలో విద్యానిర్వహణను సాధారణ విద్యా ప్రణాళికగా, ఔద్యోగిక విద్యా ప్రణాళికగా విభజించడం అనేది ధృడంగా ఉండకూడదు.

8 ఎలక్టివ్స్‌ను అందించే స్కూళ్లు మూడు రకాలు...

1. సాధారణ విద్యా ప్రణాళికను అమలు చేసే స్కూళ్లు
2. ఔద్యోగిక విద్యా ప్రణాళికను అమలు చేసే స్కూళ్లు
3. రెండు ప్రణాళికలను అమలు చేసే స్కూళ్లు

8 వృత్తి విద్యా కోర్సులను నిర్ణయించి వాటిని నిర్వహించే పాఠశాలలను గుర్తించడానికి వొకేషన్ సర్వేలను చేపట్టాలి.

8 మంచి సౌకర్యాలు ఉన్న ప్రస్తుత వృత్తి/సాంకేతిక పాఠశాలలో డబుల్ షిఫ్ట్‌లను నిర్వహించడం ద్వారా, డిమాండ్‌ను బట్టి ఐటిఐ, పాలిటెక్నిక్‌లలో అదనపు కోర్సులను నిర్వహించడం ద్వారా ఉన్న సౌకర్యాలనే ఉపయోగించి వృత్తి విద్యను అమలు చేయవచ్చు.

8 గ్రామీణ ప్రాంతాల్లో వృత్తి విద్యావకాశాలు దాదాపు లేకపోవడం వల్ల కొత్త స్కూళ్లను నిర్మించి అవసరమైన సౌకర్యాలను కల్పించాలి.

8 3,4 స్కూళ్లకు కలిపి ఒక కౌన్సెలింగ్, ప్లేస్‌మెంట్ అధికారిని నియమించాలి

8 +2 స్థాయిలో వృత్తివిద్య అమలుకు విశ్వవిద్యాలయాలు వృత్తి పూర్వక, వృత్యంతర ఉపాధ్యాయ విద్యా కార్యక్రమాన్ని నిర్వహించాలి.

8 పాఠ్య ప్రణాళికను, పాఠ్యపుస్తకాలను నిపుణులైన విద్యావంతులు రూపొందించాలి

8 ఔద్యోగిక ఉన్నత మాధ్యమిక విద్యాస్థాయిని పూర్తిచేసిన వారికి అప్రెంటిస్‌షిప్ కార్యక్రమాన్ని నిర్వహించాలి. ప్రభుత్వం ఉద్యోగవకాశాల్లో వీరికి ప్రాధాన్యం ఇవ్వాలి.

8 ఈ స్థాయిలో వృత్తి విద్యా కార్యక్రమాల సమన్వయానికి, సహకారానికి, మూల్యాంకనానికి జాతీయ స్థాయిలో జాతీయవృత్తి విద్యా కౌన్సెల్‌ను, రాష్ట్ర స్థాయిలో వృత్తి విద్యా కౌన్సెల్‌ను ఏర్పాటు చేయాలి.



తీగల జాన్‌రెడ్డి
సీనియర్ ఫ్యాకల్టీ

వృద్ధులు, పిల్లలకు దుస్తుల పంపిణీ

మధిర, జనవరి 1: నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని రాయపట్నం చర్చిలో సోమవారం వృద్ధులు, పిల్లలకు చీరెలు, దుస్తులు పంపిణీ చేశారు. గొల్లమందల చెన్నారావు, ఎన్.కృష్ణ, పీడీ గోపి ఆధ్వర్యంలో తమ సొంతఖర్చులతో అనాథలైన వృద్ధులు, పిల్లలకు దుస్తులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు స్థానికులు పాల్గొన్నారు.



ఉత్సాహంగా నూతన సంవత్సర వేడుకలు

- అర్ధరాత్రి వరకు యువత కేరింతలు
- ఆలయాల్లో ప్రత్యేక పూజలు
- కేక్ కటింగ్‌లు, మిఠాయిల పంపిణీ



జమలాపురం ఆలయంలో పోటెత్తిన భక్తులు

ఎర్రుపాలెం, జనవరి 1: మండల వ్యాప్తంగా సోమవారం నూతన సంవత్సర వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. మండలపరిధిలోని జమలాపురం శ్రీ వేంకటేశ్వరస్వామి దేవాలయంలో నూతన సంవత్సరం కావడంతో భక్తులు భారీగా తరలివచ్చి ప్రత్యేక పూజలుచేశారు. ఆలయంలో ఎటుచూసినా భక్తుల కోలాహలం కనిపించింది. అనంతరం భక్తులకు అన్నదానం నిర్వహించారు. ఈవో ఏవీ రమణమూర్తి, చైర్మన్ ఉప్పల శివరాంప్రసాద్, ప్రధాన అర్చకుడు ఉప్పల శ్రీనివాస్‌శర్మ, ఆలయసిబ్బంది విజయకుమారి, సో మయ్య, ఆంజనేయులు ఆలయంలో ఏర్పాట్లను పర్యవేక్షించా రు. ఈకార్యక్రమంలో మూల్పూరి శ్రీనివాసరావు, తుళ్లూరి కోటేశ్వరరావు, తుళ్లూరి నిర్మల పాల్గొన్నారు. మధిర సీఐ శ్రీధర్ నేతృత్వంలో ఎస్ఐ జె.ఆంజనేయులు, పోలీసు సిబ్బంది బందోబస్తు నిర్వహించారు.

సబ్‌జైలులో నూతన సంవత్సర వేడుకల

మధిర, జనవరి 1: మధిర సబ్‌జైలులో నూతన సంవత్సర వేడుకలను జైలర్ రాజ్‌కుమార్ ఆధ్వర్యంలో ఖైదీలతో కలిసి జరుపుకున్నారు. ఈసందర్భంగా ఖైదీలు నూతన సంవత్సరంలో సత్‌ప్రవర్తన కలిగివుండాలని, నేరప్రవృత్తిని వీడాలని సూచించారు. క్రీస్తుబోధనలను వినిపించి మంచి నడవడిక అలవరుచుకోవాలని బోధించారు. ఈసందర్భంగా ఖైదీలు పాటలుపాడి అలరించారు. ఖైదీలకు స్వీట్లు పంపిణీచేశారు. ఈ కార్యక్రమంలో చర్చి పాస్టర్‌లు జి.పాల్‌శ్రీనివాసరావు, జి.జాన్‌ప్రసాద్, కె.రాజు, లంకా కొండయ్య, జి.రాజేష్ పాల్గొన్నారు.

మున్సిఫ్‌కోర్టులో నూతన సంవత్సర వేడుకలు

మధిర మున్సిఫ్‌కోర్టులో న్యాయమూర్తులు, న్యాయవాదులు నూతన సంవత్సర వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. కోర్టు ఆవరణంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో మెజిస్ట్రేట్ రాజేష్ కేక్ కట్‌చేసి వేడుకలను ప్రారంభించారు. పలువురు న్యాయవాదులు, న్యాయమూర్తులు పరస్పరం కేక్‌ను తినిపించుకొని నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈకార్యక్రమంలో బార్ అధ్యక్షుడు వాసంశెట్టి కోటేశ్వరరావు, సీనియర్ న్యాయవాదులు దేవరపల్లి సుబ్రహ్మణ్యం, సి.గోపాల్, ఈవీ.ప్రభాకర్, జగన్మోహన్‌రావు, నంబూరి జనార్ధన్‌రావు, అవ్వా విజయలక్ష్మీ, కోట జ్ఞానేష్, చావలి రామరాజు, రమణ, జింకల రమేష్ పాల్గొన్నారు.

వాకర్స్‌క్లబ్ ఆధ్వర్యంలో

కలయిక వాకర్స్‌క్లబ్ ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా వాసవీక్లబ్ జోన్ చైర్మన్ ఇరుకుళ్ల సురేష్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో మధిర సీఐ శ్రీధర్ కేక్ కట్‌చేసి నూతన సంవత్సర వేడుకలను ప్రారంభించారు. ఈకార్యక్రమంలో పలువురు స్థానిక ప్రజలు, వాసవీక్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

పేదలకు చీరల పంపిణీ

కృష్ణాపురం చర్చిలో సోమవారం పేద మహిళలకు భరత్ విద్యాసంస్థల డైరెక్టర్ శీలం వెంకటరెడ్డి ఆధ్వర్యంలో చీరలను పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో పాస్టర్ శ్యామ్, కొంగల కోటేశ్వరరావు, కె.రవీందర్‌రెడ్డి, స్థానికులు పాల్గొన్నారు.

వంగవీడులో జడ్పీటీసీ సభ్యురాలు మూడ్ ప్రియాంక ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలను ఆదివారం రాత్రి ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా పేదలకు దుస్తులను పంపిణీచేశారు. గ్రామస్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమంలో డాక్టర్ రవిచంద్ పాల్గొన్నారు.

బోనకల్‌లో: మండలంలోని న్యూఇయర్ వేడుకలను సోమవారం ప్రజలు ఆనందోత్సాలతో జరుపుకున్నారు. దేవాలయాలకు వెళ్లి ప్రత్యేక పూజాకార్యక్రమాలను నిర్వహించారు. కేక్‌లు కట్ చేశారు. మహళలు ఇంటి ఎదుట అందమైన ముగ్గులు వేశారు. యువకులు కొత్త సంవత్సర వేడుకలలో బాగంగా గ్రామాలలోని పురవీధులలో హంగామా చేశారు.

చింతకానిలో: మండలంలో అన్నిగ్రామాలలో కొత్త సంవత్సర వేడుకులను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అన్నిగ్రామాలలో యువత ఆదివారం అర్ధరాత్రి వరకు సౌండ్ సిస్టంలను ఏర్పాటుచేసి నృత్యాలు చేశారు. ఉత్సహంగా కేరింతలతో యువత కొత్త సంవత్సరానికి ఘనస్వాగతం పలికారు. కేక్‌కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు.



క్యూలైన్లలో వేచివున్న భక్తులు



దుస్తులు అందజేస్తున్న జడ్పీటీసీ సభ్యుడు ప్రియాంక



మెజిస్ట్రేట్‌కు కేక్ తినిపిస్తున్న బార్ అధ్యక్షుడు



వాసవీక్లబ్ ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలు



మహిళలకు చీరలు పంపిణీ చేస్తున్న శీలం వెంకటరెడ్డి

వెంకటాపురం శివాలయంలో హనుమాన్ చాలీసా పూజలు



చాలీసా పారాయణం చేస్తున్న దృశ్యం

ఎర్రుపాలెం, జనవరి 1: మండలపరిధిలోని వెంకటాపురం గ్రామంలోని శివాలయంలో సోమవారం హనుమాన్ చాలీసా పారాయణ పూజలు నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి, అమ్మవార్లకు ప్రత్యేక పూజలుచేసి హనుమాన్ చాలీసా పారాయణం చేశారు. అలాగే శ్రీసీతారామాంజనేయ భక్తభజనబృందంచే భజన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఆలయకమిటీ సభ్యులు యరమల శేషిరెడ్డి, వేముల వెంకటేశ్వరరావు, సుధాకర్‌రెడ్డి, కృష్ణారెడ్డి, వెంకటరెడ్డి, జైపాల్‌రెడ్డి, శ్రీనివాసరెడ్డి, కృష్ణారెడ్డి, యలమందయ్య, శ్రీనివాసరావు, అర్చకులు శ్రీనివాస్‌శాస్త్రి పాల్గొన్నారు.

పేదలకు దుస్తుల పంపిణీ

ఎర్రుపాలెం, జనవరి 1: మండల పరిధిలోని మామునూరు గ్రామంలో సర్పంచ్ గూడూరు రమణారెడ్డి పేదలకు దుస్తులు సోమవారం పంపిణీచేశారు. ఈసందర్భంగా జరిగిన సభలో ఎంపీపీ చావా అరుణ మాట్లాడుతూ గ్రామస్థులకు ఎన్నో సేవలు అందిస్తూ మన్ననలు పొందుతున్న రమణారెడ్డిని అభినందించారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ నాయకులు బొమ్మెర రాంమ్మూర్తి, అయిలూరి వెంకటేశ్వరరెడ్డి, చావా రామకృష్ణ, కర్నాటి శ్రీనివాసరెడ్డి, కాలసాని రాంబాబు, ఎంపీటీసీలు శారమ్మ, శీలం అక్కమ్మ, సామునూరి కృష్ణార్జున్‌రాజు, శీలం లక్ష్మి, సర్పంచ్‌లు గుర్రాల విజయ, సంజీవరెడ్డి పాల్గొన్నారు.

నాసిరకంగా 'డబుల్' నిర్మాణాలు

రఘునాథపాలెం, జనవరి1: డబుల్ బెడ్‌రూం ఇళ్లనిర్మాణాలను నాసిరకంగా నిర్మిస్తున్నారని టీ మాస్ బృందం ఆరోపించింది. టీ మాస్ బృందం సోమవారం మండలంలోని శివాయిగూడెం శివారులో నిర్మిస్తున్న డబుల్ ఇళ్ల నిర్మాణ పనులను పరిశీలించారు.

మీ సేవలో 'ఆంధ్రజ్యోతి'

పాఠకులకు 'ఆంధ్రజ్యోతి'ని మరింత చే రువ చేయడానికి స్థానిక విలేకరుల ఫోన్ నంబర్లను ఇస్తున్నాం.. అవినీతి, అక్రమాల సమాచారాన్ని అందించండి. మీ వివరాలు గోప్యంగా ఉంచుతాం

మధిర	9985411342
మధిర టౌన్	9491890567
మధిర రూరల్	9963852263
బోనకల్	9701255161
ఎర్రుపాలెం	9618415904
వైరా	9866316711
చింతకాని	9492104828
ముదిగొండ	9866492332

సినిమాలు

మధిర

• శాంతి	ఎంసీఏ
• శ్రీలక్ష్మి శ్రీనివాస	2 కంట్రీస్
• వాసవి	....

పీఆర్టీయూ ఆధ్వర్యంలో క్యాలెండర్ ఆవిష్కరణ



పీఆర్టీయూ క్యాలెండర్‌లను ఆవిష్కరిస్తున్న ఎంఈవో

మధిర, జనవరి 1: పీఆర్టీయూ ఆధ్వర్యంలో ముద్రించిన 2018 నూతన సంవత్సర క్యాలెండర్‌ను సోమవారం నాయకులు ఆవిష్కరించారు. స్థానిక సంఘ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఎంఈవో వై.ప్రభాకర్, పీఆర్టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.రంగారావు నూతన సంవత్సర కేక్‌ను కట్‌చేసి శుభాకాంక్షలు తెలిపారు. నాయకులు మాట్లాడుతూ నూతన సంవత్సరంలో ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించటంలో పీఆర్టీయూ ముందుంటుందన్నారు. ఈ సమావేశంలో ఆర్.బ్రహ్మారెడ్డి, కె.జయరాజు, షేక్.మదార్, తూమాటి కృష్ణారెడ్డి, ఎల్.అప్పారావు, శాంతబాబు, లక్ష్మీరాజ్యం, గుల్జార్, రామారావు, జమీర్, శర్మ, సునీత పాల్గొన్నారు.

పోలీస్ అధికారికి సేవా పతకం



సీఐ ఏడుకొండలు

బోనకల్, జనవరి 1: మండలంలోని గోవిందాపురం(ఎల్) గ్రామానికి చెందిన వల్లంకొండ ఏడుకొండలు హైదరాబాద్‌లోని ప్రత్యేక పోలీసు విబాగంలో సీఐగా పనిచేస్తున్నారు.. పోలీసుశాఖలో గత 19 సంవత్సరాల నుంచి విశిష్ట సేవలందిస్తున్నందుకుగాను ప్రభుత్వం ఆయన సేవలకు గుర్తింపుగా సేవా పతకాన్ని ప్రకటించడం జరిగింది. నిరుపేద కుటుంబ నేపథ్యం నుంచి కష్టపడి చదివి 1998లో రిజర్వు సబ్‌ఇన్‌స్పెక్టర్‌గా నియమితులయ్యారు. పోలీసుశాఖలో అంకితభావంతో పనిచేసి ఉన్నతాధికారుల నుంచి ప్రశంసలను అందుకోవడంతోపాటు పలు అవార్డులను తీసుకున్నారు. తాజాగా ఆయనకు సేవాపతకం ప్రకటించడంతో మండలప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

పార్టీ బలోపేతానికి అంకితభావంతో పనిచేయాలి



పార్టీ పతాకాన్ని ఆవిష్కరిస్తున్న రామాంజనేయులు

బోనకల్, జనవరి 1: పార్టీ బలోపేతానికి కార్యకర్తలు అంకితభావంతో పని చేయాలని సీపీఐ మండల కార్యదర్శి తోట రామాంజనేయులు సూచించారు. మండలంలోని కలకోట గ్రామంలో సోమవారం కమ్యూనిస్టు పార్టీ 92వ వార్షికోత్సవాల ముగింపు సందర్భంగా ఆయన పార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ పేద ప్రజలకు అండగా ఉండేది కమ్యూనిస్టులు మాత్రమేనని తెలిపారు.పార్టీ కోసం ప్రాణత్యాగం చేసిన కామ్రేడ్ తూము ప్రకాశరావు స్ఫూర్తితో ప్రతి కార్యకర్త, నాయకులు పార్టీ కోసం కష్టపడి పని చేయాలని పేర్కొన్నారు.ప్రజల ఇబ్బందులను గుర్తించి పోరాటాలను ఉధృతం చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు యంగల ఆనందరావు, తోటపల్లి ఏసు, పురుషోత్తం పాల్గొన్నారు.

(Dwaraka) https://t.me/telugudailynews

ప్రజాసంఘాల ఆధ్వర్యంలో జనజాగరణ

వైరా, జనవరి 1: వైరాలో ఆదివారం రాత్రి సీపీఎం అనుబంధ ప్రజాసంఘాల ఆధ్వర్యంలో జనజాగరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. 2017కు వీడ్కోలు చెపుతూ 2018కి స్వాగతం పలుకుతూ జనజాగరణ నిర్వహించారు. ఎంపీపీ బొంతు సమత, సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు బొంతు రాంబాబు, పట్టణ కార్యదర్శి సుంకర సుధాకర్, నాయకులు బోడేపూడి వీరభద్రం, తోట నాగేశ్వరరావు పాల్గొన్నారు.

ఆడబిడ్డలను ఆదుకునేందుకే కళ్యాణలక్ష్మి

8 ఎమ్మెల్యే మదన్‌లాల్ 8 కారేపల్లి, వైరాలో నూతన సంవత్సర కేక్ కట్‌చేసిన ఎమ్మెల్యే

కారేపల్లి, జనవరి 1: ఆడబిడ్డలను అదుకునేందుకే సీఎం కేసీఆర్ కళ్యాణలక్ష్మి పథకం ప్రవేశపెట్టారని ఎమ్మెల్యే మదన్‌లాల్ అన్నారు. సోమవారం తహసీల్దార్ కార్యాలయంలో కళ్యాణలక్ష్మి, షాదిముబారక్ చెక్కులు పంపిణీ చేశారు.ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం పేద ప్రజలకోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెడుతుందన్నారు. వాటిని సద్వినియోగం చేసుకోని లబ్ధి పొందలన్నారు. రైతులకు 24 గంటల పాటు విద్యుత్ సరఫరా చేస్తున్నట్లు తెలిపారు. గోదావరి జలాలతో సాగునీరు అందించనున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో విద్యార్థుల కోసం 580 గురుకులపాఠశాలలు ఏర్పాటు చేసి విద్యార్థులకు కార్పొరేట్ స్థాయిలో విద్యను అందిస్తున్న రాష్ట్రంగా



షాదీముబారక్ చెక్కులను లబ్ధిదారులకు అందజేస్తున్న ఎమ్మెల్యే మదన్‌లాల్



వైరా క్యాంపు కార్యాలయంలో కేక్‌కట్‌చేస్తున్న ఎమ్మెల్యే మదన్‌లాల్

తెలంగాణ ముందంజలో వుందన్నారు. అనంతరం 189 మందికి కోటి,30 లక్షల 87 వేల విలువ గల చెక్కలను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యులు ఉన్నం వీరేందర్, వైస్ ఎంపీపీ ఇమ్మడి రమాదేవి, ఎంపీటీసీ సభ్యురాలు బోడకృష్ణవేణి, సర్పంచ్ మండెపుడిరాణి, ఆర్ఐ ఎర్రయ్య, టీఆర్ఎస్ మండల అధ్యకుడు రావురి శ్రీనివాస్‌రావు, పలువురు సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

క్యాంపు కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు

వైరా, జనవరి 1: వైరాలోని క్యాంపు కార్యాలయంలో సోమవారం ఎమ్మెల్యే మదన్‌లాల్ నూతన సంవత్సర వేడుకలను జ రుపుకున్నారు. కేక్ కట్‌చేసి స్వీట్లు పంపిణీ చే శారు. కారేపల్లి తహసీల్దార్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలోనూ ఎమ్మెల్యే పాల్గొన్నారు.

సంక్షిప్తం

సాయిబాబా మందిరంలో అన్నదానం

వైరా, జనవరి 1: వైరా రిజర్వాయర్ కుడి కాల్వ (గండగలపాడు) సమీపంలోని సాయి బాబా మందిరంలో సోమవారం ఘనంగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. నూతన సంవత్సరం సందర్భంగా ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేశారు. భక్తులు అధిక సంఖ్యలో అన్నప్రసాద కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆలయకమిటీ సభ్యులు ఎంవీఐ రవీందర్, బండారుపల్లి భాస్కర్‌రావు తదితరులు ఈ కార్యక్రమాన్ని పర్యవేక్షించారు.



అన్నదానం నిర్వహిస్తున్న దృశ్యం

జిల్లా కాంగ్రెస్ టాస్క్‌ఫోర్స్ కమిటీ సభ్యుడిగా రంగారావు

వైరా, జనవరి 1: ఖమ్మంజిల్లా కాంగ్రెస్ పార్టీ టాస్క్‌ఫోర్స్ త్రిసభ్య కమిటీలో వైరాకు చెందిన టీపీసీసీ అధికార ప్రతినిధి కట్ల రంగారావును నియమిస్తూ ఏఐసీసీ కార్యదర్శి తెలంగాణ కాంగ్రెస్‌పార్టీ ఇన్‌చార్జి కుంతియా ఉత్తర్వులు జారీచేశారు. ఈ సందర్భంగా వైరాలో కాంగ్రెస్, యువజన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు బైక్ ర్యాలీ నిర్వహించి పాత బస్టాండ్ సెంటర్‌నందు కేక్ కట్‌చేసి కార్యకర్తలకు మిఠాయిలు పంచిపెట్టారు. అనంతరం కట్ల రంగారావు మాట్లాడుతూ కాంగ్రెస్‌పార్టీని బూతుస్థాయి నుంచి నియోజకవర్గస్థాయి వరకు మరింత బలోపేతం చేస్తామని 2019లో రాహుల్‌గాంధీ నాయకత్వంలో దేశంలో, రాష్ట్రంలో కాంగ్రెస్‌పార్టీని అధికారంలోకి తీసుకువచ్చేందుకు కృషిచేస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు చెరుకూరి కిరణ్, నంద్రు నాగరాజు, కట్ల నాగరాజు, రేచర్ల పుల్లయ్య, పానెం భాస్కర్, గుడిమళ్ల రత్తయ్య, ముదిగొండ్ల మహేష్, రేచర్ల రాముడు, గుత్తికొండ వీరబాబు, షేక్.మీరా, రేచర్ల సైదులు, యామాల భాస్కర్, గుత్తికొండ సుదర్శన్, అబ్బూరి కాంతయ్య, కట్ల సంతోష్, శ్రీకాంత్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



ర్యాలీ నిర్వహిస్తున్న రంగారావు అనుచరులు (ఇన్‌సెట్‌లో) రంగారావు

న్యాయం చేయాలని అదివాసీల పోస్టు కార్డు ఉద్యమం



పోస్టుకార్డులు రాస్తున్న ఆదివాసీలు

కారేపల్లి, జనవరి 1: న్యాయం చేయాలని కోరుతూ సుప్రీంకోర్టు న్యాయమూర్తికి అదివాసీలు ఉత్తరాలు రాశారు. సంఘం ఇచ్చిన పిలుపు మేరకు మండలం పరిధిలోని అప్పాయిగూడెంలో సోమవారం వేయి ఉత్తరాలను రాసిపంపించినట్లు మండల నాయకుడు వట్టం నాగేశ్వరరావు అన్నారు. ఈసందర్భంగా నాగేశ్వరరావు మాట్లాడుతూ గిరిజన తెగనుంచి లంబాడాలను తొలగించాలని కోరుతు గతంలో అదివాసీలు కోర్టును ఆశ్రయించామన్నారు. కోర్టు తీర్పు త్వరగా వెల్లడించాలని కోరుతూరాష్ట్ర వ్యాప్తంగా లక్ష పోస్టుకార్డులు న్యామూర్తికి రాయలని నిర్ణయించినట్లు తెలిపారు. అప్పాయిగూడెంలో మొదటి రోజున వేయి కార్డులు రాశామన్నారు. పులసం భద్రయ్య, కుంజ వెంకటి, సంపత్, సత్యం, రామారావు, రాంప్రసాదు, పాపమ్మ, కృష్ణవేణి పాల్గొన్నారు.

నియోజకవర్గంలో నూతన సంవత్సర వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఆదివారం రాత్రి నుంచి మొదలైన నూతన సంవత్సర సంబరాలు సోమవారం సాయంత్రం వరకు కొనసాగాయి. వైరా, కొణిజర్ల, కారేపల్లి, ఏన్కూరులో ఒకరికిఒకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. వివిధసంఘాలు, సంస్థలు, పార్టీల ఆధ్వర్యంలో వేడుకలు జరిగాయి. వైరా, కారేపల్లిలో జరిగిన నూతన సంవత్సర కార్యక్రమంలో ఎమ్మెల్యే మదన్ లాల్ పాల్గొన్నారు. పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.



కేక్‌కట్‌చేస్తున్న ఎంపీపీ, జడ్పీటీసీ



దాగూర్‌లో నూతన సంవత్సర సబురాలు



తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో..



కారేపల్లిలో కేక్‌కట్‌చేస్తున్న ఎమ్మెల్యే





ఏన్కూరులో పూజలు చేస్తున్న భక్తులు, చర్చిలో ప్రార్థనలు చేస్తున్న దృశ్యం



వైరాలో నూతన సంవత్సర వేడుకల్లో ఎస్ఐ

(Dwaraka) https://t.me/telugudailynews

(Dwaraka) https://t.me/telugudailynews

'న్యూజోష్' ఖర్చు.. రూ.15కోట్లు

- జిల్లాలో ఉత్సాహంగా న్యూఇయర్ వేడుకలు
- కేక్ ఖర్చు రూ.కోటిన్నర
- రికార్డు స్థాయిలో మద్యం అమ్మకాలు
- 44 డ్రంకెన్‌డ్రైవ్ కేసుల నమోదు
- ఫలించిన పోలీసుల వ్యూహం


డ్రంకెన్‌డ్రైవ్ పరీక్ష నిర్వహిస్తున్న పోలీసులు

(ఆంధ్రజ్యోతి - ఖమ్మం)

న్యూఇయర్ వస్తుందంటే ప్రపంచ వ్యాప్తంగా సందడి నెలకొంటుంది. అది మనసంస్కృతి కాకపోయినా నగరాలు, పట్టణాలు అని తేడాలేకుండా కొత్త సంవత్సర వేడుకలు కామన్ అయిపోయాయి. అందుకే ఎప్పటికప్పుడు న్యూ ఇయర్ బిజినెస్ పెరుగుతూనే ఉంది. డిసెంబర్ 31 వేడుకలకు సంబంధించి వారం ముందు నుంచే ప్లాన్‌లు వేసుకుని మరీ ఎంజాయ్ చేయడం ప్రస్తుతం యువత నుంచి మొదలుకుని పెద్ద వయస్సు ఉన్న వ్యక్తుల వరకు సర్వసాధారణంగా మారింది. కొత్త సంవత్సరానికి స్వాగతం చెబుతూ పాత సంవత్సరానికి గుడ్‌బై చెప్పేందుకు ఎవరి పరిధిలో వారు సెలబ్రేషన్స్ చేసుకున్నారు. పెద్దస్థాయిలో ఈవెంట్లు నిర్వహించకపోయినప్పటికీ ఎవరికి వారు తమ పరిధిలో మ్యూజిక్, మద్యం, కేకుల కటింగ్, డ్యాన్సులతో వేడుకలు హోరెత్తించారు. రెస్టారెంట్ల నుంచి గల్లీలో బేకరీ, చికెన్ సెంటర్ల వరకు కిక్కిరిసిపోయాయి.

రూ.15కోట్ల పైమాటే..

కొత్తసంవత్సర సంబురంలో జిల్లా వాసులు రికార్డు స్థాయిలో ఖర్చు చేశారు. జనవరి 1కి రెండురోజుల ముందు నుంచే వేడుకలు ప్రారంభం కాగా ఈ రెండు రోజుల పాటుచేసిన ఖర్చు రూ.15కోట్ల పైమాటే అంటున్నారు వ్యాపారులు. సాధారణంగా న్యూ ఇయర్ అంటే టక్కున గుర్తొచ్చేది లిక్కర్ సేల్స్.. జిల్లాలో ఈ ఏడాది మద్యం అమ్మకాలు రికార్డును సృష్టించాయి. డిసెంబరు 30న రూ.6.20కోట్లు, 31న రూ.5.15 కోట్లు అమ్మకాలు జరిగాయి. ఇక కేక్ అమ్మకాలు కూడా బాగానే సాగాయి. జిల్లాలో సుమారు 30స్వీటు దుకాణాలు, బేకరీలు ఉండగా వాటికి తోడు 100కి పైగా చిన్న కేక్ దుకాణాలు ఏర్పాటుచేశారు. ఆయా దుకాణాల్లో సుమారు రూ.1.50కోట్ల అమ్మకాలు సాగాయి. ఇక రెస్టారెంట్లు, చికెన్ దుకాణాల వ్యాపారం, వస్త్ర దుకాణాలు, కొత్త వాహనాల వ్యాపారం కలిపి మరో రూ.2కోట్ల వరకు జరిగినట్లు తెలుస్తోంది.

ఫలించిన పోలీస్ వ్యూహం

న్యూ ఇయర్ వేడుకల్లో జరిగే ప్రమాదాలు, ఘర్షణలను నివారించేందుకు పోలీస్ అధికారులు తీసుకున్న చర్యలు మంచి ఫలితాలను ఇచ్చాయి. గతంలో ఎక్కడో ఒకచోట అవాంఛనీయ సంఘటనలు జరగడం, ఎవరో ఒకరు మృతి చెందడం వంటి విషాద ఘటనలు కనిపించేవి. కానీ ఈ ఏడాది పోలీసులు ముందు నుంచే హెచ్చరికలు జారీ చేయడం, 144సెక్షన్ విధించడం, డ్రంక్ అండ్ డ్రైవ్ టీములను పెంచడంతో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగలేదు. అంతేకాకుండా న్యూఇయర్ అనగానే మద్యం మత్తులో అనేకమంది అర్ధరాత్రి బైక్‌లపై రోడ్లపైకి వస్తారు. కానీ ఈ సారి పోలీసులు అటువంటివారిని సైతం నిలువరించగలిగారు. కాగా డిసెంబరు 31నుంచి పోలీసులు చేపట్టిన స్పెషల్ డ్రైవ్‌లో ఖమ్మం నగరంలో 44డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు చేశారు. వాటిల్లో 30 ద్విచక్రవాహనాలు ఉండగా, ఒక లారీ, తొమ్మిది కార్లు, నాలుగు ఆటోలపై కేసులు నమోదు చేశారు.

డీఆర్‌డీఏ ఉద్యోగుల ఆదర్శం

ఆర్భాటాలకు దూరంగా 'నూతన' వేడుకలు

దివ్యాంగులకు రూ.30వేలు వితరణ


డీఆర్‌డీవోకు పుష్పగుచ్ఛం అందజేస్తున్న దివ్యాంగులు

ఖమ్మంసంక్షేమవిభాగం, జనవరి1: 2018 నూతన సంవత్సరానికి స్వాగతం, 2017కు వీడ్కోలు అంటూ ప్రతి ఒక్కరు కేక్‌లు కట్ చేస్తు, పార్టీలు నిర్వహిస్తు ఉత్సాహంగా నూతన సంవత్సర వేడుకలను జిల్లావ్యాప్తంగా నిర్వహించారు. అయితే జిల్లా గ్రామీణాభివృద్ధిశాఖ అధికారులు, ఉద్యోగులు ఆదర్శవంతంగా నూతన సంవత్సర వేడుకలను జరపాలని నిర్ణయించారు. ఉత్సవాల కోసం ఖర్చు చేయాల్సిన డబ్బులను కనీస సౌకర్యాలులేని దివ్యాంగుల సహాయం కోసం వితరణ చేశారు. వివరాలు ఇలా..

వికాసం కేంద్రాలకు రూ.30వేలు వితరణ

జిల్లాలో తిరుమలాయపాలెం, కూసుమంచి, నేలకొండపల్లి మండలాల్లో దివ్యాంగుల కోసం వికాసం కేంద్రాలను ప్రభుత్వం ఏర్పాటుచేసింది. ఆయా కేంద్రాల్లో శారీరక, మానసిక వైకల్యం, వినికిడి లోపం కలిగిన దివ్యాంగులు 90మంది వరకు ఉన్నారు. అయితే సెర్ప్ ద్వారా పిల్లల రవాణా ఖర్చు, సెంటర్ కార్యకర్త వేతనం, ఆయా వేతనాలను మాత్రమే ప్రభుత్వం మంజూరు చేస్తోంది. దివ్యాంగులకు కావాల్సిన మౌలికసౌకర్యాలు స్కూల్‌బ్యాగ్స్, లంచ్‌బాక్స్‌లు, ప్లేట్లు గ్లాస్‌లు, వాటర్ బాటిల్స్, షూస్, ఫ్యాన్లు, పోల్డర్ వీల్స్, డ్రెసింగ్ టేబుల్స్, కుర్చీలు, స్టాటిక్ సైకిల్, గ్యాస్, సిలెండర్, సీపీ వాకర్, బేడ్‌షీట్లు, కార్పెట్స్, మ్యూజిక్‌సిస్టమ్, యూనిఫామ్స్ మొత్తం. రూ.2.3లక్షల విలువైన వస్తువులు దివ్యాంగులకు అవసరం ఉంది. దీంతో సెర్ప్ ఉద్యోగుల సూచనల మేరకు జిల్లా గ్రామీణాభివృద్ధిశాఖ అధికారులు, ఉద్యోగులు స్పందించారు. వారు నూతన సంవత్సర వేడుకల కోసం సమకూర్చుకున్న డబ్బులతో పాటుగా స్థానికంగా ఉన్న బ్యాంకు సిబ్బంది, టీఎన్‌జీవోస్, ఇతర ఉద్యోగ సంఘాల నాయకుల వద్ద నుంచి రూ.30వేలు డబ్బులు సమకూర్చి జనవరి1న దివ్యాంగులను డీఆర్‌డీఏకు తీసుకొచ్చి డీఆర్‌డీవో మురళీదర్‌రావు, ఏపీడీ ఇందుమతి అధ్వర్యంలో అందజేశారు.

ఎవరిది ఆ పని..?

- వైరా ఏఎంసీ వే బ్రిడ్జి తూకాల్లో అక్రమాలు
- పక్కదారిపట్టిన రేషన్ బియ్యం
- గతనెల 28న తనిఖీల్లో మోసం బహిర్గతం
- కాంటాను సీజ్‌చేసిన తూనికల అధికారి
- దోషి ఎవరనేదానిపై సర్వత్రా చర్చ..
- అక్రమార్కులను శిక్షించాలని డిమాండ్

వైరా, జనవరి 1: వైరా వ్యవసాయ మార్కెట్ కమిటీ(ఏఎంసీ)కు చెందిన వేబ్రిడ్జి తూకాల్లో అక్రమార్కులెవరు? డీలర్ల ఫిర్యాదుతోచేసిన తనిఖీల్లో అక్రమాలు నిర్ధారణ కావడంతో తూనికలు, కొలతల అధికారులు ఈ వేబ్రిడ్జిని సీజ్‌చేసిన విషయం తెలిసిందే.. జాయింట్ కలెక్టర్ వినయ్‌కృష్ణారెడ్డి కూడా అక్కడ జరుగుతున్న తంతుపై ప్రత్యేకంగా దృష్టిసారించారు. అయితే వేబ్రిడ్జి కొలతల్లో అక్రమాలకు పాల్పడింది ఎవరనే విషయమై చర్చోపచర్చలు జరుగుతున్నాయి.

అక్రమార్కులు ఎవరు..?

ప్రతినెలా వందలాది క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని తప్పుడు తూకాలతో కొల్లగొడుతూ అక్రమార్జనకు పాల్పడుతున్న ఇంటి దొంగలపై ఎలాంటి చర్యలు తీసుకోబోతున్నారనే ప్రశ్న తలెత్తుతోంది. రాష్ట్ర గిడ్డంగుల సంస్థ(ఎస్‌డబ్ల్యూసీ), వైరా ఏఎంసీ, పౌరసరఫరాలశాఖ ఎంఎల్ఎస్ పాయింట్ అధికారులు, సిబ్బందిలో ఎవరు ఈ అక్రమాలకు పాల్పడుతున్నారనే అంశాన్ని నిగ్గుతేల్చాల్సి ఉంది. అయితే ఇక్కడ పరిస్థితులను విశ్లేషిస్తున్న వారు మాత్రం ఒకశాఖ వైపే వేలెత్తి చూపిస్తున్నారు. వైరా మార్కెట్‌లో ఎలాంటి క్రయ, విక్రయాలు జరగటం లేదు. ఇక్కడ గోదాంలను ఎస్‌డబ్ల్యూసీ బఫర్ స్టాక్ కోసం వినియోగించుకుంటోంది. అలాగే కొన్ని గోదాంలను పౌరసరఫరాల శాఖ ఎంఎల్ఎస్ పాయింట్‌గా వాడుకుంటోంది. అయితే వైరా ఎంఎల్ఎస్ పాయింట్ పరిధిలోని వైరా, తల్లాడ, కొణిజర్ల మండలాల్లోని 84రేషన్‌షాపులకు ప్రతినెలా 850మెట్రిక్‌టన్నుల బియ్యాన్ని ఎస్‌డబ్ల్యూసీకి చెందిన బఫర్ స్టాకు గోదాంల నుంచే నేరుగా తరలిస్తున్నారు. ఇక్కడ వేబ్రిడ్జి ఎస్‌డబ్ల్యూసీ వారి నిర్వహణలో ఉంది. వారికి సంబంధించిన కార్యాలయం, సిబ్బంది కూడా పనిచేస్తున్నారు. ఎంఎల్ఎస్ పాయింట్ వారు ఎస్‌డబ్ల్యూసీ గోదాముల నుంచి రేషన్‌దుకాణాలకు వెళ్లిన బియ్యం వివరాలను నమోదు చేసుకోవటానికి మాత్రమే పరిమితమయ్యారు. ప్రతినెలా ఈ మూడు మండలాలకు చెందిన రేషన్ బియ్యం నుంచి దాదాపు 25మెట్రిక్ టన్నుల బియ్యం పక్కదారి పడుతున్నట్లు తెలుస్తోంది. ఇంకా లోతుగా వెళితే వైరా ఏఎంసీలోని ఎస్‌డబ్ల్యూసీ గోదాంల నుంచే ఏన్కూరు, కల్లూరుల్లోని పౌరసరఫరాలశాఖ ఎంఎల్ఎస్ పాయింట్లకు కూడా బియ్యాన్ని సరఫరా చేస్తున్నారు. ఈ బియ్యాన్ని కూడా వైరా ఏఎంసీ వేబ్రిడ్జి పైనే తూకం వేస్తున్నారు. ఈ తూకాల్లో కూడా భారీ అక్రమాలు జరిగి ఉంటాయనే విమర్శలున్నాయి. ఒకవేళ వేబ్రిడ్జికి సంబంధించి ఏదైనా మరమ్మతులు చేయాల్సి వస్తే ముందుగా తూనికలు, కొలతలశాఖకు సమాచారమిచ్చి వారి పర్యవేక్షణలో మాత్రమే వాటిని నిర్వహించాలి. అయితే వైరా మార్కెట్ సహాయ కార్యదర్శి రవి ఇన్‌చార్జ్ కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహించిన సమయంలో సంబంధితశాఖ అధికారులకు ఎలాంటి సమాచారాన్ని ఇవ్వకుండా మరమ్మతులు చేయించారు.

బియ్యం తరుగుపై డీలర్ల పిర్యాదు..

గత కొన్నినెలలుగా ఈమూడుమండలాల డీలర్లు తమకు బియ్యం తక్కువగా వస్తున్నాయని పదేపదే చేసిన ఫిర్యాదులతో గతనెల 28న జిల్లా పౌరసరఫరాలశాఖ అధికారి సంధ్యారాణి, తూనికలు, కొలతల అధికారి రవీందర్ ఆకస్మికంగా ఈ వేబ్రిడ్జిని తనిఖీచేశారు. దాంతో అక్రమాలు బయటపడ్డాయి. తమకు కనీస సమాచారం ఇవ్వకుండా వేబ్రిడ్జికి ఎలా మరమ్మతులు చేయించారని తూనికల అధికారి రవీందర్ ఏఎంసీ సహాయ కార్యదర్శి రవిని ప్రశ్నించారు. అయితే సమాచారమివ్వాలనే విషయం తనకు తెలియదని రవి సమాధానమిచ్చాడు. దాంతో ఈవేబ్రిడ్జిని సీజ్‌చేశారు. తమకు సమాచారమివ్వకుండా, అనుమతి లేకుండా మరమ్మతులు చేయించటాన్ని ఆయన తప్పుబట్టారు. దీన్నిబట్టి వేబ్రిడ్జిల్లోని తూకాలపై నిఘా ఉంచాల్సిన అవసరముందని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు. గతనెల 29న రేషన్‌షాపులకు బియ్యంసరఫరా నిలిపివేసి జేసీ వినయ్‌కృష్ణారెడ్డి ఈ మూడుమండలాలకు చెందిన కొంతమంది రేషన్‌డీలర్లు, ఎంఎల్ఎస్‌పాయింట్ అధికారి, డీఎస్‌వోతో సమావేశాన్ని నిర్వహించి పరిస్థితిని సమీక్షించారు. ప్రస్తుతం ప్రైవేట్ వేబ్రిడ్జిపై బియ్యాన్ని కాంటా వేయిస్తున్నారు. ఇదిలా ఉండగా రేషన్ బియ్యాన్ని అక్రమంగా విక్రయిస్తున్న డీలర్లు, ప్రైవేట్ వ్యక్తులపై పీడీయాక్టు, 6ఏతరహా కేసులు నమోదు చేస్తున్న అధికారులు ఇప్పుడు ఈ అక్రమాలకు సంబంధించి ఎలాంటి చర్యలు తీసుకుంటారోనని సర్వత్రా చర్చించుకుంటున్నారు. అసలు అక్రమార్కులెవరనే విషయాన్ని కనిపెడతారా? లేదా? అని అనేకమంది సందేహాలు వ్యక్తం చేస్తున్నారు. అధికారులు ఈ విషయంలో తమ చిత్తశుద్ధిని నిరూపించుకోకపోతే అబాసుపాలవుతారని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు.


సీజ్‌చేసిన వేబ్రిడ్జి

పల్లెపల్లెకు తెలుగుదేశం పరిశీలకుల నియామకం

హైదరాబాద్, జనవరి 1: రాష్ట్రవ్యాప్తంగా ఈనెల 18 నుంచి నిర్వహించే పల్లెపల్లెకు తెలుగుదేశం కార్యక్రమ పర్య వేక్షణకుగాను 17 పార్లమెంట్ నియోజకవర్గాలకు పరిశీలకుల నియామకం జరిగింది. టీడీపీ-టీఎస్ అధ్యక్షుడు ఎల్.రమణ నియమించిన వారి జాబితానుపార్టీ కార్యక్రమాల కమిటీ కన్వీనర్ జి.బుచ్చిలింగం సోమవారం వెల్లడించారు. అలాగే, ప్రతీ రెండు పార్లమెంటు నియోజకవర్గాలకు ఓ నాయకుడిని సమన్వయకర్తగా నియమించారని పేర్కొన్నారు. ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గానికి సామాభూపాల్‌రెడ్డిని పరిశీలకుడిగా నియమించగా... మహబూబాబాద్, ఖమ్మం పార్లమెంటు స్థానాలకు నల్లూరి దుర్గాప్రసాద్‌ను సమన్వయకర్తగా నియమించారు.

నేటినుంచి రాష్ట్రస్థాయి

బాస్కెట్‌బాల్ టోర్నీ


బాస్కెట్‌బాల్ కోర్టును సిద్ధం చేస్తున్న దృశ్యం

ఖమ్మం స్పోర్ట్స్, జనవరి 1: డిస్ట్రిక్ బాస్కెట్‌బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఖమ్మంలో మంగళవారం నుంచి రాష్ట్రస్థాయి బాస్కెట్‌బాల్ టోర్నీ నిర్వహించనున్నారు. నగరంలోని పెవిలియన్ గ్రౌండ్, సర్దార్ పటేల్ స్టేడియంలో సీనియర్ పురుషులు, మహిళలకు వేర్వేరుగా ఈ పోటీలు జరగనున్నాయి. టోర్నీకి రాష్ట్రంలోని పాత పదిజిల్లాల నుంచి జట్లు హాజరవుతున్నట్లు బాస్కెట్‌బాల్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి ఎంవీ.రమణ యాదవ్ తెలిపారు. పోటీలో పాల్గొన డానికి వచ్చే క్రీడాకారులకు, కోచ్‌లు, మేనేజర్లకు భోజనవసతి ఏర్పాట్లుచేసినట్టు తెలిపారు.

తేట తెలుగు

కనికరం = దయ

జిత్తు = మాయ

అర్కుడు = సూర్యుడు

మదం = గర్వం


పదవృత్తం

పదాల ఆధారంగా వృత్తాన్ని తెలుగులో పూరించండి

1.మురళి 4. క్షామం

2. నివాసం 5. తటాకం

3. అప్పు 6. భారం



పద్యం

తప్పులెన్నువారు తండోప తండంబు
లుర్విజనులకెల్ల నుండు తప్పు
తప్పులెన్నువారు తమతప్పు లెరుగరు
విశ్వదాభిరామ వినుర వేమ

భావం: ఎదుటివారిలో తప్పులు వెతికేవారు కోకొల్లలు. కానీ వారు తమ తప్పును మాత్రం గ్రహించలేరు.

చుక్కలు కలపండి





అది అంతు చిక్కని రహస్యం. ఆ బావిలో నుంచి నీరు ఊటలా వస్తూనే ఉంటుంది. ఆ నీటిని కొలిస్తే సెకనుకు 640 లీటర్ల నీరు ఉబికి వస్తున్నట్లుగా తేలింది. జాకబ్స్ వెల్‌గా పిలిచే ఈ బావి టెక్సాస్‌లో ఉంది.

ఆ బావి... ఓ రహస్యం

ఆ బావి ఉండేది నాలుగు మీటర్ల వ్యాసార్థమే. అయితే ఏం? అందులో నుంచి నిమిషానికి కొన్ని వేల గ్యాలన్ల నీరు బయటకు వస్తూనే ఉంటుంది. ఇందులో నీరు స్వచ్ఛంగా, చల్లగా ఉంటుంది. థ్రిల్‌ను కోరుకునే వారు ఇక్కడికి వచ్చి డైవింగ్ చేస్తుంటారు. సూర్యకిరణాలు పడుతున్నప్పుడు బావిలో నీరు స్వచ్ఛంగా మెరిసిపోతూ ఉంటుంది. ఈ బావిని 1850లో గుర్తించారు. ఇప్పుడిది ప్రముఖ పర్యాటక ప్రదేశంగా పేరొందింది. చిన్నా పెద్దా తేడా లేకుండా అందరూ ఇక్కడ ఈత కొట్టడానికి వస్తుంటారు.



గుహల్లో మర్మం

బావి లోతెంత? నీళ్లు ఎక్కడి నుంచి వస్తున్నాయి? ఈ రహస్యాలను ఛేదించాలని కొంత మంది గజ ఈతగాళ్లు(డైవర్లు) ప్రయత్నించారు. కానీ ఆ ప్రయత్నంలో వాళ్ల ప్రాణాలు కోల్పోయారు. రహస్యం మాత్రం వీడలేదు. ఇప్పటి వరకు ఆ రహస్యం ఛేధించే క్రమంలో ఎనిమిది మంది డైవర్లు చనిపోయారు. కొంత మంది డైవర్లు ఈ బావి అడుగు భాగంలో నాలుగు గుహలున్నట్లు గుర్తించారు. మూడు గుహల్లోకి డైవర్లు వెళ్లి రాగలిగారు. నాలుగో గుహ మాత్రం చాలా ఇరుకుగా ఉన్నట్లు గుర్తించారు. సున్నపురాళ్లతో ఈ గుహ చాలా అందంగా ఉంటుందట. అందుకే ఈ ఛాంబర్‌ను 'వర్జిన్ కేవ్'గా పిలుస్తున్నారు. ఈ బావిలో దూకితే ఏదో స్ప్రింగ్ నెట్టినట్టుగా పైకి నెట్టబడుతారట. బావిలో దూకినా రెండు అడుగులకు మించి లోపలకు వెళ్లలేరట. నీటి ఒత్తిడి అలా ఉంటుందట.



నీళ్లు ఆగిపోయాయి!

జాకబ్స్ వెల్‌లో నుంచి నీటి ప్రవాహం ఒకసారి ఆగిపోయిందట. మొదటిసారి 2000 సంవత్సరంలో నీళ్లు రావడం నిలిచిపోయిందట. దీన్ని వేకప్ కాల్‌గా పర్యావరణ వేత్తలు అభివర్ణించారు. పర్యావరణ పరిరక్షణకు నడుం బిగించకపోతే నీటి కొరత ఏర్పడుతుందనే దానికి ఇది సూచనగా భావించారు. మళ్లీ 2008లో ఒకసారి వాటర్ ఫ్లో ఆగిపోయింది. జాకబ్స్ వెల్ వంటి సున్నితమైన పర్యావరణ హితమైన ప్రదేశాలను భావితరాల కోసం సంరక్షించాలని పర్యావరణ ప్రేమికులు కోరుకుంటున్నారు.

జంతర్‌మంతర్

ఈ కింది పదాలను సరిచేయండి


1. sent ▶ ....
2. stew ▶ ....
3. seat ▶ ....
4. ster ▶ ....
5. tvse ▶ ....

సామెతలు

అత్తమీద కోపం దుత్త మీద చూపినట్లు!

విత్తు ఒకటేస్తే చెట్టు ఒకటి మొలుస్తుందా!






చెప్పగలరా?

నేను ఆరక్షరాల ఆంగ్ల పదాన్ని. నాలో మొదటి మూడు అక్షరాలు కలిపితే కళ అని అర్థం, అలా 2,1,3- ఎలుక, 5,3,1,2- నక్షత్రం, 5,4,6- కూర్చోండి అయితే ఇంతకీ నేనెవర్నో చెప్పగలరా?

సూక్తి

మీరెలా ఆలోచిస్తే అలాగే తయారవుతారు. బలహీనులని భావిస్తే బలహీనులే అవుతారు. శక్తిని స్మరిస్తే శక్తిమంతులే అవుతారు.

- స్వామి వివేకానంద



పొడుపు కథలు

తోకలేని పిట్ట తొంబై ఆమడలు తిరిగింది.


ఇల్లంతా తిరిగి మూలన కూర్చుంటుంది. ఏమిటది?

నోరు తిరుగుతోందా?

Larry Hurley, a burly squirrel hurler, hurled a furry squirrel through a curly grill.



కింది బొమ్మలోని ఐదు తేడాలను గుర్తించండి



జవాబులు

జంతర్‌మంతర్ : 1. nest 2. west 3. east 4. rest 5. vest

పదవృత్తం : 1.వేణువు 2. నెలవు 3. అరువు 4. కరవు 5. చెరువు 6. బరువు

చెప్పగలరా? : ARTIST

పొడుపు కథలు : ఉత్తరం, చీపురు

(Dwaraka) https://t.me/telugudailynews

'నూతన' వేడుకకు ఐదు తరాలు





వేడుకకు హాజరైన బాపమ్మ కుటుంబ సభ్యులు, ఇన్‌సెట్‌లో బాపమ్మ చిత్రపటం

రఘునాథపాలెం జనవరి1: నూతనసంత్సర వేడుకలను కుటుంబసభ్యుల మధ్య జరుపుకోవటం సాధారణమే కాని ఐదుతరాలకు చెందిన కుటుంబ సభ్యులు ఒకే చోట కలసి వేడుకులు జరుపుకోవటం అరుదు. వీవీపాలెంలో సోమవారం ఈ సంఘటన జరిగింది. గ్రామానికి చెందిని కుతుంబాక బాపమ్మకు ఆరుగురు కుమార్తెలు, ఇద్దరు కుమారులు ఉన్నారు. వారి కుమారులు, కుమార్తెలు, మనవళ్లు, మనవరాళ్లు, మునిమనుమలు, మనుమరాళ్లు ఇలా ఏకంగా 150 మంది ఈ వేడుకకు హాజరయ్యారు. కుటుంబ పెద్దబాపమ్మ జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు.

భద్రాద్రికి భక్తుల తాకిడి

నూతన సంవత్సరవేళ రామయ్య దర్శనానికి పోటెత్తిన భక్తులు

భద్రాచలం, జనవరి 1: భద్రాచలంలో నూతన ఆంగ్ల సంవత్సర వేళ తొలిరోజున అధిక సంఖ్యలో భక్తులు స్వామి వారిని దర్శించుకున్నారు. తెల్లవారుజామునుంచే భక్తులు స్వామివారి దర్శనానికి క్యూలైన్లో బారులుతీరారు. స్వామి వారి నిత్యకల్యాణ సేవలోనూ అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. దేవస్థానం నిత్యన్నదాన పథకానికి భద్రాచలానికి చెందిన జి.వెంకట సత్యనారాయణ-సాయిలక్ష్మీకుమారి దంపతులు రూ.51,116 విరాళం అందజేయగా బ్రహ్మదేవర విజయకుమార్-కస్తూరి దంపతులు 800 గ్రాముల వెండి పళ్లేన్ని స్వామివారికి సమర్పించారు.

శ్రీరామదూత మండపంలో రాపత్తు సేవ

శ్రీసీతారామచంద్రస్వామి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సేవల్లో భాగంగా సోమవారం స్వామివారికి శ్రీఅభయాంజనేయ స్వామి వారి ఆలయం ప్రాంగణంలోని శ్రీరామదూత మండపంలో రాపత్తుసేవ నిర్వహించారు. తొలుత స్వామి వారిని అందంగా అలంకరించి అనంతరం స్వామి వారికి తిరువీధిసేవ నిర్వహించారు. మంగళవారం తాత గుడిలోని గోవింద మండపంలో రాపత్తుసేవ నిర్వహించనున్నారు.



భక్తులతో కిక్కిరిసిన క్యూలైన్లు



(Dwaraka) https://t.me/telugudailynews

మంత్రి తుమ్మలకు కలెక్టర్, సీపీ శుభాకాంక్షలు


కలెక్టర్‌కు పోలీస్ అధికారుల శుభాకాంక్షలు


కలెక్టర్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న సమాచార శాఖ అధికారి ఎం.శ్రీనివాస్


మంత్రి తుమ్మలకు శుభాకాంక్షలు తెలుపుతున్న కలెక్టర్ లోకేష్, సీపీ తఫ్సీర్ ఇక్బాల్

ఖమ్మం కలెక్టరేట్, జనవరి 1: రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావును కలెక్టర్ లోకేష్‌కుమార్, సీపీ తఫ్సీర్ ఇక్బాల్, ఎమ్మెల్యే పువ్వాడ అజయ్ సోమవారం కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఖమ్మం నగరకమిషనర్ సందిప్‌కుమార్ ఝూ, శిక్షణ కలెక్టర్ హన్మంత్‌కొడింబా, జిల్లా ఖజానాశాఖ డిప్యూటీ డైరెక్టర్ మంత్రిని కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

శుభాకాంక్షలు తెలిపిన అధికారులు

మంత్రి తుమ్మలకు జిల్లా అధికారులు సోమవారం కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. శుభాకాంక్షలు తెలిపిన వారిలో ఎన్నెస్పీ ఈఈ మంగళపూడి వెంకటేశ్వర్లు, నీటిపారుదల శాఖ ఎస్ఈ ధర్మానాయక్‌తో పాటు ఈఈ స్వర్గం నర్సింహారావు, సీతారామ ప్రాజెక్టు ఎస్ఈ తన్నీరు నాగేశ్వరరావు, టీఎన్జీవో, ఉద్యోగుల కో ఆపరేటివ్ సొసైటీ అధ్యక్షుడు ఏలూరి శ్రీనివాసరావు, పీఆర్ మినిస్టీరియల్ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు వెంకటపతిరాజు, రవీంద్రప్రసాద్ తదితరులున్నారు.

జిల్లా పోలీస్ కమిషనర్ క్యాంపు కార్యాలయం లో ఆదివారం సీపీ తఫ్సీర్ ఇక్బాల్ కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా భద్రాద్రి జిల్లాలో ఎస్పీ అంబర్ కిషోర్‌ఝూ కేక్ కట్‌చేసి శుభాకాంక్షలు తెలిపారు.


మంత్రి తుమ్మలకు శుభాకాంక్షలు తెలుపుతున్న ఎమ్మెల్యే పువ్వాడ


కేక్ కట్ చేస్తున్న భద్రాద్రి ఎస్పీ అంబర్ కిషోర్‌ఝూ


కేక్ కట్ చేస్తున్న సీపీ తఫ్సీర్ ఇక్బాల్

సాగుకు 24 గంటల

విద్యుత్ విజయం

- వ్యవసాయానికి 24గంటల పవర్ సక్సెస్
- ఉమ్మడి జిల్లాలో రూ.24 కోట్లతో కొత్త సబ్‌స్టేషన్ల నిర్మాణాలు
- విద్యుత్ ప్రమాదాలకు చెక్..
- రైతుల్లో ఆనందం



ఖమ్మం కమాన్‌బజార్/కొత్తగూడెం జనవరి 1: వ్యవసాయానికి 24 గంటల విద్యుత్ విధానం విజయవంతమైంది. డిసెంబర్31 రాత్రి నుంచి వ్యవసాయానికి 24గంటల విద్యుత్‌ను ప్రారంభించింది. ఉమ్మడి జిల్లావ్యాప్తంగా ఈ కార్యక్రమం విజయవంతం కావటంతో అధికారుల్లో, రైతుల్లో ఆనందం వ్యక్తమవుతోంది. ప్రభుత్వం రైతులకు నూతన సంవత్సర కానుక ఇచ్చినట్లు సగర్వంగా చెప్పుకుంటోంది. ఉమ్మడి జిల్లావ్యాప్తంగా 24గంటల విద్యుత్ సరఫరాతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. గతంలో వ్యవసాయానికి విద్యుత్‌ను 7గంటలు మాత్రమే అందించేవారు. దానిని రెండు భాగాలుగా చేసి పగలు నాలుగు గంటలు, రాత్రి 3గంటలు విద్యుత్ సరఫరా చేసేవారు. రాత్రి సమయాల్లో విద్యుత్ సరఫరాతో ప్రమా దా ల ు , పాముకాటుతో ఎంతోమంది రైతులు మృత్యువాత పడ్డారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం నిరంతరవిద్యుత్ అందించేందుకు అన్నిరకాల చర్యలు చేపట్టింది. ఈ క్రమంలో గతేడాది 24 గంటల విద్యుత్ సరఫరా అందిస్తున్నప్పటికి భూగర్భజలాలు లేని కారణంగా రైతులే నిరంతర విద్యుత్ వద్దని చెప్పారు. గతేడాది వర్షాలు బాగా పడడంతో భూగర్భజలాలు పెరిగాయి. దీంతో ఆదివారం రాత్రినుంచి ప్రారంభం అయిన నిరంతర విద్యుత్ విజయవంతంగా సాగుతోంది. దీంతో రైతుల్లో ఆనందం పెల్లుబికింది.

ఉమ్మడి జిల్లాలో 24 కోట్లతో.. ఎనిమిది సబ్‌స్టేషన్ల నిర్మాణాలు

వ్యవసాయానికి నిరంతర విద్యుత్ అందించటానికి ప్రభుత్వం రూ.24కోట్లతో నూతన సబ్‌స్టేషన్ల నిరాణాలు చేపట్టారు. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రత్యేక చొరవతో వ్యవసాయానికి, అవసరమయ్యే విద్యుత్ సరఫరా అయ్యేవిధంగా పనులను వేగవంతం చేశారు. వ్యవసాయానికి నిరంతర విద్యుత్ సరఫరా చేసేందుకు అధికారులు గతేడాదే అన్ని సిద్ధం చేసుకున్నారు. అందులో భాగంగానే కొదుమూరు, హైదర్‌సాయిపేట, కొంగర, లచ్చగూడెం, గుండెపుడి, లక్ష్మినర్సింహాపురం, పాతిరెడ్డిపాలెం, పాపకొల్లు ప్రాంతాల్లో సబ్‌స్టేషన్ల నిర్మాణం చేపట్టారు. వీటితోపాటు తొమ్మిది పవర్ ట్రాన్స్‌ఫార్మర్లు మంజూరుకాగా, ఐదు పవర్ ట్రాన్స్‌ఫార్మర్ల ఏర్పాటు పూర్తయ్యింది. మిగతా నాలుగు పవర్ ట్రాన్స్‌ఫార్మర్లను త్వరలో ఏర్పాటు చేయనున్నట్లు అధికారులు తెలిపారు. లోవోల్టేజి సమస్యలు తలెత్తకుండా 86 కెపాసిట




ర్లను ఏర్పాటు చేశారు.

దరఖాస్తు చేసుకున్న వెంటనే విద్యుత్ కనెక్షన్

వ్యవసాయరంగానికి ప్రభుత్వం పెద్దపీట వేసింది. రైతులు కోరిన వెంటనే సర్వీసును అందించేందుకు అధికారులు సిద్ధంగా ఉన్నారు. దరఖాస్తు చేసుకున్న వెంటనే కనెక్షన్లు ఇస్తున్నారు. దీంతో రోజుకురోజు విద్యుత్ కనెక్షన్లు పెరుగుతున్నాయి. ఖమ్మం జిల్లాలో 89,018 కనెక్షన్లు ఉన్నాయి. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో 34,522 కనెక్షన్లు ఉన్నాయి. 2016-17 ఆర్థిక సంవత్సరంలో ఉమ్మడి జిల్లాలో 30,175 కనెక్షన్లు ఇచ్చామని, 2017-18 సంవత్సరంలో ఇప్పటి వరకు 4,887 కనెక్షన్లు అందించామన్నారు. ఇంకా అవసరమైన రైతులు దరఖాస్తు చేసుకున్న వెంటనే కనెక్షన్ అందించటానికి సిద్ధంగా ఉన్నామని టెక్నికల్ డీఈ రామారావు తెలిపారు. ఇరు

కరెంట్ ఇచ్చినా.. బోర్లలో నీళ్లు ఉండాలిగా..
మూడ్ రాందాస్, రైతు కోమటపల్లి

ప్రభుత్వం 24గంటలు కరెంట్ ఇచ్చిన బోర్లలో నీళ్లు ఉండాలిగా.. నిరంతర కరెంట్‌తో భూగర్భ జలాలు తగ్గిపోవచ్చు. భవిష్యత్ తరాలకు నీటి కొరత ఏర్పడవచ్చు. 24గంటలు కాకుండ నిరంతరం 12గంటలు పగటిపూట ఇస్తే సరిపోతుంది.



అంతరాయం లేకుండా చూడాలి..
పువ్వాల పవిత్రన్, రైతు, ములకలపల్లి

వ్యవసాయానికి నిరంతర విద్యుత్ ఇస్తున్న సీఎం కేసీఆర్‌కు రుణపడి ఉంటాం. కానీ విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా చూడాలి. 24 గంటల విద్యుత్ ఉన్నా రైతులు అవసరం మేరకే ఉపయోగించుకుంటారు.



భూగర్భజలాలు అడుగంటిపోయే ప్రమాదం
బాణోత్ చిన్నా, రైతు, మాచినేనిపేటతండా

సాగుకు 24గంటల కరెంటు మంచిదే అయినా.. విద్యుత్ మోటార్లు తరుచూ నడవడంతో భూగర్భజలాలు అడుగంటిపోయే ప్రమాదం ఉంది. ప్రభుత్వం చెప్పినట్లు ఆటోస్టార్టర్లను తొలగిస్తే... విద్యుత్ ట్రిప్ అయిన ప్రతీసారి రైతులు పొలాల వద్దకు వెళ్లాల్సి వస్తుంది. ఇది కొంత ఇబ్బందే.



సాగునీటి కష్టాలు తీరినట్టే..
చిలుకూరి నరసింహారావు, రైతు, వినోభానగర్

రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయానికి నిరంత రాయంగా 24గంటల విద్యుత్ సరఫరా చేస్తుండడంతో రైతులకు సాగునీటి కష్టాలు తీరినట్టే.. నీటి తడులకోసం పంటచేల వద్ద పడిగాపులు కాయాల్సి అవసరంలేదు. సీఎం కేసీఆర్ రైతుల ఇబ్బందులను గుర్తించి నిరంతరాయంగా వ్యవసాయానికి విద్యుత్‌ను అందిస్తుండడం సంతోషదాయకం.



విద్యుత్ వినియోగం పెరిగింది
రమేష్, ఎస్ఈ, ఎన్పీడీసీఎల్

వ్యవసాయానికి 24గంటల విద్యుత్ అందించటంలో సక్సెస్ అయ్యాం. నిరంతర విద్యుత్ అందించటం ద్వారా వినియోగం పెరుగుతోంది. ప్రస్తుతం 300 మెగా యూనిట్ల విద్యుత్ వినియోగం అవుతుంది. 24గంటల విద్యుత్ అందించటం ద్వారా అదనంగా 80మెగా యూనిట్లు ఖర్చు అవుతుంది. రైతులు ఎక్కువగా పగటి పూటే విద్యుత్ వినియోగిస్తారు. దీంతో కొన్నిచోట్ల లోవోల్టేజి సమస్యలు తలెత్తే అవకాశం ఉంది. అవసరం ఉన్న చోట మరికొన్ని కెపాసిటర్లు ఏర్పాటు చేస్తాం. ఇంకా అదనంగా కనెక్షన్లు పెరిగినా రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా నిరంతర విద్యుత్ అందిస్తాం. అయితే రైతులు వెంటనే ఆటోస్టార్టర్లు తొలగించాలి. లెకుంటే విద్యుత్ వృథా అవుతుంది. నిరంతర విద్యుత్ అందిస్తున్న సమయంలో స్టార్టప్‌లతో పనిలేదు. స్టార్టర్లు తొలగించని రైతులు వెంటనే వాటిని తొలగించాలి.




రాత్రిపూట కష్టాలు తప్పాయి
ఎర్రా వెంకటరెడ్డి

గతంలో కరెంటు ఎప్పుడు వస్తుందో, ఎప్పుడు పోతుందో అర్థంకాని పరిస్థితి ఉండేది. చేతికి వచ్చిన పంటలు నీళ్ల లేక ఎండిపోయిన సందర్భాలు అనేకం ఉన్నాయి. నీళ్ల కోసం అర్ధరాత్రి, అపరాత్రి అనే తేడా లేకుండా చేనువద్దే కాపలా ఉండేవాళ్లం. ఇప్పుడు 24గంటల విద్యుత్ అందించటం ద్వారా పూర్తిస్థాయిలో పగటిపూటే విద్యుత్‌ను వినియోగించుకుంటాం. దీంతో రాత్రి కష్టాలు తప్పినట్టే.



ప్రభుత్వానికి రుణపడి ఉంటాం:
భాగం కోటేశ్వరరావు

వ్యవసాయానికి 24గంటల విద్యుత్ అందిస్తున్న రాష్ట్ర ప్రభుత్వానికి రుణపడి ఉంటాం. గతంలో పొలాలకు నీళ్లు కట్టాలంటె అనేక కష్టాలు పడేవాళ్లం. వచ్చే మూడుగంటలు వృథా కాకుండా ఉండేందుకు తీవ్ర ఇబ్బందులు పడేవాళ్లం. రాత్రి సమయాల్లో ప్రాణాలను అరిచేతిలో పెట్టుకొని పొలాలకు వెళ్లే వాళ్లం.




రెండు పంటలు పండించొచ్చు..
గోదా సత్యం, రైతు చంద్రుగొండ

24 గంటల విద్యుత్ ద్వార బోర్ల పరిధిలో రెండు పంటలు పండించవచ్చు. రాత్రి సమయంలో పొలానికి వెళ్లాల్సిన అవసరం లేదు. ఖరీఫ్ సీజన్‌లో వరి పంట వేసుకున్న రబీ సీజన్‌లో కూరగాయల సాగు చేసుకోవచ్చు.



12 గంటలు చాలు..
గాడి తిరుపతిరెడ్డి, రైతు, ములకలపల్లి

వ్యవసాయానికి నిరంతరంగా పగలు 12 గంటల విద్యుత్ ఇస్తే చాలు. ఉదయం 6గంటల నుంచి సాయం త్రం 6గంటల వరకు ఇస్తే చాలు. దీని వల్ల రైతులకు, భూగర్భ జలాలకు మేలు జరుగుతుంది.



ఆంధ్రజ్యోతి
గోల్డ్ అండ్ కార్ రేస్
పాఠకులకు 15వ వార్షికోత్సవ పురస్కారం
తెలుగునాట రెండు రాష్ట్రాలలోని ఆంధ్రజ్యోతి పాఠకులకు, సరికొత్త పాఠకులకు
కోటి రూపాయల బహుమతులు



మా అక్షరం మీ ఆయుధం అంటూ 2002 అక్టోబరు 15న పునఃప్రారంభమై ప్రజల ముందుకు వచ్చింది మీ ఆంధ్రజ్యోతి, జనాదరణే తన ఊపిరిగా 15 ఏళ్ళు పూర్తి చేసుకుని మరో మైలురాయిని అధిగమిస్తోంది మీ ఆంధ్రజ్యోతి. దమ్మున్న వార్తలు... సప్త వర్ణాల పేజీలు...తెలుగునాట రెండు రాష్ట్రాలలో 19 యూనిట్లు.. చెన్నయ్, బెంగళూరులతో కలిపి 21 యూనిట్లు.. నానాటికీ పెరుగుతున్న పాఠకుల సంఖ్య.. ఇవన్నీ మీ ఆదరణతోనే సాధ్యమయ్యాయి. ఇన్నీ ఇచ్చిన పాఠకులకు ఎన్నో కానుకలు అందించేందుకు 15వ వార్షికోత్సవ శుభవేళ ఆంధ్రజ్యోతి మీ ముంగిటికి వస్తోంది. కోటి రూపాయల విలువైన బంగారం, కార్లు మరియు గృహోపకరణాలను బహుమతులుగా అందిస్తోంది. మరెందుకు ఆలస్యం? అందుకోండి.

కన్సొలేషన్ బహుమతులు
రూ. 2000 విలువగల గృహోపకరణాలు
హైదరాబాదు 300, విజయవాడ 150, గుంటూరు 150, బెంగళూరు 50, చెన్నై 50, మిగతా 16 యూనిట్లకు 100 చొప్పున, మొత్తం కన్సొలేషన్ బహుమతులు (2300 మందికి)

ఆంధ్ర, తెలంగాణ రెండు రాష్ట్రాలకు రెండు బంపర్ బహుమతులు:
మారుతి స్విఫ్ట్ ఎల్.ఎక్స్.ఐ (ఓ) రెండు కార్లు

ప్రతి యూనిట్‌కి:
మొదటి బహుమతి: 20 గ్రాముల బంగారం (ఒకరికి)
రెండవ బహుమతి: 10 గ్రాముల బంగారం (ఒకరికి)
మూడవ బహుమతి: 5 గ్రాముల బంగారం (6 గురికి)
(మొత్తం 1140 గ్రాముల బంగారం)

ఈ బహుమతులు అందుకోవాలంటే...
- 1 డిసెంబర్ 2017 నుండి 28 ఫిబ్రవరి 2018 వరకు మీరు ఆంధ్రజ్యోతి పాఠకులై ఉండాలి.
- డిసెంబర్ నుంచి ఫిబ్రవరి వరకు ఈ మూడు నెలల కాలంలో ఆంధ్రజ్యోతి నెలకు 3 కూపన్లు చొప్పున ప్రచురిస్తూ వస్తుంది.
- మీరు చేయాల్సిందల్లా ప్రచురించిన ఆ కూపన్లలో మీ పేరు, అడ్రస్ రాసి, మాకు పోస్ట్ చేయటమే!
- జిల్లా టాబ్లాయిడ్స్‌లో నెలకు మూడు సార్లు ఆంధ్రజ్యోతి ఎంపిక చేసిన రోజుల్లో కూపన్లు ప్రచురిస్తుంది. కూపన్లు ఏ రోజు ప్రచురించేదీ ముందుగా వెల్లడించటం జరుగదు. నెలలో ప్రచురించే 3 కూపన్లనూ ఒక సెట్‌గా పరిగణిస్తాం.
- మూడు నెలల్లోనూ ప్రచురించిన మొత్తం 9 కూపన్లూ అంటే 3 సెట్లూ పంపి, మూడు అవకాశాలను చేజిక్కించుకోండి. ఈ 3 సెట్లూ 10 మార్చి 2018 నాటికి స్థానిక ఆంధ్రజ్యోతి కార్యాలయానికి పోస్టుద్వారా గాని, నేరుగా గాని అందజేయవచ్చు.



తెలుగునాట రెండు రాష్ట్రాల యూనిట్లలో 2454 మంది విజేతలలో మీరూ ఒకరు ఎందుకు కాకూడదు?
మీ అదృష్టాన్ని పరీక్షించుకోండి.

అడ్రసు: ఆంధ్రజ్యోతి కార్యాలయం, ఆంధ్రజ్యోతి బిల్డింగ్స్, ప్లాట్ నెం.112, ఇండస్ట్రియల్ ఏరియా ఖానాపురం హవేలి శ్రీ అభయ వెంకటేశ్వరస్వామి గుడి రోడ్డు, ఖమ్మం అసిస్టెంట్ సర్క్యులేషన్ ఆఫీసర్స్: ఖమ్మం : 9985411340 సత్తుపల్లి : 9985439924 భద్రాచలం : 9985448412 సర్క్యులేషన్ ఆఫీసర్: కొత్తగూడెం:9985411357 సర్క్యులేషన్ మేనేజర్: 9985411350 బ్రాంచ్ మేనేజర్: 9985411345

(Dwaraka) https://t.me/telugudailynews

ఖమ్మం



చేతిపంపు ప్రారంభం

ఖమ్మం టౌన్, జనవరి1: ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి నిధులతో ఏర్పాటుచేసిన చేతిపంపును ఎంపీ క్యాంప్ కార్యాలయ ఇన్‌చార్జ్ దయాకర్‌రెడ్డి సోమవారం ప్రారంభించారు. నగరంలోని ప్రకాశ్‌నగర్ చర్చిలో బోరు ఏర్పాటు గురించి ఎంపీ పొంగులేటి హామీనిచ్చారు. ఆ మేరకు ఎంపీ ల్యాడ్స్ ద్వారా నిధులు మంజూరు చేశారు.

సంక్షిప్తం

కురుమ సంఘం నగర నూతన కమిటీ ఎన్నిక



ప్రమాణస్వీకారం చేస్తున్న దృశ్యం

ఖమ్మం మయూరిసెంటర్, జనవరి1: నగర కురుమ సంఘం నూతన కమిటీని సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నగరంలో జరిగిన సమావేశంలో నూతన అధ్యక్షుడిగా గొరిగి వెంకన్న, కార్యదర్శిగా దేవర వెంకన్నలను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కురుమ సంఘం సమస్యల మీద పోరాటాలు నిర్వహిస్తామన్నారు. ఈ సమావేశంలో దయ్యాల రాంమల్లేశం, శ్రీను, కృష్ణ, కొమరయ్య, రమేష్, మల్లేశం, యాదయ్య, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

నూతన సంవత్సర శుభాకాంక్షలు

ఖమ్మం లీగల్, జనవరి1: నగరంలోని పశుసంవర్ధక శాఖ సంయుక్త సంచాలకుడు డాక్టర్ నర్సింహారావును అఖిల భారత ఎస్సీ, ఎస్టీ హక్కుల పరిరక్షణ సంఘం రాష్ట్ర కార్యదర్శి కే. నాగభూషణం సోమవారం కలిసి నూతన సంవత్సరం శుభాకాంక్షల్ని తెలిపారు. మర్యాదపూర్వకంగా ఆయనను కలిసినట్లు నాగభూషణం తెలిపారు.

నాసిరకంగా డబుల్ ఇళ్ల నిర్మాణాలు: టీ మాస్

రఘునాథపాలెం, జనవరి1: డబుల్ బెడ్‌రూం ఇళ్లనిర్మాణాలను నాసిరకంగా నిర్మిస్తున్నారని టీ మాస్ బృందం ఆరోపించింది. టీ మాస్ బృందం సోమవారం మండలంలోని శివాయిగూడెం శివారులో నిర్మిస్తున్న డబుల్ ఇళ్ల నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేదలకు అందించే డబుల్ ఇళ్లను నాసిరకంగా నిర్మించి కాంట్రాక్టర్లకు ప్రభుత్వం డబ్బులు దోచిపెడుతోందని అన్నారు. కార్యక్రమంలో టీ మాస్ నాయకులు విక్రమ్, నవీన్‌రెడ్డి, రమేష్, సూర్యం, గురుమూర్తి, వెంకన్నబాబు, సుదర్శన్, పుల్లయ్య, చిరంజీవి పాల్గొన్నారు.

నగరంలో సినిమాలు

ఆదిత్య	ఒక్క క్షణం
తిరుమల	టైగర్‌జిందాహై
వినోద	ఎంసీఏ
శ్రీనివాస	హలో
నర్తకి	ఖాకీ
సుందర్	ప్రాజెక్టు జెడ్
కిన్నెరసాని	2 కంట్రీస్

ఇరుకుతో నరకం..

- రహదారులపైనే పండ్ల వ్యాపారాలు
- ఇబ్బందుల్లో ప్రయాణికులు
- పట్టించుకోని అధికారులు

ఖమ్మం మయూరిసెంటర్, జనవరి1: నిత్యం రద్దీగా ఉండే బస్టాండ్ వెనుక ప్రాంతంలో ట్రాఫిక్ సమస్యలు తలెత్తుతున్నాయి. పండ్ల వ్యాపారులు రోడ్లపైనే తమ కార్యకలాపాలు సాగిస్తుండడంతో ప్రయాణికులు, వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. బస్టాండ్ నుంచి రైల్వేస్టేషన్, కమల మెడికల్ స్టోర్ రహదారి కావడంతో నిత్యం రద్దీగా ఉంటుంది. ఆర్టీసీ బస్సులు ఈ రహదారి నుంచే బస్టాండ్‌లోకి వెళ్లాలి. కానీ రహదారులపై ఇష్టానుసారంగా పండ్ల వ్యాపారులు రహదారికి ఇరువైపులా తోపుడు బండ్లు ఏర్పాటు చేయడంతో ప్రజలు ఇబ్బంది



బస్టాండ్ ఇన్‌గేట్ వద్ద తోపుడు బండ్లు

పడుతున్నారు. రహదారి మధ్యలో నిలిపిన బస్సుల మధ్యలో నుంచి దిగిన ప్రయాణికులు వ్యాపార బండ్ల మధ్యలో చిక్కుకుని ప్రమాదాలకు గురైన సంఘటనలు ఉన్నాయి. రహదారికి ఇరువైపులా వ్యాపారుల బండ్లతో రహదారి ఇరుగ్గా ఉండి ప్రజలు నరకయాతన అనుభవిస్తున్నారు. కనీసం పాదచారులు నడిచేందుకు కూడా దారి లేకుండా ఒకరికి ఒకరు పోటీపడి ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నా అధికారులు పట్టించుకోవడం లేదు. అధికారులు ప్రమాదాలు జరగకుండా చర్యలు చేపట్టి బస్టాండ్ ప్రాంతంలో రద్దీని నియంత్రించాలని పలువురు కోరుతున్నారు.



నిలిచిన బస్సులు..



బస్టాండ్ ఇన్‌గేట్ వద్ద రద్దీ



బస్టాండ్ రోడ్డు పక్కన తోపుడుబండ్లు

7న సంగీత విభావరి

ఖమ్మం సాంస్కృతికం, జనవరి1: స్వరరాగసుధ కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నగరంలోని భక్తరామదాసు కళాక్షేత్రంలో ఈ నెల ఏడో తేదీ సాయంత్రం ఐదు గంటలకు సంగీత విభావరి నిర్వహిస్తున్నట్టు కన్వీనర్ కే. చంద్రశేఖర్, పురుషోత్తమరావు, ఇజ్రాయేలు సోమవారం తెలిపారు. సంగీత ప్రియులు అధిక సంఖ్యలో ఈ కార్యక్రమానికి హాజరై విజయవంతం చేయాలని వారు కోరారు.

శ్రీ చైతన్య విద్యాసంస్థల ఆత్మీయ సమ్మేళనం

ఖమ్మంఎడ్యుకేషన్, జనవరి1: నూతన సంవత్సరం సందర్భంగా నగరంలోని చెరుకూరి గార్డెన్‌లో శ్రీ చైతన్య విద్యాసంస్థల ఆధ్వర్యంలో ఆత్మీయ సమ్మేళనం సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సాంస్కృతిక కార్యక్రమాలు అందర్ని ఆనంద పరిచాయి. ఆటపాటలతో ఉపాధ్యాయులు, అధ్యాపకులు వారి వారి కుటుంబాలతో ఉత్సాహంగా గడిపారు. ఈ కార్యక్రమంలో శ్రీ చైతన్య విద్యాసంస్థల చైర్మన్, డైరెక్టర్ మల్లెంపాటి శ్రీధర్, శ్రీవిద్య, అధ్యాపకులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



డ్యాన్స్ చేస్తున్న శ్రీచైతన్య అధ్యాపకులు, సిబ్బంది

'సోనో విజన్' లక్కీడ్రా విజేత వెంకటేశ్వరరావు



డ్రా తీస్తున్న ఎమ్మెల్యే పువ్వాడ అజయ్‌కుమార్

ఖమ్మం సాంస్కృతికం, జనవరి 1: క్రిస్మస్, న్యూ ఇయర్ సేల్ సందర్భంగా నగరంలోని సోనోవిజన్‌లో నిర్వహించిన లక్కీ డ్రాలో రఘునాథపాలెం మండలం వీవీపాలేనికి చెందిన టీ. వెంకటేశ్వరరావు మారుతీకారు గెలుపొందాడు. సోనో విజన్ మేనేజింగ్ పార్టనర్ భాస్కరమూర్తి మాట్లాడుతూ క్రిస్మస్, న్యూఇయర్ సేల్ సందర్భంగా కొనుగోలుదారులకు 26 కార్లు బహుమతులుగా అందజేస్తున్నామని అన్నారు. సోమవారం సాయంత్రం ఏడుగంటలకు నగరంలోని సోనోవిజన్ షోరూంలో నిర్వహించిన లక్కీ డ్రా కార్యక్రమానికి ఎమ్మెల్యే పువ్వాడ అజయ్‌కుమార్ ముఖ్యఅతిథిగా విచ్చేసి విజేతను ఎంపిక చేశారని ఆయన తెలిపారు.

ట్రాఫిక్ అడిషనల్ ఇన్‌స్పెక్టర్ చిట్టిబాబు

ఖమ్మం క్రైం, జనవరి 1: ఖమ్మం ట్రాఫిక్ విభాగం అడిషనల్ ఇన్‌స్పెక్టర్‌గా చిట్టిబాబు సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటి వరకు ఎస్ఐగా ఉన్న ఆయనకు ఇటీవలే సీఐగా ప్రమోషన్ లభించింది. పోస్టింగ్‌లో భాగంగా ట్రాఫిక్ అడిషనల్ ఇన్‌స్పెక్టర్‌గా నియమితులయ్యారు. సోమవారం ట్రాఫిక్ ఏసీపీ సదానిరంజన్‌ను కలిసి విధుల్లో చేరారు.

365 రోజులు, 24 గంటలు మా సిబ్బంది మీకు అందుబాటులో... ఆంధ్రజ్యోతి దినపత్రిక కావలసిన వారు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు

CH.Ramesh (SR)	K.Sudhkar (SR)	CH.Shaker Rao (SR)	M.Shivakrishna (SR)	T.Ramesh Babu (A.C.O)	M.V. Suryanarayana
Gandhichowk, Saradhi Nagar,Nelakondapally	Balapalli, Khanapuram, Tirumalayapalem, Kusumanchi	Rotary Nagar, Gaitya Center, Chintakani, Bonakalu	Srinivasa Nagar, Chirchi Compound, Ragunathapalem, Konijarla	Khammam	Circulation Manager, Khammam
9985444946	9985440745	9985456017	9985414392	9985411340	9985411350

(Dwaraka) https://t.me/telugudailynews

పౌరసమితి కార్యాలయంలో...

ఖమ్మంసాంస్కృతికం, జనవరి1: నగరంలోని ఖమ్మం పౌర సమితి కేంద్ర కార్యాలయంలో డాక్టర్ పులిపాటి ప్రసాద్ అధ్యక్షతన సోమవారం నూతన సంవత్సర వేడుకల్ని జరుపుకొన్నారు. ఈ సందర్భంగా జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఖమర్ కేక్ కట్‌చేశారు. ఒకరికి ఒకరు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుకొన్నారు.




మంత్రి తుమ్మలకు కార్పొరేషన్ కమిషనర్ శుభాకాంక్షలు


శుభాకాంక్షలు తెలుపుతున్న టీఆర్ఎస్ నాయకులు



ఎమ్మెల్యే పువ్వాడ అజయ్ క్యాంపు కార్యాలయంలో..



సిబ్బందికి శుభాకాంక్షలు తెలుపుతున్న సీపీ

'నూతన' సందడి

- మంత్రి, కలెక్టర్‌కు శుభాకాంక్షల వెల్లువ
- కార్యాలయాల్లో వేడుకలు

నగరంలో సోమవారం నూతన సంవత్సర వేడుకలను ఘనంగా జరుపుకొన్నారు. ప్రభుత్వ కార్యాలయాల్లో అధికారులు కేక్ కట్ చేసి ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకొన్నారు. మంత్రి, కలెక్టర్‌కు పలువురు అధికారులు, ప్రజాప్రతినిధులు పుష్పగుచ్ఛాలు అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.


కృష్ణప్రసాద్ మెమోరియల్‌లో కేక్ కట్ చేస్తున్న సీపీ సతీమణి


కలెక్టర్‌ను కలిసిన జిల్లా గెజిటెడ్ అధికారుల సంఘం నేతలు


పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారులు


కలెక్టర్‌కు పుష్పగుచ్ఛమిస్తున్న ఖమ్మం కమిషనర్


టీఎన్‌జీవో కార్యాలయంలో...


మంత్రికి పుష్పగుచ్ఛాలిస్తున్న టీఎన్‌జీవో నాయకులు


ట్రాన్స్‌కో ఎస్ఈ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో


శుభాకాంక్షలు తెలుపుతున్న ఐసీడీఎస్ పీడీ తదితరులు


కేక్ తినిపిస్తున్న జడ్పీ చైర్‌పర్సన్ కవిత


కలెక్టర్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న ఎమ్మెల్యే సండ్ర


సీఎంకు శుభాకాంక్షలు తెలుపుతున్న గరికె ఉపేందర్


టీఎన్ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేస్తున్న సండ్ర



ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలుపుతున్న బ్రహ్మకుమారీలు


డైరీ ఆవిష్కరిస్తున్న తపాలా ఉద్యోగులు

365 రోజులు, 24 గంటలు మా సిబ్బంది మీకు అందుబాటులో... ఆంధ్రజ్యోతి దినపత్రికలో ప్రకటనలు కొరకు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు
M. RAMESH Dy Manager (ADVT), Kmm 99854 01672
T.Ramesh Babu 99854 11337
P.Achyuta Rao 99854 06151

(Dwaraka) https://t.me/telugudailynews

ఖమ్మం



ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

కామేపల్లి జనవరి 1: మండలంలో సోమవారం నూతన సంవత్సర వేడుకలను ఘనంగా జరుపుకొన్నారు. ఆదివారం రాత్రి యువకులు సందడి చేశారు. గ్రామప్రధాన సెంటర్‌లో కేక్‌కట్ చేసి మిత్రులకు తినిపించారు. సోమవారం గ్రామంలోని మహిళలు దేవాలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు.

'నిర్మాణ కార్మికులకు రూ.3వేల పింఛన్ ఇవ్వాలి'

ఖమ్మం మయూరి సెంటర్, జనవరి1: భవన నిర్మాణ రంగంలో పనిచేస్తున్న ప్రతీ కార్మికుడికి రూ.3వేల నుంచి రూ.6వేల వరకు పింఛన్ ఇవ్వాలని మహాజన బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర నాయకుడు నకిరికంటి సంజీవరావు, జిల్లా కన్వీనర్ పిల్లిగుండ్ల ముత్తయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం నగరంలో జరిగిన ఆ సంఘ ముఖ్య కార్యకర్తల సమావేశంలో వారు మాట్లాడారు. కార్మిక సంక్షేమ బోర్డులో పేరు నమోదు చేసుకున్న కార్మికులకు ఆర్థిక సహాయం అందజేయాలన్నారు. దరఖాస్తు చేసుకున్న ప్రతీ కార్మికుడిని ఆర్థికంగా ఆదుకోవాలన్నారు. త్వరలో జరగబోయే జిల్లా మహాసభను విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో జి. కరుణాకర్, పి. రవి, నరేష్, నాగేశ్వరరావు, వెంకటనారాయణ, సుజాత, నాగమణి, సూర్యం, దేవ్‌సింగ్, జానీ పాల్గొన్నారు.

పటేల్ స్టేడియం నెట్స్‌లో టర్ఫ్ వికెట్

8 పిచ్ నిర్మాణ పనులు ప్రారంభం

ఖమ్మం స్పోర్ట్స్, జనవరి1: నగరంలోని సర్దార్ పటేల్ స్టేడియంలోని క్రికెట్ నెట్స్ శిక్షణ కేంద్రంలో టర్ఫ్ వికెట్ పిచ్‌ను తయారు చేస్తున్నారు. గతంలో ఇక్కడ సాధారణ, సిమెంటు, మ్యాట్ల పిచ్‌లపై క్రీడాకారులు సాధన చేసేవారు. టర్ఫ్ వికెట్‌పై సాధనా సౌలభ్యం క్రీడాకారులకు కల్పిస్తున్నట్టు నెట్స్ ఇన్‌చార్జ్ మతిన్ పేర్కొన్నారు. పిచ్ తయారీకి సాధు రమేష్‌రెడ్డి ఆర్థికసాయం చేస్తున్నాడని తెలిపారు. జాతీయస్థాయి క్రికెట్ పిచ్‌లు మొత్తం టర్ఫ్ వికెట్‌పై ఆడతారు కనుక పిచ్ తయారీకి నాలుగు అడుగుల గుంత తీసి ఎనిమిది లేయర్లలో ప్రతి వరుసలోనూ ప్రత్యేకంగా జల్లెడ తయారుపట్టిన మట్టి, ఇసుక, చిప్స్‌తో నింపి తయారు చేస్తున్నట్టు తెలిపారు. టర్ఫ్ వికెట్‌పై క్రీడాకారులు మంచి ప్రతిభ చూపే అవకాశం ఉందని తెలిపారు.



పిచ్ తయారు చేస్తున్న దృశ్యం

సంక్షిప్తం

దాడి చేసిన నలుగురిపై కేసునమోదు

కామేపల్లి, జనవరి1: ఓ యువకుడిపై దాడి చేసి గాయపరిచిన నలుగురిపై కామేపల్లి పోలీసులు సోమవారం కేసు నమోదు చేశారు. హెడ్‌కానిస్టేబుల్ శ్రీనివాస్ కథనం ప్రకారం... మండలంలోని అడవిమద్దులపల్లి గ్రామానికి చెందిన గడిబోయిన హరీష్‌పై అదే గ్రామానికి చెందిన సామ క్రిష్ణారెడ్డితో పాటు మరో ముగ్గురు దాడి చేశారు. ఈ మేరకు ఆ నలుగురిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

ద్విచక్రవాహనం ఢీకొని ఒకరికి గాయాలు

కామేపల్లి, జనవరి1: మండలంలోని అడవిమద్దులపల్లి గ్రామంలో ఆదివారం అర్ధరాత్రి గుర్తు తెలియని ద్విచక్రవాహనం ఢీకొని ఓ వ్యక్తి తీవ్రంగా గాయపడ్డాడు. గ్రామానికి చెందిన కోటయ్య నడుచుకుంటూ వెళ్తుండగా గుర్తు తెలియని ద్విచక్ర వాహనం ఢీకొంది. ఈ సంఘటనలో కోటయ్య తీవ్రంగా గాయపడడంతో చికిత్స నిమిత్తం ఖమ్మం తరలించారు.

మంత్రి, డీసీసీబీ చైర్మన్‌ను కలిసిన సహకార ఉద్యోగులు



మంత్రికి శుభాకాంక్షలు తెలుపుతున్న సహకార ఉద్యోగులు

ఖమ్మంవ్యవసాయం, జనవరి1: మంత్రి తుమ్మల నాగేశ్వరరావును, డీసీసీబీ చైర్మన్ మువ్వా విజయ్‌బాబును సీబీఈఎఫ్ఐ జిల్లా కేంద్ర సహకార బ్యాంకు ఉద్యోగుల సంఘం నాయకులు సోమవారం మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కేంద్ర సహకార బ్యాంకు ఉద్యోగుల సమస్యలను డీసీసీబీ చైర్మన్ మువ్వా ద్వారా మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ త్వరలోనే ఉద్యోగుల సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు దిరిశాల ఆనందరావు, కె రాంబాబు, కంచర్ల నవీన్‌కుమార్, పీ మంగయ్య, సున్నా సుందర్‌రావు, పుల్లయ్యచౌదరి, పాల్గొన్నారు.

పీఆర్‌టీయు డైరీ, క్యాలెండర్ ఆవిష్కరించిన మంత్రి

ఖమ్మం ఎడ్యుకేషన్, జనవరి1: ప్రోగ్రెసివ్ రికగ్నైజ్డ్ టీచర్స్ యూనియన్ (పీఆర్‌టీయు) డైరీ, క్యాలెండర్‌ను సోమవారం నగరంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆవిష్కరించారు. అనంతరం ఎమ్మెల్యే పువ్వాడ అజయ్‌కుమార్ టేబుల్ క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా యూనియన్ నేతలు కలెక్టర్ లోకేష్‌కుమార్, పోలీసు కమిషనర్ తఫ్సీర్ ఇక్బాల్‌ను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు చలపతిరావు, మధు, సైదయ్య తదితరులు పాల్గొన్నారు.

డీఆర్‌డీవోను సన్మానించిన ఉద్యోగులు



డీఆర్‌డీవోను సన్మానిస్తున్న ఉద్యోగులు

ఖమ్మంసంక్షేమవిభాగం, జనవరి 1: ఉత్తమ డీఆర్‌డీవోగా రాష్ట్ర స్థాయిలో అవార్డును పొందిన మురళీధర్‌రావును సెర్ప్, డీఆర్‌డీఏ ఉద్యోగ సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. సోమవారం డీఆర్‌డీఏ ఛాంబర్‌కు వచ్చిన ఉద్యోగులు మురళీధర్‌రావును సన్మానించారు. ఈ సందర్భంగా ఉద్యోగ సంఘాల నాయకులు రాంబాబు, వసంతసేనా మాట్లాడుతూ పాజిటివ్ విధానంతోనే స్త్రీనిధి లక్ష్యాలను సాధించటానికి డీఆర్‌డీవో మురళీధర్‌రావు సహకరించారని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ప్రాజెక్టు డైరెక్టర్ ఇందుమతి, ఉద్యోగులు రాజ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

'మీసేవ' నిర్వహకుడికి అవార్డు



అవార్డు అందుకుంటున్న మహేందర్

కామేపల్లి, జనవరి1: మండలంలోని ముచ్చర్లకు చెందిన మీసేవ నిర్వహకుడు, ఖమ్మం టీఎంఎస్ ప్రధాన కార్యదర్శి మూడ్ మహేందర్‌కు 100కే అవార్డు దక్కింది. హైదరాబాద్‌లోని టీఎన్‌టీఎంఎస్ జరిగిన కార్యక్రమంలో ఎంపీ కొండా విశ్వేశ్వరరెడ్డి, ఈఎస్‌డీ కమిషనర్ జీటీ వెంకటేశ్వరరావు, సీఎస్‌సీ వైస్ ప్రెసిడెంట్ రాజాకిషోర్, టీబీటీఏ ప్రెసిడెంట్ సందీప్ ముక్తాలా ఈ అవార్డును అందజేశారు. సోమవారం మండలంలోని ముచ్చర్ల గ్రామంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మహేందర్ మాట్లాడారు. తెలంగాణ ఐటీశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన 100కే డీజిధన్ కార్యక్రమంలో భాగంగా జిల్లాలో టీవ్యాలెట్‌పై విస్తృతంగా ప్రచారం చేసినందుకు ఈఅవార్డును అందించారని తెలిపారు.

'టెలికాం' సొసైటీ క్యాలెండర్ ఆవిష్కరణ

ఖమ్మం మామిళ్లగూడెం, జనవరి1: టెలికాం ఎంప్లాయిస్ కో ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ లిమిటెడ్ జిల్లా నూతనంగా రూపొందించిన క్యాలెండర్‌ను బీఎస్ఎన్ఎల్ ఇన్‌చార్జ్ జీఎం లక్ష్మణ్‌కుమార్‌బాబు సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యోగులు అంకితభావంతో పనిచేసి బీఎస్ఎన్ఎల్‌ను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కోరారు. ఈ కార్యక్రమంలో టెలికాం ఏవో మాంచాలో పాటు, సొసైటీ కార్యవర్గ సభ్యులు చాగంటి నాగమల్లు, దేశిరెడ్డి కోటిరెడ్డి, కొరివి భాస్కర్, ఎండీ అబ్దుల్‌మజీద్, వి రాఘవరావు, కె చలపతిరావు, సోమవగాని ఉపేందర్‌రావు పాల్గొన్నారు.

నామ సేవాసమితి క్యాలెండర్ ఆవిష్కరణ

ఖమ్మం మామిళ్లగూడెం, జనవరి1: నామ సేవాసమితి ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను హైదరాబాద్‌లో మాజీఎంపీ నామ నాగేశ్వరరావు సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నామ సేవాసమితి సభ్యులు పుష్పగుచ్ఛాలిచ్చి నామకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నామ ముత్తయ్య మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రతిభావంతులకు, పేద విద్యార్థులకు ఆర్థిక సహాయం అందించడంతో పాటు అర్హులైన నిరుద్యోగులకు ఉపాధి కల్పించనున్నట్లు నామ తెలిపారు. ఈ కార్యక్రమంలో నామ సేవా సమితి నాయకులు పాల్వంచ రాజేష్, చీకటి రాంబాబు, పగడాల రవి, నక్కాని శ్రీనివాస్, ఉప్పు మురళీకృష్ణ, వేల్పుల రామకృష్ణ, రమేష్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.



క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న నామ

'కార్పొరేట్‌కు దీటుగా సహకార బ్యాంకు సేవలు'

రఘునాథపాలెం, జనవరి1: కార్పొరేట్ బ్యాంకులకు దీటుగా జిల్లా కేంద్ర సహకార బ్యాంకు సేవలు అందిస్తోందని డీసీసీబీ మేనేజర్ సత్యనారాయణరెడ్డి పేర్కొన్నారు. సోమవారం మండలంలోని వీవీపాలెం సొసైటీలో మైక్రో ఏటీఎంను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. బ్యాంకు సేవలను పూర్తిస్థాయిలో రైతులకు అందుబాటులోకి తెచ్చేందుకు మైక్రో ఏటీఎంను ఏర్పాటు చేస్తున్నామన్నారు. సంఘ సభ్యులు బ్యాంకు అభివృద్ధిలో భాగస్వాములు కావాలని సొసైటీ చైర్మన్ రావెళ్ల శ్రీనివాస్ అన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్లు రావూరి సైదబాబు, తాత వెంకటేశ్వర్లు, వైస్ ఎంపీపీ యరగర్ల పద్మ, సూపర్‌వైజర్ రామకృష్ణ, సీఈవో తిరుపతయ్య, కార్పొరేటర్ చేతుల నాగేశ్వరరావు, కోదండరాములు, సంక్రాంతి నాగేశ్వరరావు, జంగాల శ్రీను పాల్గొన్నారు.

కూరగాయలు

రకం	కిలో ధర(రూపాయల్లో)
8 టమోట	10
8 వంకాయ	20
8 బెండకాయ	30
8 పచ్చిమిర్చి	26
8 కాకరకాయ	30
8 బీరకాయ	44
8 క్యాబేజీ	26
8 క్యారెట్	70
8 దొండకాయ	24
8 ఆలుగడ్డ	14
8 గోరుచిక్కుడు	30
8 దోసకాయ	20
8 సొరకాయ	12
8 పొట్లకాయ	24
8 చిక్కుడు	40
8 చామగడ్డ	44
8 కంద	60
8 బీట్‌రూట్	40
8 బీన్స్	54
8 ముల్లంగి	40
8 క్యాప్సికం	60
8 ములక్కాయ(1)	10
8 బచ్చలకూర	3
8 పాలకూర	3
8 తోటకూర	2.5
8 గోంగూర	2
8 కొత్తిమీర	10
8 ఉల్లిగడ్డలు	45

ఖమ్మం స్పోర్ట్స్

(Dwaraka) https://t.me/telugudailynews

పాలేరు జలవిద్యుత్‌కేంద్రంలో రెండో యూనిట్ ద్వారా విద్యుత్ ఉత్పత్తి

కూసుమంచి, జనవరి 1: పాలేరు జలవిద్యుత్‌కేంద్రంలో అధికారులు సోమవారం రాత్రి రెండో యూనిట్ ద్వారా విద్యుత్ ఉత్పత్తి ప్రారంభించారు. పాలేరు జలాశయం నుంచి మొదట ఎడమకాల్వకు 2200 క్యూసెక్కుల నీరు విడుదల చేయడంతో ఆదివారం ఒక యూనిట్ ద్వారా విద్యుత్ ఉత్పత్తి ప్రారంభిన అధికారులు సోమవారం నీటి విడుదలను 3500 క్యూసెక్కులకు పెంచడంతో మరో యూనిట్‌ను కూడ ప్రారంభించారు. రెండు యూనిట్లనుంచి ప్రస్తుతం 1.650 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి జరుగుతుందని అధికారులు తెలిపారు.

నూతన హంగామా..

నియోజకవర్గంలో నూతన సంవత్సర వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఆదివారం రాత్రి నుంచి మొదలైన నూతన సంవత్సర సంబరాలు సోమవారం సాయంత్రం వరకు కొనసాగాయి. కూసుమంచి, తిరుమలాయపాలెం, నేలకొండపల్లి, ఖమ్మం రూరల్ మండలాల్లో ఒకరికిఒకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. రూరల్ నాయకులు మంత్రి తుమ్మలకు శుభాకాంక్షలు తెలిపారు. వివిధసంఘాలు, సంస్థలు, పార్టీల ఆధ్వర్యంలో వేడుకలు జరిగాయి.


మంత్రికి శుభాకాంక్షలు తెలుపుతున్న రూరల్ నాయకులు


కూసుమంచిలో కేక్‌కట్‌చేస్తున్న చిన్నారులు


పోలీసుల నూతన సంబురాలు


తిరుమలాయపాలెంలో చిన్నారులు

ఎంపీటీసీ స్థానానికి కాంగ్రెస్ నామినేషన్


నామినేషన్ పత్రాలు దాఖలుచేస్తున్న కాంగ్రెస్ నాయకులు

కూసుమంచి, జనవరి 1: మండలంలోని జక్కేపల్లి ఎంపీటీసీ స్థానం ఉపఎన్నికకు సంబంధించి సోమవారం కాంగ్రెస్ అభ్యర్థిగా గంగబండతండాకు చెందిన బోడ ఉపేంద్రమ్మ నామినేషన్ దాఖలు చేశారు. పార్టీ నాయకులతో ర్యాలీగా వచ్చి నామినేసన్ పత్రాలను రిటర్నింగ్ ఆఫీసర్ ధనరాజుకు అందజేశారు. ఖమ్మంపార్లమెంటరీ యూత్‌కాంగ్రెస్ అధ్యక్షుడు చరణ్‌రెడ్డి, ప్రధానకార్యదర్శి బెల్లంకొండ శరత్, మండల అధ్యక్షుడు మట్టె గురవయ్య, రాంరెడ్డి, రాజుపేట సర్పంచ్ కందాల సురేందర్‌రెడ్డి, హఫీజుద్దీన్, వెంకటరత్నం, వీరభద్రం, జక్కేపల్లి మాజీసర్పంచ్ సురేందర్ రెడ్డి తదితరుల సమక్షంలో నామినేషన్ దాఖలు చేశారు.

నేడు చివరిరోజు: జక్కేపల్లి ఎంపీటీసీ ఉప ఎన్నికలకు మంగళవారం ఆఖరు. మంగళవారం టీఆర్ఎస్ అభ్యర్థి, సీపీఎం అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేయనున్నారు. ఉపసంహరణల అనంతరమే రంగంలో ఉండే అభ్యర్థులు ఎవరో తెలుస్తుంది.

అన్నదానం గొప్పదానం: ఎమ్మెల్యే పువ్వాడ

ఖమ్మం రూరల్, జనవరి 1: అన్నదానం కార్యక్రమం మహాగొప్ప కార్యక్రమమని ఖమ్మం ఎమ్మెల్యే పువ్వాడ అజయ్‌కుమార్ తెలిపారు. రూరల్ మండలం, పోలేపల్లి పరిధిలోని శ్రీసాయి ద్వారకామయి ఆలయంలో వీఏ డెవలపర్స్ ఛైర్మన్ గరికపాటి ఆంజనేయప్రసాద్ దంపతులు సోమవారం అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. అంతకుముందు ఆలయంలో పువ్వాడ, ఆంజనేయప్రసాద్ దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్‌టీసీ వెంకటేశ్వరరావు, గరికపాటి వెంకట్రావ్, ఆలయ కమిటీ బాధ్యులు కటకం హనుమంతరావు, లక్ష్మణమూర్తి, నాగేశ్వరరావు, వీఎస్. రామారావు, వీరయ్య, లక్ష్మణరావు, శ్రీనివాసరావు, మోహన్‌రావు, శంకర్‌రావు, గోపిశెట్టి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.


అన్నదానం ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే అజయ్‌కుమార్

సమస్యల పరిష్కారానికి ఉద్యమాలు

8 **సీపీఎం జిల్లా కార్యదర్శి నున్నా**

నేలకొండపల్లి, జనవరి 1: యువకులు, మహిళలు ఎదుర్కొంటున్న పలు సమస్యల పరిష్కారానికి ఉద్యమించనున్నట్లు సీపీఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు తెలిపారు. సీపీఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం రావెళ్లభవన్‌లో నిర్వహించిన నూతన సంవత్సర వేడుకలు, నున్నా ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. యువత పాశ్చాత్య విష సంస్కృతిలో పడి తమ విలువైన జీవితాన్ని కోల్పోతున్నారని ఆందోళన వ్యక్తం చేసారు. జిల్లా కేంద్రంలో కొన్ని వైద్యశాలలు కార్పొరేట్ వైద్యం పేరుతో రోగులను దోపిడీ చేస్తున్నాయని, కార్పొరేట్ దోపిడీ నుంచి గ్రామీణులను బయటపడేసేందులకు పార్టీ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జిల్లా ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి గుడవర్తి నాగేశ్వరరావు, పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు బండి రమేష్, రావెళ్ళ సుదర్శన్‌రావు, ఏటుకూరి రామారావు, కొల్లి రాధాకృష్ణమూర్తి, పగిడికత్తుల నాగేశ్వరరావు, సిరికొండ ఉమామహేశ్వరి, గంజికుంట్ల వెంకటయ్య, యడ్ల తిరుపారావు, మజీద్, కూచిపూడి శ్రీదేవి, మున్నంగి లక్ష్మి, భూక్యా కృష్ణ, బంక మలయ్య తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న సీపీఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు

క్రమశిక్షణతో చదువుకోవాలి: ఎంఈవో

తిరుమలాయపాలెం, జనవరి 1: విద్యార్థులు కృషి, పట్టుదలతో చదువుకుని ఉన్నత లక్ష్యాలకు చేరుకోవాలని ఎంఈవో సత్యనారాయణ తెలిపారు. సోమవారం తిరుమలాయపాలెంలోని కస్తూర్బా బాలికల పాఠశాలలో మినరల్ వాటర్ ప్లాంట్ కొత్త మెనూను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు తాము ఎంచుకున్న లక్ష్యసాధన కోసం కష్టపడి సాధించాలని ఆయన తెలిపారు. ప్రభుత్వం మెరుగైన వసతులు కల్పిస్తుందని, మంచి ఫలితాలు సాధించాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను విద్యార్థులు సద్వినియోగపరుచుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సుజాత, రైతు సమన్వయ కమిటీ కన్వీనర్ మద్దినేని మధు, ఎస్‌వో రమణకుమారి తదితరులు పాల్గొన్నారు.


కస్తూర్బా స్కూల్‌లో వాటర్ ప్లాంట్‌ను ప్రారంభిస్తున్న ఎంఈవో

సంక్షిప్తం

జాతీయ అథ్లెటిక్ పోటీలకు చెన్నారం విద్యార్థి

నేలకొండపల్లి, జనవరి, 1: హర్యానాలో ఈనెల 4నుంచి 8వ తేదీ వరకు జరుగనున్న జాతీయ అథ్లెటిక్ పోటీలకు ఖమ్మం జిల్లా, నేలకొండపల్లి మండలం, చెన్నారం గ్రామానికి చెందిన తోళ్ల సాయికృష్ణ ఎంపికైనాడు. సూర్యాపేట జిల్లా, కోదాడలోని గేట్ ఇంజనీరింగ్ కళాశాలలో బీటెక్ మూడో సంవత్సరం చదువుతున్న సాయికృష్ణ గత నెల 21న ఖమ్మం సర్దార్ వల్లభభాయ్ పటేల్ స్టేడియంలో జరిగిన అండర్-21 విభాగంలో 100 మీటర్లు, 200 మీటర్ల పరుగు పందెంలో పాల్గొని మొదటిస్థానం సాధించాడు. సాయికృష్ణ హర్యానాలో జరుగనున్న జాతీయ అథ్లెటిక్స్ పోటీల్లో అర్హత సాధించటం పట్ల పలువురు గ్రామస్తులు హర్షం ప్రకటించారు.



ద్విచక్ర వాహనం చోరీ

నేలకొండపల్లి, జనవరి 1: పొలం దగ్గర నిలిపి ఉంచిన ద్విచక్రవాహనాన్ని సోమవారం గుర్తుతెలియని వ్యక్తులు అపహరించారు. బాధితుడి కథనం ప్రకారం.. మండల పరిధిలోని గువ్వలగూడేనికి చెందిన రైతు తుళ్లూరి వెంకటేశ్వర్లు, టీఎస్04ఈఆర్8659 నెంబరు గల ద్విచక్రవాహనంపై ఆచార్లగూడెం అడ్డరోడ్డు సమీపంలో ఉన్న తన పొలం వద్దకు వెళ్లాడు. రోడ్డుపై ఉంచి పొలంలోనికి వెళ్ళాడు. కూలీలతో మాట్లాడుతుండగానే ఓ వ్యక్తి వచ్చి వాహనాన్ని వేసుకుని వెళ్లి పోయాడు. వెంట పడినప్పటికీ ఫలితం లేకపోయింది. దీంతో వెంకటేశ్వర్లు పోలీసులకు ఫిర్యాదు చేశారు.

రోడ్డు ప్రమాదంలో నలుగురికి గాయాలు

కూసుమంచి, జనవరి 1: మండలంలోని పాలేరు జలాశయం వద్ద ఆయిల్ ట్యాంకర్, కారు ఎదురెదురుగా ఢీకొన్న సంఘటనలో నలుగురు వ్యక్తులు తీవ్రంగా గాయపడ్డారు. పోలీసుల కథనం ప్రకారం సూర్యాపేట వైపు నుంచి ఖమ్మం వెళ్తున్న ఆయిల్ ట్యాంకర్ సూర్యాపేట వైపు వెళ్తున్న కారును ఢీ కొట్టింది. ఈప్రమాదంలో కారులో ప్రయాణిస్తున్న తిమ్మక్కపేటకు చెందిన నూకల ప్రవీణ్(19), తుంగతుర్తికి చెందిన ఎల్లయ్య (45), ముదిగొండకు చెందిన దూదిపాళ అంజయ్య, ఖమ్మానికి చెందిన ఎండీ ఆరీఫ్ తీవ్రంగా గాయపడ్డారు. కూసుమంచి ఎస్ఐ రఘు సిబ్బందితో కలిసి ప్రమాదస్థలానికి చేరుకుని క్షతగాత్రులకు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ట్యాంకర్ డ్రైవర్‌ను ఆదుపులోకి తీసుకున్నారు.

వైద్యాధికారికి పుస్తకాలు అందజేత

నేలకొండపల్లి, జనవరి, 2: హోమియో వైద్యశాలకు వచ్చే రోగులకు నెలవారీ మందుల వివరాలు రాసి ఇచ్చే చిన్నసైజు జేబు పుస్తకాలను వాసవీ క్లబ్ ఇంటర్నేషనల్ డైరెక్టర్ గెల్లా జగన్మోహన్‌రావు సోమవారం హోమియో వైద్యాధికారి రామారావుకు అందజేశారు. సోమవారం హోమియో వైద్యశాలలో జరిగిన కార్యక్రమంలో పుస్తకాలను అందచేశారు. వాసవీక్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

(Dwaraka) https://t.me/telugudailynews